ప్రతిపాదిత భూమి య.1.35 సెంట్లు సర్వే నెం.32/1B2D పై నిర్వాసితులైన కుటుంబములు ఏమియూలేవు.

షెడ్యూలు

మండలం : ఏలేశ్వరం గ్రామం : టి.అన్నవరం

| క్ర. సం | సర్వే నెం. & సబ్ డివిజన్ నెం. | పూర్తి విస్తీర్ణం | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎ. లు | భూ స్వభావం | యజమాని / పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | హద్దులు వివరములు: ఉత్తరం | తూర్పు | దక్షిణం | పడమర | భూమి పై వున్న భవనములు లేదా మొక్కలు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | | | | 8 |
| 1 | 32/1B2 D | 8.35 | 1.35 | జిరాయితీ పుంత | మేఘం సాయిరాం (తండ్రి) సత్యనారాయణ | 32/1B 2C | 32/2 | 33 & 34 | 32/1B2B | లేవు |
| మొత్తం | | | 1.35 | | | | | | | |

పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్ 12 క్రింది ఇవ్వబడిన అధికారములు నుండి వినియోగించి ల్యాండ్ ఎక్విజిషన్ అధికారి మరియు శ్రీ రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దాపురం వారికి వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూములను భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములును వినియోగించుటకు అధికారం ఇవ్వబడినది.

పై చట్టంలో సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి శ్రీ కలక్టరు /భూ సేకరణ అధికారి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మివేయుట/కొనుట (క్రయ విక్రయములు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది. పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూ సేకరణ పై ఏ విధమైన అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్న ఎడల సంబంధిత వ్యక్తి /వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా కలెక్టర్/ భూసేకరణ అధికారి, వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోవచ్చును.

సం/- కృతికా శుక్లా
కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్
కాకినాడ జిల్లా

సం/- భూసేకరణ అధికారి మరియు
రెవెన్యూ డివిజనల్ అధికారి, పెద్దాపురం

15-9Pg4 :Layout 1 9/15/22 12:53 AM Page 1



వార్త

ముందుగా తనతో తాను కరచాలనం చేసుకోవడం అనేది మనిషన్న ప్రతివాడి బాధ్యత.(తనను తానెరుగుట)

- హెన్రీవింక్లర్ శ్రీ

# ఇంకెన్నాళ్లీ వెట్టిచాకిరి?

రాజ్యాలు అంతరించినా, రాజులు పోయినా, ఆ అవశేషాలు ఎంతోకొంత ఏదో రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. ప్రధానంగా అంతకంతకు పెరిగిపోతున్న విఐపి సంస్కృతి అటు సాధారణ ప్రజలతోపాటు, ఇటు అధికార వర్గాలను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నది. ఎర్రబుగ్గ, నీలిబుగ్గ పెట్టుకోవడాన్ని అయిదేళ్ల క్రితం కేంద్రప్రభుత్వం రద్దు చేసినా ఇంకా విఐపిల రాకపోకలను తెలిపే హారన్ మోతలు (సైరన్) తగ్గలేదనే చెప్పొచ్చు.అత్యవసర సేవలు అందించే అంబులెన్స్,అగ్నిమాపక వాహనాలు, పోలీసు వాహనాలు లాంటి వాటికి మినహాయింపు ఇచ్చారు. ఎర్ర దీపం, నీలిదీపం తొలగింపునకు వీలుగా కేంద్ర మోటార్ వాహనాల నిబంధనలు 1989కి సవరణ చేస్తున్నట్లు అప్పటి కేంద్ర ఆర్థికమంత్రి ప్రకటించారు.బుగ్గకార్లే కాదు విఐపి సంస్కృతి వెట్టిచాకిరికి అద్దంపడుతూ ఆర్డర్లీవ్యవస్థ ఇంకా ప్రజాస్వామ్యంలో కొనసాగడం దురదృష్టకరం. ప్రధానంగా పోలీసుశాఖలో దశాబ్దాల తరబడి సాగుతున్న ఈ వెట్టిచాకిరిని అంతమొందించేందుకు ఎన్నిసార్లు ప్రయత్నాలు చేస్తున్నా అది ఏదోఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నది. ఆర్డర్లీ వ్యవస్థ అన్నా, మరే పేరుతో పిలిచినా బ్రిటిష్‌కాలం నుండే ఈ దుస్సంప్రదాయాన్ని పార ద్రోలలేకపోతున్నారు. గతంలో ఈ విషయం ఎన్నోసార్లు పాలకుల దృష్టికి వచ్చినా నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఈ ఆర్డర్లీ వ్యవస్థకు సుదీర్ఘచరిత్ర ఉంది. పోలీసు ఉన్నతాధికారులు సహకరించేందుకు అప్పట్లో ఈ ఆర్డర్లీ వ్యవస్థను బ్రిటిష్ పాలకులు ప్రవేశ పెట్టారు.ఇటీవల మద్రాసు హైకోర్టు దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతిభద్రతల పరిరక్షణార్థం తుపాకి ఫైరింగ్‌లో శిక్షణ పొందిన పోలీసు సిబ్బందిని కొందరు ఉన్నతాధికారులు తమ ఇళ్లలో పనివాళ్లుగా వినియోగించుకుంటుండడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆనాడు అధికారులకు వచ్చే ఫోన్‌కాల్స్‌ను రిసీవ్ చేసుకునేందుకు వ్యక్తిగత రక్షణ కల్పించేందుకు ఇతర పనుల్లో సహాయసహకారాలు అందించడం కోసం ఈ వ్యవస్థను తీసుకువచ్చారు. ఏస్థాయి అధికారికి ఎంతమంది ఆర్డర్లీ ఉండాలో కూడా నిబంధనలను రూపొందించారు. రానురాను ఇంటి పనులు, వంట పనులతోపాటు అనేక సొంత పనులకు వినియోగించుకుంటుండడంతో ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని గతంలో డిమాండ్లు వెల్లువెత్తాయి. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆర్డర్లీగా పనిచేస్తున్న ఒక కానిస్టేబుల్ మృతిచెందడంతో ఈవ్యవస్థ రద్దుకు డిమాండ్ పెరిగింది. ఎట్టకేలకు రద్దు చేయకతప్పలేదు. 2013లో అప్పటి రాజ్యసభ సభ్యులు వెంకయ్య నాయుడు నేతృత్వంలోని పార్లమెంటరీ స్థాయిసంఘం ఆర్డర్లీ వ్యవస్థను రద్దు చేయాలని అభిప్రాయపడింది. కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలు ఆర్డర్లీ వ్యవస్థను రద్దుచేస్తూ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1979లో ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19వ తేదీన జీవో 612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించు కుంటున్న అధికారులకు కాంపెన్సటరీ అలవెన్సు కింద 160 నుంచి 250 రూపాయల వరకు అదనంగా చెల్లించాలని ఆదేశించారు. అయితే ఒకటి, రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా యధావిధిగా కొనసాగించారు. ఇటు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్సటరీ అలవెన్సు తీసుకుంటూనే మరొకపక్క ఆర్డర్లీను నియమించుకోవడంతో అటు డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థను నియంత్రించలేకపోతుండడంతో 1988లో అక్టోబరు 31న కాంపెన్స్ టరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలవెన్సు రద్దు కావడంతో ఆర్డర్లీని నియమించుకునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు అయింది.ఈ వ్యవస్థవల్ల ముఖ్యంగా హోంగార్డులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి రావడంతో రద్దుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఇలా ఎన్నిసార్లు పదేపదే ప్రకటించినా అధికారులను హెచ్చరించినా ఆర్డర్లీ వ్యవస్థ మాత్రం దూరం కాలేదు. అప్పుడప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడో, తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆర్డర్లీగా పనిచేస్తున్నవారు తమ గోడును వెల్లబోసుకున్నప్పుడు విచారణలు చేసి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లు నటించి ఆ తర్వాత మరిచిపోతున్నారు. ఒక్క విషయం పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. గతంలో అంతగా చదువుకున్నవారు హోంగార్డులు, పోలీసు ఉద్యోగాలకు రావడానికి పెద్దగా ఇష్టపడేవారు కాదు. ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి జీవనాధారం లేక, మరో దిక్కులేక అదే పదివేలు అనుకుంటూ డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ చదివిన వారితోసహా ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషన్ విద్యను అభ్యసించినవారు కూడా క్యూలు కడుతున్నారు. అటువంటి వారితో ఇంటిపనులు చేయించడం ఎంతవరకు సమంజసం? కొందరు కానిస్టేబుల్స్ కూడా ఆర్డర్లీగా మగ్గిపోతున్నారు. ఇక భద్రత కోసం ఇచ్చిన సిబ్బందిని కూడా కొందరునేతలు వ్యక్తిగత పనుల కోసం వాడుకోవడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. రక్షణ కోసం పెట్టిన ఈ కానిస్టేబుల్స్ ఏళ్లతరబడి ఒకేచోట ఉండడం తుపాకి వాడే పద్ధతులు, విధానాలు మరిచిపోయి అటెండర్లుగా కొనసాగుతున్నారు.ఈఆర్డర్లీ అనే పేరు అన్నిశాఖల్లో లేకపోయినా ఇది ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెకిలించి వేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులు, సాటి మానవులు అన్నవిషయాన్ని విస్మరించరాదు. అందరిలాగే వారికి ఆత్మ గౌరవం ఉంటుంది. దానికి భంగం వాటిల్లకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

ఎవరి గురించి అయినా చెప్పాల్సి వస్తే వారిలోని మంచిని చెప్పండి. వారిలోని చెడును మాత్రం నీ మనస్సులోనే దాచుకోండి.



ఎమ్.గోర్కి

కసరత్తు శరీరానికి పటుత్వం కలిగిస్తుంది. చదవడం మనస్సును పదును పెడుతుంది.



ఆర్.స్టీలీ

# ప్రజావాక్కు



## కార్యాలయాల నిర్మాణం త్వరగా చేపట్టాలి!

రాష్ట్రరాజధాని అమరావతిలో పలుకేంద్రసంస్థలకు గత ప్రభుత్వ హయాంలో వాటికార్యాలయాల నిర్మాణానికి భూములు కేటాయించినా ఆయా సంస్థలు మూడున్నర సంవత్సరాలు గడిచినా నిర్మాణాలు ప్రారంభించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్ర హైకోర్టు అమరావతే రాష్ట్రరాజధాని అని ఆరు నెలల క్రితం విస్పష్టమైన తీర్పు ఇచ్చిన తర్వాత కూడా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు, మేధావులు, ఉద్యోగ సంఘాలు అమరావతిని పూర్తిస్థాయి రాజధానిగా నిర్మించడానికి గట్టిగా పోరాడాలి. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు, భావితరాల అవసరాలకు చాలా అవసరం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పోయేది నాయకులే, పార్టీ కాదు

రాష్ట్ర విభజన జరిగాక చాలా మంది నాయకులు కాంగ్రెస్ పార్టీని వీడిపోయారు. వీరిలో చాలామంది మాజీముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులు ఆయనకి వీరాభిమానులు. ఆయన ప్రచారం చేయడం వల్ల గెలిచిన వారు ఆయన ఇచ్చిన పదవులను అనుభవించినవారు,ఇప్పుడు టీఆర్ఎస్ బిజెపిల్లో చేరి ఆపార్టీ నాయకులకు గొడుగులు పడుతున్నారు. వీరికి భజన బృందంలా తయారయ్యారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఉత్తరాది రాష్ట్రా ల్లోనూ కాంగ్రెస్ సీనియర్లు పార్టీని వీడిపోతున్నారు.అయితే పార్టీనివీడిపోతున్న ఈ నాయకులకి ఏమాత్రం జనాకర్షణ లేదు. సొంతంగా గెలిచే సత్తా అంతకన్నాలేదు.ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ,సోనియాగాంధీల దయాదాక్షిణ్యాలువీరిపై మెండుగాఉండేవి.అందువల్లనే ఎమ్మెల్యే, ఎంపిమంత్రులు కాగలిగారు.కాంగ్రెస్‌పార్టీ ఈ నాయకులకి పార్టీలోను ప్రభుత్వంలోను ఎంతో ప్రాధాన్యతను కల్పించింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఆడపిల్లలను కాపాడుకోవాలి

నేడు ఎంతోమంది ఆడపిల్ల పుట్టిందని ఆ పసిగుడ్డులను చెత్త కుప్పల్లో, ఖాళీప్రదేశాలలో, పడేసివెళ్లిపోతున్నారు. మరికొందరు చెరువుల్లో, ఇంకొందరు రైళ్ల మరుగుదొడ్లలో పడేస్తున్నారు.ఎంత అమానుషం,దారుణం.ఆడపిల్ల పుట్టిందంటే పూర్వజన్మ సుకృతంవల్లనే.వృద్ధాప్యంలో కొడుకులు పట్టించుకోకపోతే పట్టెడన్నంపెట్టి ఆదరిస్తున్న కూతుళ్లెందరో ఇంకా ఈ సమాజంలో ఉన్నారు. ఆడపిల్లలు గుండెల మీద కుంపటికాదు. వాళ్లు కన్న తల్లిదండ్రులని గుండెల్లో పూజించే మనస్సున్న అమృతమూర్తులు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## పేరుకుపోతున్న సెస్సు బకాయిలు

గ్రంథాలయాల అభివృద్ధికి స్థానిక సంస్థలు చెల్లించే సెస్సులే ప్రధాన వనరు. జిల్లా గ్రంథాలయ సంస్థకు ఏటా చెల్లించాల్సిన సెస్సు కొన్నేళ్లుగా చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోతున్నాయి. దీంతో గ్రంథాలయాల అభివృద్ధి కుంటుపడుతుంది. స్థానిక సంస్థలు వసూలు చేసే ఇంటి పన్నుల నుంచి 8శాతం గ్రంథాలయ సంస్థకు చెల్లించాలి. ఈ సెస్సు నుంచే ఉద్యోగుల జీతాలు,పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలకొనుగోలు,మౌలిక సదుపాయాల కల్పన జరగాలి. ఇప్పటికే వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న గ్రంథాలయాలు పన్నుబకాయిలు వసూలు కాకపోవడంతో మరింత దిగజారిపోతున్నాయి. సిబ్బంది కొరత కూడా వేధిస్తుంది. బకాయిలు కొంతమేరకైనా చెల్లిస్తే కొన్ని సమస్యలైనా తీరుతాయని గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు అభిప్రాయపడుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విషాదం నింపిన అగ్నిప్రమాదం

సికింద్రాబాద్ ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని ఏడుగురు మృత్యువాతపడడం బాధాకరం. స్కూటర్లు ఒక్కొక్కటిగా వరుసపెట్టి పేలడంతో ఆ ప్రాంతంలో భారీ శబ్దాలు వచ్చాయని అంటున్నారు. దట్టమైన పొగ, మంటలు షోరూంపైన ఉన్నరూబీహోటల్‌కు వ్యాపించాయనీ హోటల్ లోదిగిన పలువురుపొగలకు ఉక్కిరిబిక్కిరయ్యారని తెలుస్తుంది. ఏం జరుగుతుందో తెలిసేలోపేకొందరు సజీవదహనం అయ్యారు. మరికొందరికి తీవ్రగాయాలయ్యాయి. ఇంకొందరు ప్రాణభయంతో పైనుంచి కిందకు దూకారు. తీవ్రగాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈఘటనలో ఏడుగురు మృతిచెందినట్లు తెలుస్తోంది. మరోనలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయి. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## దురాశ దుఃఖానికి చేటు

సభలు,సమావేశాల ద్వారానే కాక సోషల్ మీడియా ద్వారా కూడా విపరీతమైన ప్రచారంచేసుకుంటున్నారు ప్రతినిత్యం వార్తల్లో ఉంటూ ప్రజల దృష్టితమపై పడేలా చేసుకుంటున్నారు రాష్ట్ర నాయకులతోపాటు కేంద్ర మంత్రులు తమ నోటికి పని చెబుతున్నారు. కాంగ్రెస్. వైఎస్‌టిపి, బిఎస్పీ మరికొన్ని పార్టీల వారు ఇదే పనిలో బిజీగా ఉంటున్నారు

-మిథునం, హైదరాబాద్

# వీఆర్‌ఏల బాధలను పట్టించుకోండి

**ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే స్టాఫ్ లేకపోవడం, మండలానికి ఒకరిద్దరు అరలు మాత్రమే ఉండడంతో ధరణి సంబంధిత దరఖాస్తులు, రెసిడెన్సీ తదితరాలకోసం పెట్టుకున్న దరఖాస్తుల పరిశీలన, సర్టిఫికెట్ల జారీ పెండింగ్‌లో పడిపోయింది. ఒక్కో తహసీల్దార్ వద్దవందలు,వేలల్లో దరఖాస్తులు పేరుకుపోయాయి. దీంతో రైతులు,విద్యార్థులతోపాటు వేలాదిమంది ఇబ్బందులు పడుతున్నారు. వీఆర్‌ఏలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపో వడంతో స్థానికంగా ప్రజలుతీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలు వీఆర్‌ఏలు లేకపోవడంతోనే తలెత్తుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి వారి సమస్యలను పరిష్కరించాలి.**



మన్నారం నాగరాజు

తెలంగాణ రాష్ట్రం రాక ముందు నీళ్ల,నిధులు, నియామకాలు అంటూ గొప్పలు చెప్పిన పాలకులు అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడున్నర సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇంత వరకూ వీఆర్‌ఏల సమస్యలను దాదాపు రాయభైరోజులుగా దీక్షలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోవడం శోచనీయం. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం దాదాపు 23వేల మంది గ్రామ రెవెన్యూ సహాయకులు కారుణ్య నియామకం ద్వారా 20వేల మంది, ఉమ్మడి రాష్ట్రంలోనే ఎపిపిఎస్సీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా మూడువేల మంది నియామకం అయ్యారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే అనేక సంక్షేమపథకాలు, అనేకరకాల సేవలు గ్రామాల్లో వీఆర్‌ఏలు ప్రజలకు అందిస్తున్నారు. గతంలో వీరిని సుంకరి, నీరడి, తలారి, నేతిసింది,మస్కూరి, గ్రామసేవకులు,అని రకరకాల పేర్లతో పిలిచేవారు. ప్రస్తుతం గ్రామ రెవెన్యూ సహాయకులుగా పిలవబడుతున్నారు. గ్రామాల్లో చెరువులను, కుంటలను, కుంట శిఖాలను ప్రభుత్వ భూములను పరిరక్షించేది కూడా వీఆర్‌ఏలే. దాంతోపాటు పంటల నమోదులో కీలకపాత్ర పోషించేవారు వీరే అని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వరదలు, ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు, కరోనాలాంటి రోగాలు ప్రబలినప్పుడు అత్యవసరంగా ఎప్పటికప్పుడు నష్టాన్ని అధికారులకు తెలపడంలో, అధికారుల నుంచి వచ్చే సహాయ సహకారాలను ప్రజలకు అందించే విధులు నిర్వహిస్తారు. ప్రభుత్వానికి సంబంధించిన సుమారు 36 రకాల విభాగ అధికారులు గ్రామానికి వచ్చినప్పుడు వారికి క్షేత్రస్థాయిలో సహాయసహకారాలు అందించి వారికి అండగా ఉంటారు. పోలీసు డిపార్ట్‌మెంట్ వారికిగ్రామాల్లో శాంతిభద్రతలకు భంగం కలిగినప్పుడు, రోడ్డుప్రమాదాలు జరిగినప్పుడు, గుర్తుతెలియని శవాలు లభ్యమైనప్పుడు ఎప్పటికప్పుడు పోలీసు వారికి సమాచారం అందించి శాంతిస్థాపనకు తోడ్పడే గ్రామ రక్షకులు వీఆర్‌ఏలే. నీటిపారుదల శాఖకు సంబంధించిన చెరువులు, కుంటలు,ఆయకట్టుపరిధి పంటలు, ఆనకట్ట నాణ్యత గురించి, కాలువల ద్వారా పంట సేద్యానికి అందించే నీరు పరిధి, పంటల నీటి తీరువా వసూలు చేసేదీవీరే. ప్రభుత్వ భూములు, ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ కాపాడేది వీఆర్‌ఏలు. వీఆర్‌ఏలు టెక్నికల్‌గా రెవెన్యూ సహాయకులే అయినా అన్నిశాఖల కోసం పని చేస్తున్నారు. వైద్యవిధాన పరిషత్‌కు సేవలందించడంలో భాగంగా ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో శుక్రవారం డ్రై డేలో పాల్గొంటున్నారు. ఆశా కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కరోనా సమయంలో కీలకంగా పనిచేశారు. రైతుబంధు,రైతుబీమా, ఆసరా పెన్షన్లు, జనన, మరణ ధ్రువీకరణలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి అన్ని పథకాల అమలులో వీఆర్‌ఏల పాత్ర ఉన్నది. గ్రామాల్లో



ఇసుక, వృక్ష సంపదను కాపాడేందుకు శ్రమిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకొని ఇసుక మాఫియా కుట్రలకు చాలా మంది బలయ్యారు. అనేకమంది వీఆర్‌ఏల మీద దాడులు జరుగుతున్నాయి. అయినా వీఆర్‌ఏలు వెనక్కితగ్గకుండా వారి బాధ్యతలను నిర్వర్తిస్తుంటే రాష్ట్రప్రభుత్వం వారికి ఇస్తున్న గుర్తింపు ఏది? అన్నింటిలో కీలకపాత్ర పోషిస్తున్న వీఆర్‌ఏలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవవేతనం రూ.10,500 మాత్రమే.పని ఎక్కువగా ఉన్నా ప్రభుత్వం తమను ఉద్యోగులుగా గుర్తించి పే స్కేలు అమలు చేయడం లేదని వీఆర్‌ఏలు బాధపడుతున్నారు. ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి జీతాలు పెంచుతున్నట్లు వీఆర్‌ఏల జీతాలు కనీస వేతనాలు పెంచమని విఆర్‌ఏలు కోరుతున్నారు.ఇక ముఖ్యమంత్రి గారు అసెంబ్లీ సాక్షిగా విఆర్‌ఏలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు, అర్హత కలిగినవారికి ప్రమోషన్లు ఇస్తామని ప్రకటించి రెండేళ్లు కావస్తున్నది. ఈ హామీని అమలు చేయాలని అనేకసార్లు మంత్రులకు, ఎమ్మెల్యేలకు, రెవెన్యూ ఉన్నత అధికారులకు దరఖాస్తులు ఇచ్చి దండాలుపెట్టినా పెడచెవినపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా దఫదఫాలుగా నిరసనలు తెలిపితే పోలీసులతో అరెస్టులువంగూరు చేయించి, నిర్బంధించారు. అనేక మంది విఆర్‌ఏలను గాయపరిచారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోయారు. 2020 సెప్టెంబర్ 9న శాసనసభలో నూతన రెవెన్యూ చట్టాన్ని ప్రతిపాదిస్తూ వీఆర్‌ఓ వ్యవస్థను రద్దు చేసి విఆర్‌ఏలను కొనసాగిస్తాం వీఆర్‌ఏలు తరతరాలుగా అతితక్కువ వేతనంతో వెట్టిచాకిరి చేస్తున్నారు. నూటికి 95శాతంమంది ఎస్సీ,ఎస్టీ,బిసిలు. ఎంబిసిలే ఎక్కువగా ఉన్నారు.వీరంత సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన దళిత వర్గాలే. వారికి న్యాయం చేస్తాం,పేస్కేల్ ఇస్తాం. వయసు పైబడిన తండ్రుల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తాం. చదువు కున్న వారికి విద్యార్హతలను బట్టిప్రమోషన్లు కల్పిస్తామని స్వయాన ముఖ్యమంత్రే నిండు అసెంబ్లీలో ప్రకటించారు. కానీ నేటికీ రెండు సంవత్సరాలు అవుతున్నా అమలుకు నోచుకోలేదు. పేస్కేలు వస్తేబతుకులు మారుతాయి.జీతం పెరుగుతుంది.ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు వస్తుందని ఆశించి ఎదురు చూస్తున్న వీఆర్‌ఏలకు నారాశే మిగిలింది. వేలాదిమంది వీఆర్‌ఏలు చలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించి, నిరసనలు తెలిపిన ఫలితంగా రెండవసారి అసెంబ్లీలో సిఎం వీఆర్‌ఏ గురించి మాట్లాడుతూ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని చెప్పికూడా నాలుగు నెలలు దాటింది.కానీ ఇప్పటివరకు ఏఒక్కఫైలు కూడా కదలలేదు. 2017 ఫిబ్రవరిన ప్రగతిభవన్‌లో వీఆర్‌ఏ సంఘాల నాయకుల సమక్షంలో వీఆర్‌ఏలందరికీ సొంత గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మిస్తామని,అర్హత కలిగిన వీఆర్‌ఎలందరికీ వీఆర్వో,అటెండర్, వాచిమెన్,జీపు డ్రైవర్, కంప్యూటర్ ఆపరేటర్, తదితర ఖాళీ ల్లో ప్రమోషన్లు కల్పిస్తామని ప్రతినెల ఒకటవ తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్లుగా జీతాలు చెల్లిస్తామని కూడాముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఐదేళ్లు దాటుతున్నా దానికి అతీగతీలేదు. ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే స్టాఫ్ లేకపోవడం, మండలానికి ఒకరిద్దరు అరలు మాత్రమే ఉండడంతో ధరణి సంబంధిత దరఖాస్తులు, రెసిడెన్సీ తదితరాల కోసం పెట్టుకున్న దరఖాస్తుల పరిశీలన, సర్టిఫికెట్ల జారీ పెండింగ్‌లో పడిపోయింది. ఒక్కో తహసీల్దార్ వద్దవందలు,వేలల్లో దరఖాస్తులు పేరుకుపోయాయి. దీంతో రైతులు,విద్యార్థులతోపాటు వేలాదిమంది ఇబ్బందులుపడుతున్నారు.వీఆర్‌ఏలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో స్థానికంగా ప్రజలుతీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యలు వీఆర్‌ఏలు లేకపోవడంతోనే తలెత్తుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి సమస్యలను పరిష్కరించాలి.●

# ప్రకృతిని కొల్లగొడుతున్న విహారయాత్రలు

పూసాల సత్యనారాయణ

ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చినట్లు" విహారయాత్రలు ప్రకృతిని వెంటాడి ఏడిపించుతున్నాయి అనడానికి గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న చెత్తనే సాక్ష్యం.వెండి కొండలు కనువిందు చేసే హిమాలయాలు, మను దోచుకునే మానససరోవరం ఎంత సేపు చూసినా తనివి తీరదు. అవి ప్రకృతి ప్రేమికులను రా రమ్మని పిలుస్తుంటాయి. వారు తిని పారవేసే చెత్తను మాత్రం ప్రకృతి జీర్ణించుకోలేకపోతుంది పాపం! చార్ ధాం యాత్రకైతే ఒక్కో సీజన్‌లో దాదాపు ముప్పది నాలుగు లక్షల మంది వెళుతున్నారట. ప్రాణాలకు తెగించి మరీ ఎంతో కష్టమైన ఎవరెస్టును ఎక్కడానికే యేటా వేలమంది ఉబలాట పడుతున్నారంటే దానికున్న క్రేజీ ఎంతో అర్థం చేసుకోవచ్చు. వీళ్ల కోరికలు నెరవేరుటకు ఇంతకు అక్కడ ఏమి జరుగుతుంది తెలుసుకోవాల్సిన అవసరం అందరికీ ఉంది. ముఖ్యంగా ప్రభుత్వం కళ్లు తెరిచి విహారయాత్రలకు కళ్లెంవేయాలి.లేనియెడల ముంచుకొస్తున్న ముప్పు తప్పదు. లక్షల సందర్శకుల కొరకు వసతి, రవాణా, సౌకర్యాలు కల్పించే నిమిత్తం అడవులను నరికి, కొండలను తొలిచి భవన నిర్మాణాలు చేపడుతున్నారు. విద్యుత్ ప్రాజెక్టులు కడుతున్నారు. రోడ్లు వంతెనలు వేస్తున్నారు. హోటల్లు ఇతర భవనాలు అనుబంధ వ్యాపారాల కేంద్రంగా విస్తరిస్తూనే ఉన్నాయి. ఇవన్నీ ఉష్ణోగ్రతలను పెంచుటకు ముఖ్య కారకాలు. పర్యాటకులు వారితో తెచ్చుకున్న ఆహారపదార్థాల్ని తిని ఎక్కడ పడితే అక్కడే పడేసిన ఫలితంగా, టన్నుల కొద్దిచెత్త పోగు అవుతుంది ఎవరెస్టు శిఖరాన ప్రపంచంలోనే ఎత్తైన చెత్త కుప్పగా తయారైంది అనడంలో అతిశయోక్తి లేదు. వాడి పారేసే వస్తువులతో కుప్పలు తెప్పలుగా ప్లాస్టిక్ పోగు అయి నీటి మార్గాలకు అడ్డుపడి నేలకు ఊపిరి ఆడకుండా చేస్తుంది.యాత్రికులను తీసుకెళ్లే గుర్రాలు, గాడిదలు, వాటి వ్యర్థాలు పర్యావరణాన్ని చిందరవందర చేస్తూనే ఉన్నాయి.ఆనందం ఒక దిక్కు దుఃఖం మరో దిక్కు అన్నట్లుగా ఉన్నది.ఇవి పర్యాటకులు ఏ మాత్రం పట్టించుకునే స్థితిలో లేరు. ప్రభుత్వంమాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం చాలా దురదృష్టకరం. విహార యాత్రలతో, హిమాలయ ఉష్ణోగ్రత దాదాపు రెండు డిగ్రీల సెల్సియస్ దాకా పెరిగిందని అంచనా. భూతాపం ఒక్క డిగ్రీ పెరిగినా చాలు వాతావరణం అల్లకల్లోలం కావడానికి. మంచుకొండలు కరిగిపోతున్నాయి. మూడవ ధ్రువంగా పేరొందిన హిమాలయాల్లో పాతికేళ్ల క్రితంతో పోలిస్తే రెట్టింపు వేగంగా మంచు కరిగిపోతుందట. చేజేతులా కొని తెచ్చుకుంటున్న ప్రమాదమే పెరుగుతున్న భూతాపం మరి! దీనికి తోడుగా కర్బన వాయువుల విడుదల అడవులు నరికి వేతగనుల తవ్వకం, బొగ్గు వాడకం, విపరీతమై ట్రెక్కింగ్, పర్యాటకుల రద్దీ మంచు కొండలు కరిగిపోవడానికి కారణం అని నిపుణులు చెబుతున్నారు. ప్రకృతి సంరక్షణ చాలా అవసరమని పర్యాటకాన్ని చూసుకుంటే నష్టాలను కొన్ని తెచ్చుకోవడమే అవుతుందని తేటతెల్లమైంది. మంచు ఫలకాలు కరిగిపోతుంటే జీవనాధారంగా ఉన్న సెలయేళ్లు యేళ్ల తరబడి ఆమట్టిలో ఇరుక్కుని ఉన్న పురాతన బ్యాక్టీరియా వైరస్‌లకు జీవం వస్తుంది. అవి మానవాళికి ప్రమాదకరంగా మారుతాయి. కొంతప్రాంతాల్లో నివసించే వారికి తాగు నీరు లభించదు. భూతాపం వలన మంచు పర్వతాలు కరిగి నదులకు వరదలు వచ్చి పరీవాహక ప్రాంతాలని దెబ్బతీస్తాయి. వన్యప్రాణులు కనుమరుగు అవుతున్నాయి. జీవ వైవిధ్యం దెబ్బతింటుంది. మనుషుల సంచారం పెరిగేకొద్దీ అరుదైన ఔషధ మొక్కలు మెల్లమెల్లగా అంతరించిపోయే ప్రమాదం ఉంది. మరో ముఖ్యమైన అంశం ఏమనగా పెర్మాఫ్రాస్ట్. ఇది ధృవ ప్రాంతాలలో భూమి ఉపరితలం క్రింది పొర. శతాబ్దాలుగా ఘనీభవించి ఉన్న ఈ పొర మంచుతో పాటు ఇది కరగడం ప్రారంభమైందంటే అందులోనే సూక్ష్మక్రిములు అన్ని డికంపోజ్ అవుతాయి.ఆ క్రమంలో కార్బన్ డయాక్సైడ్ మీథేన్ లాంటి గ్రీన్ హౌజ్ వాయువులు వెలువడుతాయి.వాటివల్ల ఉష్ణోగ్రత మరింత పెరుగుతుంది.యేళ్ల తరబడి ఆ మట్టిలో ఇరుక్కుని ఉన్న పురాతన బ్యాక్టీరియా వైరస్‌లకు జీవం వస్తుంది. అవి మానవాళికి ప్రమాదకరంగా మారుతాయి అని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. మంచు కరిగిన నీళ్లన్నీ సముద్రంలోనికి వెళ్లిపోయిన యెడల భూమి ద్రవ్య రాశిలో మార్పు వచ్చి భూభ్రమణం మార్పు వస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇన్ని ప్రమాదాలు పొంచి ఉన్నప్పటికీ, హెచ్చరికలు చేసినప్పటికీ సంబంధిత అధికారుల నుంచి ఏ మాత్రం స్పందనలేకపోవడం గమనించదగిన విషయం. రోజు రోజుకు పెరుగుతున్న భూతాపాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? పర్యావరణ శాఖ ఉన్నట్లా లేక లేనట్టా! రాజకీయాలు, పదవులు, దర్పం తప్ప సమర్థవంతమైన పరిపాలన ఎక్కడా కాకరావడం లేదు. రాజకీయాలు పక్కకు పెట్టి కళ్లు తెరిచి కరుగుతున్న మంచును ఆపడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. అందుకు అవసరమైన పరిశోధనలు ప్రోత్సహించాలి.'చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు' అన్నచందంగా కాకుండా పుడమి వేడెక్కకుండా చూసే బాధ్యత అందరిపై ఉన్నది. ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది. అన్నం పెట్టే తల్లికి సున్నం పెట్టవద్దు. ఇప్పటికైనా విహార యాత్రలకు కళ్లెం వేయాలి. నిర్దిష్టమైన సమయాలు నిర్ణయించి పర్యాటకులకు అనుమతి ఇవ్వాలి. వ్యాపార దృష్ట్యా కాకుండా ప్రజా క్షేమం దృష్టిలో పెట్టుకొని పుడమి తల్లిని కాపాడుతారని ఆశిద్దాం. ●

# ఇంజినీరింగ్ రంగానికి తలమానికం 'మోక్షగుండం'



సుంకవల్లి సత్తిరాజు

ప్రతిభ అంటే సంతలో కొని తెచ్చుకునే వస్తువు కాదు. అద్దెకు తెచ్చుకుంటే దొరికేది కాదు. అహోరాత్రులు ఎంతో శ్రమించి, ఎన్నో విషయాలను అధ్యయనం చేసి, అవగాహన చేసుకుని, అన్ని సుఖసౌఖ్యాలను త్యజించి పట్టుదలతో ముందుకు సాగడంలోనే నిజమైన ప్రతిభ వెలికి తీయబడుతుంది. కేవలం స్వప్రయోజనాల కోసం వినియోగించుకునే ప్రతిభ వలన దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదు. నిర్మాణాత్మకమైన ఆలోచనలతో, దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించే ప్రతిభ వలన వ్యక్తిగత గౌరవంతోపాటు, దేశ గౌరవం కూడా ఇనుమడిస్తుంది. మేధస్సును సకల మానవాళి ప్రయోజనాల కోసం వినియోగించాలి. ఎంతో మంది మేధావులు తమ సుఖాలను త్యాగంచేసి, ప్రజల కోసం తమ మేధాశక్తిని వినియోగించి, చరిత్రలో చిరస్థాయిలో నిలిచిపోయారు. అలాంటి కోవకు చెందిన వాడే మోక్షగుండం విశ్వేశ్వరయ్య. కొంత మంది వ్యక్తులు కారణజన్ములు. వారి వలన ఎన్నో సత్కార్యాలు జరుగుతాయి. ప్రజల కోసం జీవించి, ప్రజల కోసం శ్రమించి మరణించినా జనహృదయాల్లో మహోన్నత స్థానం సంపాదించి విశేషఖ్యాతినార్జించి ఆచంద్రతారార్కంగా నిలిచిన మహనీయుల జీవితాలను, దేశ ప్రజల క్షేమం కోసంవారు పడిన కష్టాలను, వారి సేవలను స్మరించుకోవడం మన కనీస బాధ్యత. వర్తమాన చరిత్రను పరిశీలిస్తే ప్రచారాలు, ఆర్భాటాలదే అగ్రభాగం. గోరంత చేసి కొండంతగా చిత్రీకరించుకోవడం భావిచరిత్రకు వక్రభాష్యం చెప్పడమే అవుతుంది. చరిత్రకు కళంకాన్ని ఆపాదించడమే అవుతుంది. ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా నిజాయితీ, అంకితభావం, అకుంఠిత దీక్షాదక్షలతో దేశాన్ని ఉన్నత శిఖరాలపై నిలబెట్టే నిస్వార్థపరులను నిరంతరం స్మరించుకోవాలి. వారి శ్రమను అనుభవిస్తూ సౌకర్యవంతంగా జీవిస్తూ వారి కృషిని మరవడం దౌర్భాగ్యం. మేధావులను, మహోన్నతమైన వ్యక్తులను కనీసం వారి జయంతి సందర్భంగానైనా స్మరించుకోవడం మన సంస్కారం. ఈ దేశానికి తన మేధస్సునంతా రంగరించి, ఎవరికీ సాధ్యం కాని పలు నిర్మాణాలను, అబ్బురపరిచే నీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ నైపుణ్యం ఈనాటికీ వేనోళ్ల కొనియాడబడుతున్నది. నేటికీ చెక్కుచెదరని జలాశయాల నిర్మాణంలో విశ్వేశ్వరయ్య అనుసరించిన పద్ధతులు ఈనాటి ఆధునిక ఇంజినీరింగ్ పరిజ్ఞానానికి సవాల్‌గా నిలుస్తున్నాయి. ఎలాంటి సౌకర్యాలు లేని నాటికాలంలో యాంత్రీకరణ, సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లో కేవలం తన మేధస్సునే పెట్టుబడిగా పెట్టి, ఆనకట్టలు కట్టి, లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేయడంతోపాటు వరద గేట్లను నిర్మించి ప్రజలను వరద ముంపు నుంచి కాపాడిన అత్యంత నైపుణ్యం గల ఇంజినీరింగ్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య. మోక్షగుండం విశ్వేశ్వరయ్య పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లాలోని మోక్షగుండం అనే గ్రామానికి చెందిన వారు. ఈ కారణంగానే విశ్వేశ్వరయ్య ఇంటిపేరు 'మోక్షగుండం' గా స్థిరపడిపోయింది. ఎం.విగా పిలవబడే మోక్షగుండం



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

విశ్వేశ్వరయ్య ఇప్పటి కర్ణాటకరాష్ట్రంలోని ముద్దెనహళ్లి అనేగ్రామంలో జన్మించారు. చిక్క బళ్లాపూర్, బెంగళూరు ప్రాంతాల్లో ప్రాథమిక విద్య, మద్రాసు యూనివర్సిటీలో బి.ఏ డిగ్రీ పూర్తి చేసి, పూనెలో సివిల్ ఇంజినీరింగ్ ఉత్తీర్ణులయ్యారు. ఉపకారవేతనం మీద చదివి, ఇంజినీరింగ్ రంగంలో విశేష ప్రతిభ కనబరచిన విశ్వేశ్వరయ్యను నేటి విద్యావంతులు ఆదర్శంగా తీసుకోవాలి. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా ఎంతో పట్టుదలతో, మనోనిబ్బరంతో చదివి అపారమైన మేధాసంపత్తి గడించి, రాజనీతిజ్ఞుడిగా, ఇంజినీర్‌గా, సేవాతత్పరుడిగా, ఆర్థికవేత్తగా, ఇలా ఎన్నో రంగాల్లో ప్రావీణ్యత గడించారు. మైసూరు సంస్థానంలో దివానుగా పనిచేసి,విద్యారంగానికి విశేష సేవలు అందించారు. పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడ్డారు.అనేక విద్యాలయాల స్థాపనకు కృషిచేశారు. ఇంజినీరింగ్ పూర్తయిన తర్వాత ముంబాయి పబ్లిక్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేశారు. అనేక నీటిపారుదల ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. హైదరాబాద్, ముంబై నగరాల్లో, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఆయన చేసిన కృషి మరవలేనిది. కృష్ణ రాజసాగర్ కన్నడిగుల దేవాలయంగా పేర్కొనబడుతున్నది. మైసూర్‌లోని కృష్ణరాజసాగర్ ఆనకట్ట విశ్వేశ్వరయ్య ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనం. 1908వ సంవత్సరం, సెప్టెంబర్ 28వ తేదీన హైదరాబాద్ నగరాన్ని మూసీనదీ వరద ప్రవాహం ముంచెత్తింది. అన్ని వీధులు జలమయమైయ్యాయి. తుగ్యానీ సితంబర్‌గా పిలవబడే నాటి విపత్తు భాగ్యనగరానికి తీరని నష్టం కలిగించింది. 20వేలకుపైగా ఇళ్లు శిథిలమైపోయాయి. 15వేల మందికిపైగా ప్రజలు చనిపోయారు. రెండు లక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులైనారు. ఇంతటి ఘోరవిపత్తు భవిష్యత్తులో పునరావృతం కాకూడదన్న ధ్యేయంతో అప్పటి నిజాం నవాబు మీర్ మహబూబ్ అలీఖాన్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు మూసీనది వరదల నుండి భాగ్యనగర ప్రజలను రక్షించే బాధ్యతను అప్పగించడం జరిగింది. గ్వాలియర్‌లోని టిగ్రా డామ్ విషయంలోను, బీహార్‌లోని గంగానదిపై నిర్మించిన మొకామా బ్రిడ్జి విషయంలోను విశ్వేశ్వరయ్య కృషి, సాంకేతిక సహాయం ఎంతగానో దోహదపడ్డాయి. విశాఖ పోర్టురక్షణ కోసం, తిరుమల ఘాట్‌రోడ్ కోసం విశ్వేశ్వరయ్య విశేషకృషి చేశాడు. భారత దేశం లోనే కాకుండా విదేశాల్లో కూడా చెక్కుచెదరని నిర్మాణాలకు ఆయన ఊపిరిపోశాడు. భారతదేశంలోని పలు విశ్వవిద్యాలయాల ఆయనకు గౌ. డాక్టరేట్లు ఇచ్చి సత్కరించాయి. అనేక సంస్థల్లో ఆయనకు గౌరవ సభ్యత్వం ఇవ్వబడింది. ఆయనకు ఎన్నో స్వదేశీ, విదేశీ అవార్డులు లభించాయి. బ్రిటిషు ప్రభుత్వం కూడా ఆయన మేధస్సుకు మెచ్చి, ఆ దేశపు అత్యున్నత పౌరసత్కారం బ్రిటిష్ నైట్ హుడ్‌తో సత్కరించింది. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజి నీరింగ్ ప్రతిభకు, ఆయన దేశానికి చేసిన ఎనలేని సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం భారతరత్నతో సత్కరించడమే కాకుండా ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 15వ తేదీని జాతీయ ఇంజినీర్ల దినోత్సవంగా ప్రకటించింది. కేవలం భారతదేశంలో మాత్రమే కాదు శ్రీలంక, టాంజానియా వంటి దేశాలు కూడా మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని జాతీయ ఇంజినీర్ల దినోత్సవంగా ప్రకటించడం భారతదేశానికి గర్వకారణం. విశ్వేశ్వరయ్య జాతికి అందించిన సేవలను, నేటి ఇంజినీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలి. ఇంజినీరింగ్ రంగంలో ప్రపంచస్థాయి నైపుణ్యం సంపాదించాలి. ●

# 61.50 కోట్లకు చేరిన కరోనా బాధితులు

## 65.21 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, సెప్టెంబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి .ప్రతి పదిలక్షల జనాభాలో 79వేలమందికి కరోనాసోకుతుంటే 836 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 61.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.21 లక్షలమంది చనిపోయారు. మరో 41,266 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 59.41కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం



అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 22.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.11 లక్షలమంది చనిపోయారు. మరో 9005 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 21.80కోట్లవరకూ ఉంటే మరో 39.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.53 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.30 లక్షలమంది చనిపోయారు. మరో 8957 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.06 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.71 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.74 లక్షలమంది చనిపోయారు. మరో 11,822 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.04 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52 లక్షలకేసులు ఇప్పటికీ కరోనాతో సతమతం అవుతున్నట్లు తేలింది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.35 కోట్లవరకూ కరోనాకేసులునమోదుకాగా 13.27లక్షలమంది చనిపోయారు. మరో 10,343 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.20 కోట్లవరకూ నమోదుకాగా మరో 5.03 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా ఉంటే మరో 3.93 లక్షలమంది ఇప్పటికీ ఐసియుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.22 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20,125 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.71 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నట్లు ఆదేశాల నివేదికలను బట్టి స్పష్టం అవుతోంది. అయినా చిన్నదేశాలు మరింత అప్రమత్తం కావాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆదేశాల పాలకవర్గాలను మరింతగా హెచ్చరిస్తోంది.

# విద్వేష ప్రసంగాలపై చర్యలు

## ఐపిసి, ఆర్పీ చట్టాల కింద చర్యలు తీసుకోవాలి

## చేతులెత్తేసిన ఇసి

## సుప్రీంకోర్టులో అఫిడవిట్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** దేశవ్యాప్తంగా ఎన్నికల సమయంలో నేతలు రాజకీయ ప్రత్యర్థులపై సాగిస్తున్న విద్వేష ప్రచారంపై చర్యలు తీసుకునే విషయంలో ఎన్నికల సంఘం తన అశక్తత వ్యక్తం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో తాజాగా అఫిడవిట్ దాఖలు చేసింది. ఇందులో విద్వేష ప్రసంగాల్ని అడ్డుకునేందుకు నిర్దిష్ట చట్టం లేకపోవడంతో తాము ఐపిసి, ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం కేసులు పెట్టాల్సి వస్తోందని వెల్లడించింది. ద్వేషపూరిత ప్రసంగాలపై లా కమిషన్ నివేదిక 267లోని సిఫార్సులను అమలు చేసేందుకు తగివన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ చేసిన విజ్ఞప్తిపై ఈసీ స్పందించింది. ద్వేషపూరిత ప్రసంగాలను అరికట్టేందుకు లా కమిషన్ పార్లమెంటుకు ఎలాంటి సిఫారసులు చేయలేదని ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఎన్నికల సమయంలో ద్వేషపూరిత ప్రసంగాలు, వదంతులను వ్యాప్తి చేయడంపై నిర్దిష్ట చట్టం లేకపోవడం వల్ల భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి), ప్రజాప్రాతినిధ్యాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని భారత ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో పేర్కొంది. రాజకీయ పార్టీల సభ్యులు సమాజంలోని వర్గాల మధ్య అసమ్మతిని సృష్టించే ప్రకటనలు చేయకుండా ఉండేలా చట్టం అవసరమని ఈసీ తెలిపింది. లా కమిషన్ ఆఫ్ ఇండియా, తన 267వ నివేదికలో ఒక రాజకీయ పార్టీని అనర్హులుగా గుర్తించే అధికారాన్ని ఎన్నికల సంఘానికి ఇవ్వాలా వద్దా అని సుప్రీంకోర్టు వేసిన ప్రశ్నకు ఎటువంటి సిఫార్సులు చేయలేదని ఈసీ తెలిపింది. ద్వేషాన్ని రెచ్చగొట్టడం, భయాన్ని కలిగించడం, కొన్ని సందర్భాల్లో హింసను ప్రేరేపించడం వంటి నేరాలకు జరిమానా విధించేందుకు క్రిమినల్ చట్టంలో సవరణలను సూచించేందుకే లా కమిషన్ పరిమితమైందని ఈసీ తెలిపింది. ఎన్నికల ప్రచార సమయంలో ద్వేషపూరిత ప్రసంగాలు తరచుగా మతం, కులం, సంఘం వంటి విజ్ఞప్తులతో పరస్పరం అనుసంధానించబడి ఉంటాయని ఈసీ పేర్కొంది. ఇది అనేక అత్యున్నత న్యాయస్థానం తీర్పులను ప్రస్తావించింది. వాటిలో అభిరామ్ సింగ్ కేసు అభ్యర్థి కూడా ఉంది. అతని ఏజెంట్ ద్వారా మతం, కులం, జాతి, సంఘం, భాష ఆధారంగా అభ్యర్థికి ఓటు వేయమని లేదా ఓటు వేయకుండా ఉండమనే విజ్ఞప్తి 1951 చట్టం ప్రకారం ఓటర్లు అవినీతికి పాల్పడినట్లు అవుతుందనేది ఇందులో కీలకాంశం. ఈ తీర్పు జనవరి 2017లో రాజకీయ పార్టీల దృష్టికి తీసుకొచ్చామని, ద్వేషపూరిత ప్రకటనలు చేయడం మానుకోవాలని పార్టీలకు ఈసీ సూచించింది. అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రకటనలను ఎన్నికల పిటిషన్లలో లేవనెత్తవచ్చని కూడా తెలిపింది. ప్రవర్తనా నియమావళికి చట్టపరమైన పవిత్రత' లేనప్పటికీ, మతపరమైన ప్రకటనలు చేయడం మానుకోవాలని పార్టీలను కోరుతూ కోడ్‌లో మార్గదర్శకాలను ప్రవేశపెట్టినట్లు ఈసీ తెలిపింది. ఏవైనా ఫిర్యాదులు వస్తే వాటిపై కఠిన చర్యలకు షోకాజ్ నోటీసులు జారీచేస్తున్నట్లు తెలిపింది.

# నిర్మాణంలో ఉన్న భవనం లిఫ్ట్ కూలి

## ఎనిమిది మంది కార్మికులు మృతి

**అహ్మదాబాద్, సెప్టెంబరు 14:** అహ్మదాబాద్‌లోని నిర్మాణంలో ఉన్న భవనం ఎలివేటర్ కూలడంతో ఎనిమిది మంది కార్మికులు అక్కడికక్కడే చనిపోయారు. అహ్మదాబాద్‌నగరంలో నిర్మిస్తున్న హైరైజ్‌భవనం ఆస్పైర్2 ఆవరణలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గుజరాత్ యూనివర్సిటీ క్యాంపస్ సమీపంలోనే ఈ భవన నిర్మాణంజరుగుతోంది. ఏడో అంతస్తునుంచి నిర్మాణానికి వినియోగించే లిఫ్ట్ కూలిపడిపోయింది. వర్కర్లను తీసుకెళుతున్న ఎలివేటర్ ఏడో అంతస్తునుంచి కిందకి కూలిపోయిందని తేలింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చనిపోయినట్లు డిసిపి లావినా సిన్హా తెలిపారు. ప్రమాదంసమయంలో ఎనిమిది మంది కార్మికులు లిఫ్ట్‌లో ఉన్నారని, వీరంతా పైకి వివిధ నిర్మాణ సామగ్రిని తరలిస్తున్నారని, ఆకస్మికంగా బుధవారం ఉదయం లిఫ్ట్ తెగి కిందపడిపోయిందని దీనితో ఈ కార్మికులు లిఫ్ట్‌ఛాంపర్‌లో ఉండిపోయి చనిపోయారన్నారు.
కార్మికులందరూ కూడా పంచమహాల్ జిల్లా నుంచి వచ్చినవారే. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఈసంఘటనపై దర్యాప్తు చేసామని, బాధ్యులయిన బిల్డర్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ సంఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. వారి కుటుంబాలకు సానుభూతిని ప్రకటించారు.



# 10 మంది ఆప్ ఎమ్మెల్యేలతో బిజెపి కుట్ర మంతనాలు

## బిజెపి కేంద్ర కమాండ్‌పై ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు14:** పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆప్ ఎమ్మెల్యేలతో బిజెపి బేరసారాలు చేసిందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షుడు, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ బుధవారం ఆరోపించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి పంజాబ్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు ప్రయత్నిస్తున్నదని కేజ్రీవాల్ అన్నారు. రాష్ట్రంలోని భగవంత్‌మాన్ సర్కార్‌కు చెందిన పది మంది ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.20 నుండి 25 కోట్లు బిజెపి ఆఫర్ చేసిందని ఆయన దుయ్యబట్టారు. ఇందుకు సమాధానంగా పంజాబ్‌లోని బిజెపి మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధారంలేని ఆరోపణలు చేస్తున్నదని, వారు అంటున్నవని శుద్ధ అబద్ధాలని, ప్రభుత్వ వైఫల్యాన్ని పక్కదారిపట్టించేందుకు తమపై నిందలు వేస్తున్నదని అన్నారు. పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పల్ సింగ్ చీమా చండీగఢ్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ లోటస్‌లో భాగంగా బిజెపి రాష్ట్రంలో కొంత మంది ఆప్ శాసనసభ్యులను సంప్రదించిందని స్పష్టం చేశారు. ఏడు నుండి పది మంది ఆప్ ఎమ్మెల్యేలకు డబ్బు, పదవుల ఆశ చూపించిందని ఆప్ సీనియర్ నాయకుడు ఒకరు పేర్కొన్నారు. పంజాబ్‌లో మా ఎమ్మెల్యేలను టెలిఫోన్ ద్వారా కలిసారని, మరికొంతమందిని బిజెపి కేంద్ర నాయకత్వం ద్వారా సంప్రదించారని చీమా అన్నారు. ఢిల్లీలో బిజెపి అగ్రనాయకులతో ఏర్పాటయ్యే వద్దె బావూజీ' సమావేశం ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కొక్కరికి రూ.25 కోట్లు ఇస్తామని మా ఎమ్మెల్యేలతో చెప్పారని ఆయన అన్నారు. ఆప్ ఎమ్మెల్యేలకు పదవుల ఆశ చూపించి బిజెపి తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఎత్తుగడలు వేస్తున్నదని చీమా ఆరోపించారు. ఆర్థిక మంత్రి మాట్లాడుతూ ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలకు రూ.50 కోట్ల నుండి 70 కోట్లు ఆఫర్ చేశారని కూడా చెప్పారు. ఆప్ ప్రభుత్వానికి 92 మంది ఎమ్మెల్యేలుంటే, అందులో అందులో 35 మంది ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకుని, మిగతా వారిని ఇతర పార్టీల నుండి తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారని కొంత మంది ఎమ్మెల్యేలు చెప్పినట్లు చీమా వెల్లడించారు. మధ్యప్రదేశ్ నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేలను, అలాగే ఇతర రాష్ట్రాల నుండి కొనాలని చూస్తున్నారన్నారు. ఇక్కడ కూడా వారిని సంప్రదిస్తున్నట్లున్నారు అన్నారు. ఢిల్లీలో రూ.800 కోట్లతో ఎమ్మెల్యేలను కొనాలని చూసిన బిజెపి పంజాబ్ లో రూ.1,375 కోట్లతో 55 ఎమ్మెల్యేలను కొనాలని ప్రయత్నిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యాన్ని అంతమొందించాలని ప్రయత్నిస్తున్న బిజెపి ఆటలు ఢిల్లీలో విఫలమైనట్లుగానే పంజాబ్‌లోను సాగవని ఆప్ నాయకుడు చీమా తీవ్రంగా విమర్శించారు. ఆప్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తల మద్దతు ఢిల్లీ, సిఎం అరవింద్ కేజ్రీవాల్, సిఎం భగవంత్ మాన్‌లకు పూర్తిస్థాయిలో ఉందని, వారికి ఎవరు కదల్చలేరని ఆయన ఖండించారు. ఏడు నుండి పదిమంది ఎమ్మెల్యేలను బిజెపి వారు ప్రత్యక్షంగా, పరోక్షంగా సంప్రదించారని వెల్లడించారు. బిజెపి సంప్రదించిన ఎమ్మెల్యేల పేర్లు అవసరమైనప్పుడు వెల్లడిస్తామని, చాలా మంది ఎమ్మెల్యేలకు బిజెపికి వారి నుండి ఫోన్‌కాల్స్ వచ్చాయని చెప్పారని పేర్కొన్నారు. పంజాబ్‌లో ఆప్ నాయకులపై సిబిఐ, ఇడి దాడులు కూడా జరిగాయన్నారు. మేము చట్టపరంగా ముందుకు వెళతామని, బిజెపి సంప్రదించిన ఎమ్మెల్యేల పేర్లు, వారి విధానాన్ని ఆధారాలతో సహా సమయం వచ్చినప్పుడు ప్రజల ముందుంచుతామని చీమా స్పష్టం చేశారు. పోలీసులు, ఇంటెలిజెన్స్ ఈ విషయంపై చర్యలు తీసుకునేందుకు ఎదురు చూస్తున్నదని, చట్టపరంగా నిపుణులతో కలిసి త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 5096, మృతులు 19

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,45,07,471

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5096కేసులు నమోదయ్యాయి. 19 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,07,471కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,36,092మంది కోలుకోగా 43,163మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,216కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,11,976కి చేరగా, 79,58,170మంది వరకు కోలుకున్నారు. 1,48,293మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,74,646కి చేరింది.
అందులో 66,92,045 మంది కోలుకున్నారు. 70,928మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,59,218కి చేరింది. అందులో 40,15,187మంది కోలుకున్నారు. 40,267 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,74,514కి చేరింది. అందులో 35,31, 665మంది కోలుకున్నారు. 38,038మంది మరణించారు.

# బంగ్లాను ఖాళీచేయాలని మాజీ ఎంపి సుబ్రహ్మణ్యస్వామికి ఆదేశం

## ఆరువారాల్లోపు ఖాళీచేయాలని తీర్పు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** బిజెపి మాజీ రాజ్యసభ సభ్యుడు సుబ్రహ్మణ్య స్వామిని ప్రస్తుతం తాను ఉంటున్న ప్రభుత్వ బంగ్లాను ఖాళీచేసి ఆరు వారాల్లోపు ఎస్టేట్ అధికారికి అప్పగించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది.



ఆయన పదవీకాలం 2022 ఏప్రిల్ 24వ తేదీతోముగిసింది. దీనితో మరొకరికి కేటాయించేందుకుగాను భవనం ఖాళీ చేయాలని ఆదేశించింది. జస్టిస్ యశ్వంత్‌సిన్హా ఈసందర్భంగా విచారణలో బంగ్లాను కేవలం ఐదేళ్లకాలానికి మాత్రమే ఆయనకు కేటాయించారని, కాలపరిమితి ముగిసిందని పేర్కొన్నారు. జట్‌కేటగిరీ భద్రత ఉన్న ప్రజాప్రతినిధికి ప్రభుత్వ వసతిని కేటాయిస్తూ ఉన్న ఆధారాలు ఏమీ కోర్టుకు చూపించలేకపోయారని, అందువల్ల స్వామి పిటిషన్‌ను స్వీకరించలేమని తెలిపారు. అదే బంగ్లాను తనకు తిరిగి కేటాయించాలని, 2016 జనవరి 15వ తేదీ తనకు కేటాయించిన బంగ్లానే తిరిగి మళ్లీ ఇవ్వాలనిదాఖలుచేసి నిటిషన్‌ను న్యాయమూర్తి అనుమతించలేదు. తనకు పొంచి ఉన్న ముప్పు దృష్ట్యా తనను మళ్లీ అదే బంగ్లాలో నివసించేందుకు వీలుగా తనకు ఆ వసతిని కేటాయించాలని ఆయన కోరారు.

### బ్రిటన్ రాణి అంత్యక్రియలకు హాజరవుతున్న రాష్ట్రపతి ద్రౌపదిముర్ము

**న్యూఢిల్లీ, సెప్టెంబరు1 4:** బ్రిటన్‌రాజధాని లండన్‌లో ఈనెల 19వ తేదీ జరగనున్న బ్రిటన్‌రాణి ఎలిజబెత్2 అంత్య క్రియలక ుగాను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము హాజరవుతున్నారు. భారత ప్రభుత్వం తరపున ఎలిజబెత్‌రాణికి సంతాప సందేశం ఇచ్చేందుకు ఆమె వెళుతున్నట్లు భారత విదేశాంగశాఖ బుధవారం వెల్లడించింది.



రాష్ట్రపతి ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్, ప్రధాని నరేంద్రమోడీలు ఇప్పటికే ఎలిజబెత్‌రాణి మృతికి ప్రగాఢ సంతాపాలుప్రకటించిన సంగతి తెలిసిందే. ఈనెల 12వ తేదీనే ఢిల్లీలోని బ్రిటన్‌హైకమిషన్‌కు విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ వెళ్లి స్వయంగా భారత ప్రభుత్వం తరపున సంతాప సందేశం ఇచ్చారు. గత ఆదివారం భారత ప్రభుత్వం ఎలిజబెత్‌రాణి మరణం పట్ల సంతాపదినంగా పాటించింది. ఎలిజబెత్ రాణి 70 ఏళ్ల పాలనలో భారత్ బ్రిటన్ సంబంధాలు మరింతగా పటిష్టం అయ్యాయని విదేశాంగమంత్రి జైశంకర్ తెలిపారు



# జమ్మూకాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం - 11 మంది మృతి

శ్రీనగర్, సెప్టెంబరు 14: జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బుధవారం జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో 11 మంది మరణించారు. దాదాపు 26 మంది గాయపడ్డారు. పూంచ్ జిల్లాలోని సావ్జియాన్ నల్లా వద్ద మినీబస్సు డ్రైవర్ అదుపు తప్పి లోయలో పడిపోయిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ ప్రమాదంలో 11 మంది ప్రయాణికులు మరణించారు. 26 మంది గాయపడ్డారు. ఆర్మీ రెస్క్యూ బృందాలు వెంటనే రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించాయి. గాయపడిన వారిని పూంచ్ జిల్లాలోని మండి పట్టణంలోని ఉప-జిల్లా ఆసుపత్రికి తరలించారు' అని స్థానిక వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ఆఫీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.
పూంచ్‌లోని సావ్జియాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపింది. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మరణజంచిన వారి కుటుంబాలకు 5 లక్షలు అందచేస్తామని తెలిపింది. క్షతగ్రాతులకు మెరుగైన చికిత్స అందించాలని పోలీసు, సివిల్ అధికారులను ఆదేశించింది.



# చైనా ఆక్రమిత భూభాగం ఎలా తెస్తారు మోడీజీ?

## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ సూటి ప్రశ్నలు

**తిరువనంతపురం, సెప్టెంబరు 14:** ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం వెయ్యి చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఎలాంటిపోరాటం లేకుండా చైనాకు అప్పగించిందని, ఇపుడు ఆప్రాంతాన్ని ఎలా తిరిగి తనస్వాధీనంచేసుకుంటారో ప్రధాని మోడీ స్పష్టంచేయాలని డిమాండ్‌చేసారు. 2020 ఏప్రిల్ నాటికి ఉన్న యధాతథస్థితిని పునరుద్ధరించేందుకు చైనా ఇపుడు నిరాకరిస్తోందని ఆయన గుర్తుచేసారు. భారత్ చైనా దళాలు సంయుక్తంగా తనిఖీలు పరిశీలన చేసుకున్నాయి. అనంతరం 15వ పెట్రోలింగ్ పాయింట్‌వద్దనుంచి ఉపసంహరించుకుంటున్నసందర్భంలో రాహుల్ విమర్శలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. గోగ్రా హాట్‌స్ప్రింగ్స్ నుంచి ఇరువైపులా దళాలు ఉపసంహారణకు గురవుతున్న సంగతి తెలిసిందే. రెండువైపులా కూడా దశలవారీగా పూర్తిగా దళాలను ఉపసంహరించాయి. ఇపుడు రాహుల్‌గాంధీ కేంద్రంపై విమర్శలతో ధ్వజమెత్తుతూ చైనా ఇప్పటికే భారత్ డిమాండ్‌ను తిరస్కరించిందని, మన ప్రధాని ఇప్పటికే వెయ్యి చదరపు కిలోమీటర్ల భారత ప్రాంతాన్ని చైనాకు ఎలాంటి ప్రతిఘటన లేకుండానే అప్పగించేసారని, ఈ ప్రభుత్వం ఇపుడు ఈ ఆక్రమిత భూభాగాన్ని తిరిగి ఎలా తెస్తుందో వివరించాలని కోరారు.

2020 మే ఐదవ తేదీ తూర్పు లడక్‌సరిహద్దుల్లోనే ప్రతిష్టంభన నెలకొన్న సంగతి తెలిసిందే,. ప్యాంగ్యాంగ్ సరస్సు ప్రాంతంలో భారీ ఎత్తున ఇరుదళాలమధ్య ఉద్రిక్తతలుచోటుచేసుకున్నాయి. రెండువైపులా కూడా దళాలను భారీగా పెంచి అక్కడ మొహరించాయి. అలాగే మరింతగా ఆయుధసామగ్రిని కూడా అక్కడ సిద్ధంచేసాయి. మిలిటరీ, దౌత్యపరమైన చర్చల తర్వాత ఇరువైపులా ఒక అంగీకారానికి వచ్చి ప్యాంగాంగ్‌సరస్సు ఉత్తర, దక్షిణ ఒడ్డులనుంచి దళాలను ఉపసంహరించాయి. ఇపుడు ఈప్రాంతంలోకొంతభాగం చైనా అధీనంలో ఉందన్నది రాహుల్ ఆరోపణ. ఈ ప్రాంతాన్ని తిరిగి ఎలా తెస్తారన్నదే స్పష్టంచేయాలనిరాహుల్ డిమాండ్‌చేసారు.

# గుజరాత్ తీరంలో పాకిస్థాన్ బోట్

## రూ.200 కోట్ల హెరాయిన్ సీజ్, ఆరుగురు అరెస్ట్

**గాంధీనగర్, సెప్టెంబరు 14:** గుజరాత్ సముద్ర తీరంలో మరోసారి పెద్దమొత్తంలో డ్రగ్స్ పట్టుబడ్డాయి. గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్, ఇండియన్ కోస్ట్ గార్డ్ సంయుక్త ఆపరేషన్‌లో బుధవారం గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో పాకిస్థాన్ ఫిషింగ్ బోట్‌ను అడ్డుకున్నారు. పడవలో రూ.200 కోట్ల విలువైన 40 కిలోల హెరాయిన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సీనియర్ ఎటిఎస్ అధికారి తెలిపారు. దీంతోపాటు పడవలోని ఆరుగురు పాకిస్థానీ సిబ్బందిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. కచ్ జిల్లాలోని జాఖౌ నౌకాశ్రయానికి సమీపంలో కోస్ట్ గార్డ్, ఎటిఎస్ సంయుక్త బృందం సముద్రం మధ్యలో డ్రగ్స్‌తో వెళ్తున్న ఫిషింగ్ బోట్‌ను అడ్డగించిందని అధికారి తెలిపారు. సముద్రంలో చేపలు పట్టే పడవలో హెరాయిన్‌ను తరలిస్తున్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు.

# ఉజ్బెకిస్థాన్‌లో మోడీ, పుతిన్‌ల ద్వైపాక్షిక చర్చలు



## క్రెమ్లిన్ అధికార ప్రకటన

**మాస్కో, సెప్టెంబరు 14:** ఉజ్బెకిస్థాన్ వేదికగా సెప్టెంబరు 15 నుండి జరగబోయే షాంఘైకో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సులో భాగంగా భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొనున్నారు. ఈ మేరకు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. 22వ ఎస్‌సివో సదస్సుకు పుతిన్, మోడీ హాజరుకానున్నారు. సదస్సులో భాగంగా ఈ దేశాధినేతలు ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. వ్యూహాత్మక స్థిరత్వం, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులు, ఐక్యరాజ్యసమితి, జి20లో ఇరు దేశాల మధ్య పరస్పర సహకారం వంటి అంశాలు వీరి అజెండాలో ఉండే అవకాశం ఉంది. డిసెంబరులో ఐక్యరాజ్యసమితి భద్రతామండలికి, 2023లో జి20, ఎస్‌సివోకు భారత్ అధ్యక్షత వహించనున్న నేపథ్యంలో ఈ ద్వైపాక్షిక భేటీకి ప్రాముఖ్యత ఏర్పడనుంది అని క్రెమ్లిన్ అధికారిక ప్రకటనలో తెలిపింది. అయితే మోడీ, పుతిన్ భేటీపై భారత విదేశాంగ శాఖ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. ఉక్రెయిన్, రష్యా యుద్ధం నేపథ్యంలో మోడీ, పుతిన్ భేటీకీ ప్రాధాన్యం సంతరించుకొంది.



# వేతనబకాయిలు ఇవ్వలేదని యజమాని మెర్సిడిస్ కారు దగ్ధం

**నోయిడా, సెప్టెంబరు 14:** పనిచేసిన రోజులకు వేతనం ఇవ్వలేదంటూ కక్షకట్టిన ఒక కార్మికుడు తన యజమాని మెర్సిడిస్‌ను దగ్ధంచేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. నోయిడాలోని సెక్టార్ 45వద్ద జరిగిన ఈసంఘటనలో కార్మికుడు కారుపై పెట్రోలుపోసి తగులబెట్టి పరారవుతున్నట్లు సిసిటివిలో రికార్డు అయింది. కార్మికుడు రణ్‌వీర్‌గా పోలీసులు గుర్తించారు. తన వేతన బకాయిలను పరిష్కరించడంలో యజమాని నిర్లక్ష్యం వహించారని, తనకు రెండులక్ష లరూపాయలు ఇవ్వాలని, తన ఇంటిలో పలకలు వేసినందుకుగాను బకాయిపడినట్లు చెప్పుకొచ్చాడు. అయితే యజమాని మాత్రం తానేమీ ఇవ్వనవసరం లేదని చెప్పుకొచ్చాడు. రణ్‌వీర్‌నుమెర్సిడిస్ యజమాని ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నోయిడాలో అరెస్టుచేసినట్లు తెలిపారు. విడియోల రణ్‌వీర్ మోటార్‌సైకిల్‌కు పక్కనే హెల్మెట్ ధరించి నిలుచుని ఉన్నట్లు కనిపిస్తోంది. అక్కడ ఎక్కువగా ఉన్న జనం రాకపోకలు తగ్గినతర్వాత కారువద్దకువెళ్లాడు. కారుపై మంటలు వ్యాపించే ఒక ద్రవాన్ని పోసి నిప్పంటించాడు. కోటిరూపాయల విలువైన కారు మంటల్లో చిక్కుకుంది. ఆమంటలుచూసిన పరిసరాల వాసులు యజమానిని అప్రమత్తంచేసారు. కారుకు తీవ్రస్థాయిలోనే నష్టంజరిగిందని తేలింది. 2019, 2020 సంవ్సరానికి సంబంధించి రన్‌వీర్ నోయిడాలోని ఇంటియజమానికి పలకలు వేసాడు. అప్పటినుంచి తనకు బకాయిలుచెల్లించలేదని ఆరోపించాడు. రణ్‌వీర్ తమకు పదేళ్లుగా తెలుసునని ఆతనికి ఎలాంటి బకాయిలు లేవని అన్నీ చెల్లించామని యజమాని చెప్పాడు. అయితే తనను మార్చి వేరొకరిని నియమించడంపైనే రణ్‌వీర్ కోపం చెంది ఈపనికి పాల్పడినట్లు తెలిపాడు. ఆతడిని తమ కుటుంబంలో ఒకడిగా చూసుకున్నామని, అన్ని బకాయిలు చెల్లించామని, కొవిడ్ లాక్‌డౌన్‌లో ఇంటికివెళ్లినపుడే అన్నీ ఇచ్చేసామన్నారు. ఏరోజుకారోజు చెల్లింపులు జరిపామన్నారు. ఇంటియజామని కుటుంబసభ్యుడు ఆయుష్‌చౌహాన్ రెండులక్షలు బకాయి అన్నది అవాస్తవమని తెలిపాడు.

# తిరువనంతపురంలోముగిసిన రాహుల్ భారత్‌జోడోయాత్ర



**తిరువనంతపురం, సెప్టెంబరు 14:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కన్యాకుమారినుంచి ప్రారంభించిన భారత్‌జోడో యాత్ర కేరళలో ప్రవేశించిన తర్వాత తిరువనంతపురంలో తన పాదయాత్రను ముగించింది. వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ తన పాదయాత్రలో ఎంఎన్‌రేగా కార్యకర్తలతో మాట్లాడారు. సిల్వర్‌లైన్ సెమీ హైస్పీడ్ రైల్‌ప్రాజెక్టుపై వారి నిరసనను కూడా అడిగి తెలుసుకున్నారు. కనియాపురం వద్ద ఉన్న అలుమ్మూడు మార్కెట్‌నుంచి మళ్లీ యా త్రను ప్రారంభించారు. పెద్ద ఎత్తున ప్రజలు ర్యాలీలో పాల్గొనేందుకు తరలి వచ్చారు. కల్లంబళంవద్ద కొద్దిసేపు ఆగిన ర్యాలీ తిరిగి నవైకుళంనుంచి ప్రారంభించి నాలుగుకిలోమీటర్లు నడిచింది. కదంపట్టుకోణంవద్ద కొల్లాం జిల్లాలోప్రవేశించింది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ తన యాత్రలో కెరైల్‌ప్రాజెక్టుపై చెలరేగుతున్న అసమ్మతి, నిరసనలను యాత్రలో ప్రజలనుంచేకాకుండా సంస్థాన కె రైల్ సిల్వర్‌లైన్ విరుద జానకీయ సమితి ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అత్తింగల్‌వద్ద మామూమ్‌వద్ద కొంతసేపు విశ్రాంతికోసం ఆగారు. విభజనతోను, మతవిద్వేషాలతో భారత్‌లో ఏమీ సాధించలేమని, సమస్యలు పరిష్కారం కావని ర్యాలీలో రాహుల్‌పేర్కొన్నారు. శాంతి, సామరస్యంతోనే ఏదైనా సాధించుకోగలమన్నారు.

15-9Pg6exHMNWJQE:Layout 1 9/15/22 12:38 AM Page 1



# 2024లో కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారం!

## రాహుల్ పాదయాత్రకు అనూహ్య స్పందన

## 12 వందల గ్యాస్ ధరను 500 రూ॥లకు తగ్గిస్తాం

## మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** గత ఎనిమిన్నదరేళ్ల బిజెపి పాలనలో దేశంలో ఏ ఒక్క ప్రజలు ఆనందంగా లేరని,ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారని,వారి చూపులు మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తున్నాయి కాబట్టి నిస్సందేహంగా 2024లో కేంద్రంలో అధికారంలోకి వచ్చేది తమ పార్టీయేనని కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ పార్లమెంట్ సభ్యుడు డా॥చింతామోహన్ స్పష్టం చేశారు.బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఈనెల 7న




ప్రారంభమయిన రాహుల్ భారత్ జోడో పాదయాత్రకు అనూహ్య స్పందన ప్రజల నుండి రావడం చూస్తుంటే దేశంలో పెనుమార్పు రాబోతుందన్నారు. రాహుల్ వేసుకున్న టీ-షర్టు ధర గురించి బిజెపి విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.మోడీ వేసుకునే కోటు,కళ్ల జోడుల విలువ 3 లక్షలు ఉండగా 35 వేల రూ॥ల టీ-షర్టు గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు.రాహుల్ పాదయాత్రతో బిజెపిలో గుబులు పట్టుకుందని,అందకే ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.2024లో బిజెపి 150 సీట్లకు పరిమితం కామోతుందని జోస్యం చెప్పారు.రాష్ట్రాలలో ఉన్న ప్లానింగ్ బోర్డులను రద్దు చేసి,ముఖ్యమంత్రులను తీసేసేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. గత కాంగ్రెస్ పాలనలో 20 శాతం ప్రజలు ఆకలితో ఉంటే ప్రస్తుత బిజిపి పాలనలో 40 శాతం మంది ఆకలితో ఉన్నారని,ఆకలి రేటు రెండింతలయిందన్నారు.ప్లానింగ్ కమిషన్ రద్దు చేసి దాని స్థానంలో నీతి ఆయోగ్ తీసుకొచ్చి సర్వ నాశనం చేశారని ధ్వజమెత్తారు.ఆసుపత్రులు అద్వాన్నంగా మారాయని, డాక్టర్లు రోగుల మధ్య సత్సంబధాలు కరువయ్యాయని వాపోయారు.తద్వారా రోగుల ఆక్రందనలు పెరిగాయని అన్నారు.ప్రభుత్వ ఉన్నతాధికారులు కేవలం ప్రోటోకాల్‌కే పరిమితమయ్యారన్నారు. గత 12 ఏళ్లలో రాష్ట్రాల హైకోర్టులు కానీ,సుప్రీంకోర్టులో కానీ పేదలకు అనుకూలమైన తీర్పు ఒక్కటి కూడా రాకపోవడం శోచనీయమన్నారు.2010లో జస్టిస్ కెజి.బాలకృష్ణన్ తీర్పుతో 15 కోట్ల మంది పేద బడి పిల్లలకు మద్యాహ్న భోజనం అమలు చేశారని కొనియాడారు.గతంలో జస్టిస్ భగవత్ 5 పైసల పోస్టు కార్డులో వచ్చిన ఫిర్యాదును సైతం పిటిషన్‌గా స్వీకరించేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ తమ కాంగ్రెస్ 2024లో అధికారంలోకి రాగానే 12 వందల రూ॥లున్న గ్యాస్ సిలిండర్ ధరను 500 రూ॥లకే ప్రజలకు అందచేస్తామని,దీని కోసం కాంగ్రెస్ పెద్దలను తాను ఒప్పిస్తానని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి,తీగల భాస్కర్,ఆలీ, రాజేంద్రనాయుడు, శ్రీనివాసులు, చంద్రశేఖర్, ప్రభాకర్,తేజోవతి పాల్గొన్నారు.

# ప్రజలకు ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



## కొనియాడిన ఉప ముఖ్యమంత్రి ముత్యాల నాయుడు

**మాడుగుల (విశాఖపట్నం), సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఆపద్బాంధవుడని, నేనున్నానంటూ అన్ని వేళలా భరోసా ఇస్తున్న నాయకుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కొనియాడారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వరామంగా పాల్గొంటున్న బూడి ముత్యాలనాయుడుకు కె.కోటపాడు మండలంలో అడుగడుగునా గడప గడపకులో అఖండ స్వాగతం లభిస్తుంది. ఈ సందర్భంగా బుధవారం అలమండ గ్రామంలో రెండో రోజు కూడా గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఒక వరప్రసాదమని గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా ఇచ్చిన హామీలను 97శాతం పైగా అమలు చేయడంతో పాటు నేనున్నానంటూ ప్రజలకు భరోసా ఇస్తూ అన్నగా ఆదుకుంటున్నారని చెప్పారు. అలాంటి వ్యక్తి పరిపాలనలో ఉన్న మనమంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్ ను సందర్శించి ఆహార పదార్థాలు రుచి చూశారు. అనంతరం చిన్నారులతో ముచ్చటిస్తూ అంగన్వాడీలో చెబుతున్న విశేషాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులు బాలంతలు సంపూర్ణ ఆరోగ్యం కోసం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం గురించి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్లు నీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఆయన సంక్షేమ ఫలాలు అందుకునేందుకు అర్హులు ఎవరు ఉన్నా వారికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రికి ప్రజలు నీరాజనాలు పలుకుతూ అడుగడుగునా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతీ సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వారి ద్వారా పరిష్కారం చూపుతామని ప్రజలకు మరింత మెరుగైన ఫలితాలు, పరిపాలన అందించడం ముందుకు సాగుతున్నామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.అలమండ గ్రామ సర్పంచ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ దాడి జగన్, ఎంపీటీసీ పోతల వెంకటరావు, దేవరాపల్లి మండల జెడ్పీటీసీ కర్రి సత్యం, దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, ఎం.అలమండ గ్రామ మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి శంకరరావు, దేవరాపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉగ్రోకుల గంగాభవాని అప్పారావు, దేవరాపల్లి మండలపరిషత్ ఉపాధ్యక్షులు చింతల బుల్లి లక్ష్మి వెంకట రమణ, దేవరాపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కిలపర్తి భాస్కరావు దేవరాపల్లిమండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబూరావు, దేవరాపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వరదపు రెడ్డి లలితానాయుడు దేవరాపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, దేవరాపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గూడెపు రాము తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడుల ఆకర్షణలో దేశంలో ఎపి టాప్

## రాష్ట్రంలో 7 నెలల్లో రూ.240 వేల కోట్లు పెట్టుబడులు

## ఎంపి విజయసాయిరెడ్డి



**ప్రభాతవార్త, విశాఖపట్నం :** పెట్టుబడులు సాధించడంలో ఆంధ్రప్రదేశ్, దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మ్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్‌ట్రేడ్ రూపొందించిన నివేదికలో ఈ విషయం వెల్లడయ్యిందన్నారు. ఈ మేరు ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు. దేశంలో అతి తక్కువ సమయంలో ఏ రాష్ట్రం రూపొందించనన్ని పెట్టుబడులు ఏపీ సాధించిందని, కేవలం 7 నెలల్లో రూ.240 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించి దేశంలో పెట్టుబడులను అత్యంత అనువైన రాష్ట్రంగా గుర్తింపు పొందిందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ పొం దించిన పారి శ్రా మిక విధా నాలకు చేపట్టిన సంస్కరణలకు ప్రపంచ వ్యా ప్తంగా పెట్టు బడి దారులు ఫిదా అవుతున్నారని అన్నా రు. మార్చి నాటికి తరగతి గదుల డిజిటలైజేషన్, తరగతి గదుల డిజి టలైజేషన్‌లో భాగంగా స్మార్ట్ టీవీలను, ఇంటరాక్టివ్ టీవీలను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సమకూర్చ నుందని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద 72,481 స్మార్ట్ టీవీ యూనిట్లు అవసరం కాగా ఇందుకు రూ.512 కోట్లకు పైగా వ్యయం కానుందని అన్నారు. నాడు-నేడు తొలిదశ పనులు పూర్తయిన స్కూళ్లలో వచ్చే ఏడాది మార్చి నాటికి తరగతి గదుల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. స్మార్ట్ టీవీలు, ఇంటరాక్టివ్ టీవీలు కొనుగోలుకు నవంబర్‌లో టెండర్లు ఆహ్వానించనున్నట్లు తెలిపారు. అత్యవసర మందుల జాబితా నుంచి క్యాన్సర్ డ్రగ్స్ తొలగింపు. అత్యవసర మందుల జాబితా నుంచి క్యాన్సర్ కారక డ్రగ్స్‌ను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అవసరం లేకున్నా మందుల వాడకం, వాటి వల్ల ఎదురయ్యే దుష్ప్రభావాలపై దేశ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తేవాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖను కోరారు.



# గోశాలలో ఆవు మృతి - పరుగులు తీసిన చైర్మన్

## సమస్యల వలయంలో గోశాల

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహిస్తున్న భరద్వాజ తీర్థంలో నిర్వహిస్తున్న గోశాల సమస్యల వలయంగా మారింది. బుధవారం ఆలయ గోశాలలో ఓ పాడి ఆవు మృతి చెందింది.దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరుగులు తీసారు. ఆవు మృతి చెందటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ గోవులు అధికం పని చేసే సిబ్బంది పరిమితంగా ఉన్నారు.ఈ సమస్య ధర్మకర్తల మండలి ఏర్పడిన ఐదు నెలల నుంచి కమిషనర్ కార్యాలయానికి విన్నవిస్తూనే ఉన్నారు.కానీ సమస్య ఫైలుఎక్కడిది అక్కడే పడి ఉంది. ఇక్కడి అధికారులు ప్రతిపాదనల ఫైలును కమిషనర్ కార్యాలయం ఆమోదానికి పంపి చేతులు దులుపుకుంటున్నారు. దాంతో పరిష్కారం ప్రకటనలకే పరిమితమౌతుంది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో గోశాలను నిర్వహిస్తుంది. అయితే ఇక్కడ గోవుల సంఖ్యగణనీయంగా పెరిగింది. ఇంకా భక్తులు గోవులను దానం ఇస్తూనే ఉన్నారు.కానీ నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది.ఈ గోశాలలో 832 గోవులు ఉన్నాయి. దేవాదాయశాఖ నిబంధనల మేరకు20గోవులకు ఒకరు చొప్పున ఉండాలి. కానీ ఇక్కడ 20 మంది సిబ్బంది మాత్రమే ఉన్నట్లు గుర్తించారు.అంటే గోవుల నిష్పత్తిని పరిగణలోకి తీసుకుంటే 40గోవులకు ఒకరుగా ఉన్నారు. దాంతో గోవులను రక్షించుట కష్టతరంగామారింది.పర్యవేక్షణ కొరవడి గోవులు మృత్యువాత పడుతున్నాయి.ఇక్కడ పరిస్థితిని పరిశీలించిన చైర్మెన్ అవాక్కాయ్యారు.ఇన్‌చార్జి రాజశేఖర్‌తో చైర్మెన్ చర్చించారు.ఇక్కడ ఆవులు మృతి చెందటం కలవర పెడుతుంది. ఇక ఇక్కడ గోశాలకు సంబంధించి ఎన్నో సార్లు అభ్యర్థనలే తప్ప ఆచరణకు నోచుకోవటం లేదు.

చైర్మెన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి మూడు సార్లు పరిశీలించారు. ఇక్కడ సిబ్బందిని పెంచాలని పలుమార్లు అభ్యర్థించారు. గోశాల రూపు రేఖలు మార్చేస్తామని ప్రకటించారు.కానీ ఒక్క సమస్య కాదు కదా. కనీసం ఇక్కడ పరిశీలించుటకు డాక్టర్లను సైతం నియమించుకొనుటకు నిబంధనలు అడ్డు అని దాటవేస్తున్నారు. ఇప్పటికైనా దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం మూగజీవాల మూగరోదనను గుర్తించి ఇక్కడ సిబ్బందిని పెంచి గోమాతలను కాపాడాలని కోరుతున్నారు.

# లంచం తీసుకుంటూ ఎసిబి పట్టుబడిన సి బెళగల్ ఎస్సై

**కర్నూలు క్రైమ్,సెప్టెంబర్,14, ప్రభాతవార్త :** ఇంటి స్థలం వివాదంలో బాధితులకు న్యాయం చేస్తానని లంచం డిమాండ్ చేసిన సి బెళగల్ ఎస్సై శివంజల్‌ని



కర్నూలు జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న వైనం కర్నూలు నగరంలోని ఎ క్యాంప్ మాంటెసరి స్కూల్ నందు బుధవారం చోటుచేసుకుంది అని ఎసిబి డిఎస్పీ శివ నారాయణ స్వామి పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గం సి బెళగల్ మండలంకు బురాన్ దొడ్డి గ్రామానికి చెందిన ప్రకాష్ ఆచారి అనే వ్యకి తన ఇంటి పక్క స్థల వివాదంలో సి బెళగల్ పోలీస్ స్టేషన్ ఆశ్రయించి ఎస్సై శివంజల్ స్థల వివాదాన్ని పరిస్కరించాలని కోరి అందుకు సంబంధించి డాక్యుమెంట్లను చూపారు. స్థల వివాదాన్ని పరిష్కరించాలంటే తనకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఎస్సై డిమాండ్ చేశాడు.దింతో కంగు తిన్న ప్రకాష్ ఆచారి ఆ సోమ్ము ఇచ్చేందుకు మొదట నిరాకరించాడు.ఆ తర్వాత విషయమును కర్నూలు అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించి వారి దృష్టికి తీసుకొచ్చాడు. సి బెళగల్ ఎస్సై శివంజల్ కు మొదట చేసుకున్న ఒప్పందం ప్రకారం సోమ్ము ఇచ్చేందుకు బధితుడు అంగీకరించి ఆ డబ్బును ముట్ట చెప్పడంలో భాగంగా బధితుడు ఇచ్చిన సమాచారం మేరకు బుధవారపేట ఎ క్యాంప్ మంటెసరి స్కూల్ ప్రాంగణంలో ఎస్సై బాధితుల నుండి రూ.50వేలు లంచం తీసుకుంటున్న సమాయంలో రెడ్ హ్యాండెడ్‌గా ప్రత్యేక నిఘాతో పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎసిబి సిఐ ఇంతీయాజ్ బాషా కానిస్టేబల్ తదితరులు పాల్గోన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా నేటి నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జోన్ వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైల్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07154 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15 గురువారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి శుక్రవారం ఉదయం 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్, అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. నాగర్ సోల్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07090 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15న గురువారం రాత్రి 10:00 గంటలకు నాగర్‌సోల్ నుంచి బయల్దేరి శుక్రవారం మధ్యాహ్నం 1: 00 హైదరాబాద్ చేరుకుటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు లింగంపల్లి, వికారాబాద్, జహీరాబాద్, బీదర్, భల్కీ, ఉద్గీర్, లాతూర్‌రోడ్, పర్లివైద్యనాథ్, గంగాఖేర్, పర్భనీ, సేలు, పార్టూర్, జాల్నా, ఔరంగాబాద్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07120 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16న శుక్రవారం సాయంత్రం 6:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి హైదరాబాద్‌కు ఈనెల 17న బయలుదేరే నెంబర్ 07121 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సాయంత్రం 5:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 7:40 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో

ఈ రైళ్లు బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, రాయచూరు, మంత్రాలయం, గుంతకల్లు, తాడిపత్రి,ఎర్రగుంట్ల, కడప, రేణిగుంట రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.



# ముస్లిం మహిళలకు వైఎస్సార్సీపి ప్రభుత్వం పెద్దపీట

## జగ్గయ్యపేటలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ముస్లిం మైనార్టీ మహిళల సంక్షేమనికి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అక్టోబర్ 1వ తేదీ నుండి షాదీ తోఫా అమలుచేయనుండటంతో వైఎస్ఆర్‌సిపి శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తూ బుధవారం జగ్గయ్యపేటలో ఏపి సిఎం జగన్మోహనరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పట్టణ వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం అధ్యక్షులు షేక్ జుబేర్ ఆధ్వర్యంలో వైసిపి కార్యాలయం వద్ద నిర్వహించిన ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, హాఫీజున్నీసా, కో-ఆప్షన్ సభ్యురాలు బషీరున్నిసా, 2వ వార్డు కౌన్సిలర్ కొలగాని రాము, వైసిపి నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, యడ్లపల్లి సూర్యప్రకాష్, పట్టణ సమైక్య అధ్యక్షురాలు మునిహేర, ముస్లిం మహిళలు పాల్గొన్నారు. చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ వైఎస్ఆర్ కళ్యాణమస్తు, షాదీ తోఫా పథకాలకు అర్హులైన వారంతా అర్జీలు దాఖలుచెయ్యాలని కోరారు.

# ముస్లిం మైనార్టీలను ఓటు బ్యాంక్‌గా పరిగణిస్తున్న సిఎం జగన్

## టిడిపి ముస్లింమైనార్టీ నాయకుల ధ్వజం



జగ్గయ్యపేటలో విలేకరులతో మాట్లాడుతున్న టిడిపి ముస్లింమైనార్టీ నాయకులు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఆంధ్రరాష్ట్రంలో ముస్లిం మైనార్టీలను కేవలం ఓటు బ్యాంక్‌గా సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పరిగణిస్తున్నారని టిడిపి మైనార్టీ సెల్ నాయకులు మండిపడ్డారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి ముస్లింమైనార్టీ నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక దుల్హన్ పథకానికిచ్చే రూ.50 వేలను లక్షకు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్మోహనరెడ్డి మైనార్టీలను మోసంచేశారని ఆరోపించారు. పదవ తరగతి చదివితేనే దుల్హన్ పథకానికి అర్హులుగా కొత్త నిబంధన పెట్టడాన్ని ఆక్షేపించారు. పదోతరగతి చదివితేనే పెళ్ళి చేసుకోవాలా అంటూ సిఎంను ప్రశ్నించారు. పల్లెల్లోని వారికి రూ.10 వేలు, పట్టణాల్లోని వారికి రూ.12 వేలు మించి ఆదాయం ఉండకూడదని వింత నిబంధన పెట్టటంలో ఉద్దేశ్యం ఏమిటని నిగ్గదీశారు. దుల్హన్ పథకాన్ని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి అమలుచేస్తే జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన మూడున్నరేండ్లుగా పథకాన్ని రద్దుచేసి మైనార్టీలకు మొండిచెయ్యి చూపారని ఆరోపించారు. నేడు కొత్త నిబంధనలతో మైనార్టీలకు అన్యాయం చేసేందుకు ముందుకు వచ్చారని మండిపడ్డారు.

కాగా సమావేశంలో నియోజకవర్గ టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సత్తార్, షేక్ మీరా హుస్సేన్, సయ్యద్ అన్వర్, షేక్ మదార్‌సాహెబ్, షేక్ ఖాసిం, షేక్ అక్బర్, షేక్ మన్సూర్, షేక్ అబు ద్దుల్లా, షేక్ మైబూ, షేక్ నాగుల్‌మీరా, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# తోటచర్లలో రూ.5.47 కోట్ల విలువైన మద్యం సీసాలు ధ్వంసం చేసిన పోలీసులు

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామ పరిధిలోని ఒక ప్లాట్‌లో రూ.5.47 కోట్ల విలువైన 2,43,385 మద్యం సీసాలను పోలీసులు ధ్వంసం చేశారు. నందిగామ సబ్‌డివిజన్ పరిధిలోని జగ్గయ్యపేట, నందిగామ సర్కిల్‌కు చెందిన పోలీస్‌స్టేషన్లలో అక్రమంగా పట్టుబడిన లిక్కర్ సీసాలను విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా సమక్షంలో నందిగామ సబ్‌డివిజన్ పోలీసు యంత్రాంగం రోడ్డు రోలర్‌తో తొక్కించి మద్యం సీసాలను ధ్వంసంచేశారు. మొత్తం 6,075 కేసులకు సంబంధించిన 1,174 డిపిఎల్ బాటిల్స్, 2,42,211 ఎన్‌డిపిఎల్ బాటిల్స్ మొత్తం 2,43,385 మద్యం సీసాలను పేర్చి వాటిని పగులగొట్టారు. ఈమద్యంలో 95 శాతం మద్యం సీసాలు తెలంగాణా నుండి అక్రమంగా ఆంధ్రాలోనికి రవాణాచేస్తూ పట్టుబడినవే. వీటి విలువ రూ.5.47 కోట్లుగా విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాటు సారాని కూడా నిర్మూలించేందుకు ఈసంవత్సరం ఏప్రిల్ 15వ తేదీ నుండి పరివర్తన 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించి కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. పరివర్తన కార్యక్రమంలో




నాటుసారాయికి సంబంధించి 226 కేసులు నమోదుచేశామని, 1,667 లీటర్ల నాటుసారిని స్వాధీనపర్చుకుని 74,420 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసంచేశామని వివరించారు. 37 మంది జాగరి వ్యాపారులనుఅరెస్ట్‌చేసి వారి నుండి 5,778 కిలోల సారా బెల్లంను స్వాధీనర్చుకున్నట్లు పేర్కొన్నారు. పాల్తియ బాలాజీ, కాటూరి చెన్నారావు, మాచినేని అరవింద్ (జాగరి మర్చంట్)లపై పిడి యాక్టు ప్రకారం చర్య తీనుకున్నామన్నారు. ధర్మపోతు కృష్ణ, జూలూరి రాంబాబు అనే బెల్లం వ్యాపారులను జిల్లా బహిష్కరణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కాగా కార్యక్రమంలో డిసిపి మేరి ప్రశాంతి, ఎస్ఇబి అడిషనల్ ఎస్పి మోకా సత్తిబాబు, ఎకై ్సజ్ అసిస్టెంట్ కమిషనర్ నారాయణస్వామి, డిసిపి రూరల్ మేరీ ప్రశాంతి, నందిగామ డిసిపి నాగేశ్వరరెడ్డి, జగ్గయ్యపేట సిఐ పుల్లా చంద్రశేఖర్, నందిగామ సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. జయ ప్రకాష్ పవర్ వెంచర్స్ వారికి రాష్ట్రంలో ఇసుక మైనింగ్, రవాణా బాధ్యతలు అప్పగించటం జరిగిందని, వారి ద్వారానే ఇసుక ఏర్పాటు జరుగుతుందని స్పష్టంచేశారు.

# అమరావతిని అభివృద్ధి చేసి ఎన్ని రాజధానులైనా పెట్టుకోండి

## కేంద్ర మంత్రి నారాయణస్వామి

**విజయవాడ,సెప్టెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్ని రాజధానులు పెట్టుకున్నా అభ్యంతరం లేదని కేంద్ర మంత్రి నారాయణస్వామి అన్నారు.రాజధానులు మూడు కాకపోతే,నాలుగు,అయిదున్నా అమరావతిని తీర్చిదిద్దాలన్నారు.విజయవాడ పశ్చిమ బైపాస్ పవులను కేంద్రమంత్రి నారాయణస్వామి పరిశీలించరు.జాతీయ రహదారల అధీకృత సంస్ద అధికారులను రోడ్డు నిర్మాణ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర ్భంగా బిజెపి రాష్ట్ర నాయకులతో కలిసి నారాయణస్వామి మీడియాతో మాట్లాఉతూ పశ ్చమ బైసాస్ విస్తరణ తరువాత అమరావతి ఒక జిల్లాగా అభివృద్ధి చెందుతుందన్నారు.జాతీయ రహదారి విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఆశించిన స్ధాయిలో లేదన్నారు.జాతీయ రహదారి విస్తరణకు ప్రభుత్వ సహకారం ఉండాలన్నారు.రాజధానులు ఎన్ని ఉన్నా అభ్యంతరం లేదని, అమరావతి అభివృద్ధికి ఆటంకం కలుగకూడదన్నారు.అమరావతిని రాజధానిగా కేంద్రం గుర్తించినందునే మంగళగిరిలో ఎయిమ్స్ కేటాయించామన్నారు. జాతీయ రహదారులను మంజూరు చేసామని వివరించారు. వివాదస్పద నిర్ణయాలతో అభివృద్ధి ఆగకూడదన్నారు. ఎన్టీఆర్ జిల్లా, గుంటూరు జిల్లాతో పాటు అమరావతి అభివృద్ధి చెందాలని కేంద్ర ప్రభుత్వ ఆలోచనన్నారు. రాష్ట్రానికి ఒక రాజధాని పెడతారా, మూడు పెడతారా అన్నది అధికారంలో వున్న ప్రభుత్వ ఇష్టమన్నారు.



# రాజకీయ చతురతకు పదునుపెట్టిన వైవీ

**ప్రతిపక్షాలను బలహీనపరిచే ఎత్తుగడ**

**వైసీపీలోకి పెరుగుతున్న వలసలు**

**41వ వార్డు టీడీపీ కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణమా భర్త శ్రీధర్ చేరిక**

**కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించిన వైవీ సుబ్బారెడ్డి**

(ప్రభాతవార్త–విశాఖపట్నం)

ఉమ్మడి విశాఖ జిల్లాలో వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసేందుకు ఆ పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి ప్రత్యేక దృష్టిసారించినట్టు తెలుస్తోంది. ఓ పక్క పార్టీ క్యాడర్‌లో ఉత్సా హాన్నింపుతూ.. మరోపక్క ప్రతిపక్ష పార్టీలను మరింత బలహీనంగా చేసేం దు కు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. వైఎస్సార్‌సీపీలో మిగతా11లో

# చెట్నీలో పురుగులు - 51 మంది విద్యార్థులకు అస్వస్థత

**- తాణాం వసతి గృహంలో సంఘటన**



పరవాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

వసతి గృహాల్లో తనిఖీలు లేకపోవడం, ఉన్న అధికారులు, సిబ్బందితోనే నడపడంతో అధికారుల పర్యవేక్షణ లేక వసతి గృహాల్లో సిబ్బంది పని ఒత్తిడితో ఇటీవల పలు వసతి గృహాల్లో విద్యార్థులు అస్వస్థతతకు గురవుతున్న సంఘటనలు వెలుగులోనికి వస్తున్నాయి.మరోమారు అధికారుల బాధ్యతా రాహిత్యం, ఆకస్మిక తనిఖీలు లేకపోవడంతో వసతిగృహంలో 51 మంది విద్యార్థులు అల్పాహారం తిని అస్వస్థతతకు గురైన సంఘటన బుధవారం తాణాం బిసి బాలుర వసతిగృహంలో చోటు చేసుకుంది.రోజులాగే విద్యార్థులు ఉదయం అల్పాహారంను తిని సమీపంలో ఉన్న పాఠశాలకు వెళ్లారు. పాఠశాల్లో ఉండగా మధ్యాహ్నం కొందరు విద్యార్థులు తమకు కడుపునొప్పిగా ఉందని అంటు వాంతులు చేసుకున్నారు. పాఠశాల్లో అస్వస్థతతకు గురైన విద్యార్థుల సంఖ్య పెరుగుతూ ఉండడంతో వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించగా పరవాడ పిహెచ్‌సి వైద్యాధికారి రంజిత్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది తాణం చేరుకుని అక్కడ అస్వస్థతతకు గురైన విద్యార్థులకు వైద్య చికిత్స ప్రారంభించారు. ఈ ఘటనకు కారణంగా వసతి గృహంలో ఉదయం అల్పాహారంగా ఇడ్లి, పల్లి చెట్ని పెట్టారని చెట్ని చేస్తున్న సమయంలో పురుగు పడిందని అంటున్నారు. వసతి గృహంలో 102 మంది విద్యార్థులకు 98 మంది ఉదయం అల్పాహారం తీసుకున్నట్లు వారిలో 51 మంది అస్వస్థతతకు గురి అయ్యారని వసతి గృహంను సందర్శించిన తహశీల్దార్ ప్రకాశరావు విలేకర్లకు తెలిపారు. అస్వస్థతతకు గురైన విద్యార్థుల్లో ముగ్గురుకు మాత్రమే కొద్దిగా ఎక్కువ ఇబ్బంది కలిగిందని మిగిలిన విద్యార్థులు అంతా క్షేమంగానే ఉన్నారని తెలిపారు. ముగ్గురు విద్యార్థులకు వసతి గృహంలోనే చికిత్స అందిస్తున్నారని తెలిపారు. వసతి గృహంకు సంక్షేమాధికారిగా లంకెలపాలెం వసతిగృహం సంక్షేమాధికారి శివ మిగతా11లో



# పారిశ్రామిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**-సుందర విశాఖను ప్రశాంత నగరంగా తీర్చిదిద్దుతాం**

**-పాలనా రాజధాని ఏర్పాటుకు అందరి సహకారం అవసరం**

**- పారిశ్రామికవేత్తల ఆత్మీయ కలయికలో టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి స్పష్టీకరణ**

అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

సుందర విశాఖ నగరాన్ని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఉమ్మడి విశాఖ జిల్లాల వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. కంకటాల మల్లిక్ నేతృత్వంలో విశాఖ పారిశ్రామికవేత్తల ఆత్మీయ కలయిక నగరంలోని ఓ హోటల్‌లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ విశాఖకు పరిపాలన రాజధాని వస్తున్న సందర్భంలో నగరానికి మరిన్ని హంగులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఇందులో భాగంగా విశాఖ బీచ్‌ను బొంబాయి తరహాలో అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. భోగాపురం, ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కావలసిన ఎన్.ఓ.సి వచ్చిందని దసరాకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎయిర్‌పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని సుబ్బారెడ్డి తెలియజేశారు. విశాఖ పరిపాలన రాజధాని రూపుదిద్దుకుంటున్న తరుణంలో వీలైనంత త్వరగా ఎయిర్‌పోర్టు పనులు పూర్తి చేయాలని కనీసం మొదటి దశ పనులు వచ్చే రెండేళ్లలో పూర్తి చేయాలని సదరు నిర్మాణ సంస్థను కోరినట్టు ఆయన తెలియజేశారు. నగరాన్ని మరింత ప్రశాంతంగా ఉంచడంతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన చెప్పారు. విశాఖను పరిపాలన రాజధాని చేయడంపై ఇక్కడి ప్రజల్లో కొన్ని అపోహలు వున్నాయని వాటిని తొలగించుకోవాలని సబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ విశాఖపట్నం భవిష్యత్ అవసరాలు, అభివృద్ధి కోసం పారిశ్రామికవేత్త నుంచి సూచనలు సలహాలు తీసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని ఏర్పాటుకు ఏ నగరం సరైనది అన్న ప్రశ్న తలెత్తినపుడు అందరూ విశాఖ వైపు చూశారని అన్నారు దేశంలోని టాప్ టెన్ నగరాల్లో విశాఖ ఒకటి అని, అటువంటి విశాఖ నగరాన్ని పరిపాలనా రాజధానిగా చేయడానికి ఇక్కడి పెద్దలు అంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ఆసక్తి ఉన్న వారి దగ్గర్నుంచి ప్రతిపాదనలు కోరుతున్నామని మంత్రి అమర్‌నాథ్ తెలియజేశారు. ఇదిలాఉండగా విశాఖపట్నం నుంచి తిరుపతికి ఒకే ఒక విమానం ఉందని, ఈ విమానంలో తిరుపతి వచ్చినవారికి సుపథం లేదా బ్రేక్ దర్శనం లభించేటట్లు చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డిని మంత్రి అమర్‌నాథ్ కోరారు. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు 12 ఫ్లైఓవర్లు నిర్మిస్తున్నట్లు తెలియజేశారు. విశాఖ బీచ్ నుంచి భోగాపురం వరకు ఆరు లైన్ల రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని అలాగే మెట్రో రైలుకు అవసరమైన డి.పి.ఆర్ సిద్ధమైందని తెలియజేశారు. విశాఖపట్నం బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడానికి కొంతమంది చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు నమ్మొద్దు అని ఆయన అన్నారు. విశాఖ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీయడానికి కొంతమంది చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు నమ్మొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ చాంబర ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా రూపుదిద్దుకోవడం మంచిదే అని ఇదే మిగతా11లో

# పెట్టుబడుల ఆకర్షణలో దేశంలో ఏపీ టాప్

**రాష్ట్రంలో 7 నెలల్లో రూ.240 వేల కోట్లు పెట్టుబడులు -ఎంపి విజయసాయిరెడ్డి**



ప్రభాతవార్త, విశాఖపట్నం

పెట్టుబడులు సాధించడంలో ఆంధ్రప్రదేశ్, దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్‌ట్రేడ్ రూపొందించిన నివేదికలో ఈ విషయం వెల్లడయ్యిందన్నారు. ఈ మేరు ట్విట్టర్ వేదికగా బుధవారం పలు అంశాలు వెల్లడించారు. దేశంలో అతి తక్కువ సమయంలో ఏ రాష్ట్రం రూపొందించనన్ని పెట్టుబడులు ఏపీ సాధించిందని, కేవలం 7 నెలల్లో రూ.240 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించి దేశంలో పెట్టుబడులను అత్యంత అనువైన రాష్ట్రంగా గుర్తింపు పొందిందని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూపొందించిన పారిశ్రామిక విధానాలకు చేపట్టిన సంస్కరణలకు ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారులు ఫిదా అవుతున్నారని అన్నారు.

### మార్చినాటికి తరగతి గదుల డిజిటలైజేషన్...

తరగతి గదుల డిజిటలైజేషన్‌లో భాగంగా స్మార్ట్ టీవీలను, ఇంటరాక్టివ్ టీవీలను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం సమకూర్చనుందని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్రం మొత్తం మీద 72,481 స్మార్ట్ టీవీ యూనిట్లు అవసరం కాగా ఇందుకు రూ.512 కోట్లకు పైగా వ్యయం కానుందని అన్నారు. నాడు-నేడు తొలిదశ పనులు పూర్తయిన స్కూళ్లలో వచ్చే ఏడాది మార్చి నాటికి తరగతి గదుల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. స్మార్ట్ టీవీలు, ఇంటరాక్టివ్ మిగతా11లో

# విశాఖలో సిజిహెచ్ఎస్ కార్యాలయాన్ని ఏర్పాటుకు వినతి

**కేంద్రమంత్రిని కోరిన ఎంపి జీవీఎల్**




ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖలో సిజిహెచ్ఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బీజేపీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కేంద్ర మంత్రి డాక్టర్ మున్సుఖ్ మాండవ్యను కోరారు. ఈమేరకు ఆయన బుధవారం మంత్రిని కలిసి వినతిపత్రం అందించారు. అంతేగాకుండా విశాఖపట్నంలో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం కార్యాలయ ఏర్పాటుతోపాటు రెండు సిజిహెచ్ఎస్ ఆసుపత్రుల మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన మీడియాకు చెప్పారు. 8ఏళ్ళ కిందట ఆంధ్రప్రదేశ్ విభజన జరిగినప్పటికీ ప్రస్తుతం హైదరాబాద్‌లో నియమితులైన సీజీహెచ్ఎస్ అదనపు డైరెక్టర్ మాత్రమే తెలంగాణాతో పాటు ఏపీలో సీజీహెచ్ఎస్ కార్యకలాపాలను కూడా పర్యవేక్షిస్తున్నారని ఎంపి జీవీఎల్ కేంద్ర మంత్రికి వివరించారు. విశాఖపట్నంలో అత్యధిక కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం లబ్ధిదారులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. అన్ని మిగతా11లో

# బ్యాంక్ రుణం ఎగవేత

**- అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీతకు ఐదేళ్ల జైలుశిక్ష**

**- తెలంగాణ హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన గీతం...!**



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత అరెస్టయ్యారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) కేసులో సీబిఐ అధికారులు ఆమెను హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు. ఓ సంస్థ పేరుతో రూ. 50 కోట్ల మేర రుణం తీసుకుని తిరిగి చెల్లించలేదనే ఆరోపణలతో పీఎన్బీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గీతను సీబిఐ అధికారులు అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది. అరెస్ట్ చేసిన తర్వాత వైద్య పరీక్షల కోసం ఆమెను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత కొత్తపల్లి గీతను సీబీఐ కోర్టులో హాజరుపరిచారు. గీతతో పాటు ఆమె భర్త పి.రామకోటేశ్వరరావుకు న్యాయస్థానం ఐదేళ్ల జైలుశిక్ష, రూ. లక్ష చొప్పున జరిమానా విధించింది. వీరితో పాటు బ్యాంక్ అధికారులు బీకే జయప్రకాశన్, కేకే అరవిందాక్షన్కు ఐదేళ్ల జైలుశిక్ష వేసింది. విశ్వేశ్వర ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్కు రూ. 2 లక్షల జరినామా విధించింది. అనంతరం కొత్తపల్లి గీతను చంచల్గూడ జైలుకు తరలించారు. మరోవైపు తెలంగాణ హైకోర్టులో ఆమె తరపు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. 2014లో వైకాపా తరపున అరకు ఎంపీగా గెలుపొందిన కొత్తపల్లి గీత.. తర్వాత ఆ పార్టీని వీడారు. 2018లో జనజాగృతి పేరిట రాజకీయ పార్టీని నెలకొల్పారు. అనంతరం ఆమె భాజపాలో చేరి తన పార్టీని కూడా అందులో విలీనం చేశారు.

### అసలేం జరిగిందంటే..

పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి రుణం తీసుకుని ఎగవేసిన విషయమై బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీతపై మిగతా11లో

# ఆపద్భాంధవుడు ఆంధ్ర రథసారథి నేనున్నానంటూ భరోసా

**గడప గడపలో బూడికి అఖండ స్వాగతం**



మాడుగుల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రథసారథి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్ర ప్రజానీకానికి ఆపద్భాంధవుడని, నేనున్నానంటూ అన్ని వేళలా భరోసా ఇస్తున్న నాయకుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కొనియాడారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల కె.కోటపాడు మండలంలో జరుగుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్విరామంగా పాల్గొంటున్న బూడి ముత్యాలనాయుడుకు కె.కోటపాడు మండలంలో అడుగడుగునా గడప గడపకులో అఖండ స్వాగతం లభిస్తుంది. ఈ సందర్భంగా బుధవారం అలమండ గ్రామంలో రెండో రోజు కూడా గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఒక వరప్రసాదమని గతంలో ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా ఇచ్చిన హామీలను 97శాతం పైగా అమలు చేయడంతో పాటు నేనున్నానంటూ ప్రజలకు భరోసా ఇస్తూ అన్నగా ఆదుకుంటున్నారని చెప్పారు. అలాంటి వ్యక్తి పరిపాలనలో ఉన్న మనమంతా ఆయనకు అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ వారు ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్స్‌ను సందర్శించి ఆహార పదార్థాలు రుచి చూశారు. అనంతరం చిన్నారులతో ముచ్చటిస్తూ అంగన్వాడీలో చెబుతున్న విశేషాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు పలు సూచనలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారులు బాలంతలు సంపూర్ణ ఆరోగ్యం కోసం అందిస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం గురించి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ ఫోన్లు నీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి మిగతా11లో

# పారిశ్రామికవేత్తల ఆత్మీయ కలయికలో పాల్గొన్న వైసీపీ ప్రముఖులు

అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కంకటాల మల్లిక్ నేతృత్వంలో విశాఖ పారిశ్రామికవేత్తల ఆత్మీయ కలయిక నగరంలోని ఓ హోటల్లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లాలకు కోఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి పాల్గొని పారిశ్రామిక వేత్తలకు విశాఖ నగరాన్ని పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఉమ్మడి విశాఖ జిల్లాల వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి తెలిపారు.విశాఖ పరిపాలన రాజధాని వస్తున్న సందర్భంలో నగరానికి మరిన్ని హంగులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. ఈకార్యక్రమంలో విచ్చేసిన విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం వి వి సత్యనారాయణ, పరిశ్రమల, ఐటీ, మౌలిక వసతులు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో వైస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యలకు సత్వర చర్యలు చేపట్టండి



పాడేరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

**తాగునీటి పనులకు నిధులు మంజూరు**

**మ్యూటేషన్లు జాప్యం చేస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

తాగునీటి పనులకు నిధులు మంజూరు చేస్తామని పనులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. మండలంలోని డి.గొందూరు, దోకులూరు, బరిసింగి, దేగల వీధి గ్రామాల్లో బుధవారం పర్యటించారు. తాగునీటి పథకాలను రహదారులను పరిశీలించారు. డి.గొందూరు గ్రామంలో బోరు వేసి మోటారు బిగించలేదని మోటారు మంజూరు చేయాలని సర్పంచ్ సీదరి రాంబాబు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా వెంటనే పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దేగల వీధి నుంచి బరిసింగి వెళుతున్న మార్గమధ్యలో రోడ్డు బురదగా ఉండటం వలన కి.మీ మేరకు కాలినడకన వెళ్లి బరిసింగిలో అసంపూర్తిగా ఉన్న తాగునీటి పథకాన్ని పరిశీలించి అడ్వాన్స్‌గా రూ.3 లక్షలు ఇస్తామని పనులు పూర్తి మిగతా11లో

## హిందీ దివస్ కార్యక్రమం



**నక్కపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల చినదొడ్డిగల్లు గ్రామమందు బుధవారం హిందీదివాస్‌కార్యక్రమం పాఠశాల హెచ్ఎం వైఅప్పారావు ఆధ్వర్యంలో హిందీ టీచర్ పిదుర్గాభవానీనిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా వైఎస్ఎంపిపి వెలగాఈశ్వర రావు, ఎంపిటిసి తోటసత్తిబాబు, గ్రామసర్పంచ్ బిచంద్ర రావు, పిఎంసి చైర్మన్ రౌతులక్ష్మణరావు, పిఎంసి సభ్యులు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో భాగంగా దక్షిణ భారత్ హిందీ ప్రచారసభ వారిచే మార్చి 2022లో నిర్వహించబడిన ప్రాథమిక,మధ్యమ అలాగే రాష్ట్రపరీక్షలలో హాజరై ఉత్తీర్ణులైన మొత్తం 52మందికి సర్టిఫికెట్లుప్రధానం జరిగింది. ఇందులో 30మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు అవ్వడం పట్ల పాఠశాలహెచ్ఎం విచ్చేసిన అతిదులకు పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తంచేసారు. హిందీయొక్కగొప్పతనాన్ని వివరిస్తూ విద్యార్ధినీ విద్యార్థులు చక్కగా హిందీలో మాట్లాడారు. అదే విధంగా విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి.

## పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం



**నక్కపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో సభ్యత్వనమోదుకార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయుల సమస్యలను సేకరించి వాటిపరి ష్కారానికి సంఘం తరుపున కృషిచేస్థామని తెలియ చేసారు. ఈకార్యక్రమంలో పిఆర్‌టియు మండలశాఖ అధ్యక్షులు తోడపువెంకటరమణ, ప్రధానకార్యదర్శి ప్రగడశివాజీ, రాష్ట్రఉపాధ్యక్షులు ఎన్‌చలపతిరావు, జిల్లాఉపాధ్యక్షులు డివిసన్యాశిరావు,మండల ఉపాధ్యక్షులు ఎస్‌కెబాషా, సిహెచ్‌ప్రసాద్, మండలకార్యదర్శులు ఎస్‌వీరమణ,జిలచ్చబాబు, ఆచార్యులు, ఎమ్‌వెంకటేష్, గంగ, ఎల్‌నాగేశ్వరరావు, డిసత్యనారాయణ,జగదీష్, నూకరాజు, మహేష్, నాగదుర్గ, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివస్ వేడుకలు



**నక్కపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల వేంపాడులో ప్రధానోపాధ్యాయులు కోడిశ్రీనివాసరావు ఆధ్వర్యంలో హిందీదివస్ కార్యక్రమాలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. మీరాబాయి వేషధారణవేసిన గింజాలఅనూష తన అభినయంతో అద్భుతంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది.పలువురు విద్యార్థుల నృత్యప్రదర్శనలు స్కిట్‌లు ప్రదర్శించారు. హిందీగీతాలాపనచేసారు. పలు హిందీకథాచార్టులను భోదనాభ్యాస సామగ్రిని ప్రదర్శించారు.ఈసందర్భంగా విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చిన హిందీ ఉపాధ్యాయునిలు అందుకూరిరమాలక్ష్మి రత్నకళ, టి మధురిమలను అభినందించారు. పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## వైవిఎస్‌ను కలిసిన పేట వైకాపా నాయకులు



**నక్కపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త**

టీటీడీ చైర్మన్, వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ముఖ్యనాయకులు కలిశారు. అనకాపల్లిలో జరిగిన పార్టీ సమావేశం అనంతరం వై.వి.సుబ్బారెడ్డిని రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణరాజు, జిల్లా కోశాధికారి బొలిశెట్టి గోవిందులు కలిశారు. ఈమేరకు ధర్మవరం రొయ్యల కంపెని మూతపడిన విషయాన్ని, కార్మికులకు ఉపాధి కోల్పోయిన సంఘటనను గోవింద ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కొంతమంది కారణంగా కంపెనీ మూతపడిందని, చాలామందికి ఉపాధి లేకుండా జరిగిందని ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి తెరిపించాలని కోరారు. రాయవరం నూకాలమ్మ దేవస్థానంకు సంబంధించిన నిర్వాహణ విషయాన్ని ఆయన దృష్టిలో ఉంచారు. అనంతరం నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను వీసం, డివిఎస్‌లు వైవి దృష్టికి తీసుకువెళ్లారు. నక్కపల్లి మండలం కాగిత రైతులకు సంబంధించిన భూముల పరిహార విషయమై సర్పంచ్ పోతంశెట్టి రాజేష్ వీసం సమక్షంలో వైవికి వివరించారు. రైతులకు న్యాయం చేయాలని కోరారు. వారితోపాటు కలసిన వారిలో వైకాపా సీనియర్ నాయకులు అయినంపూడి మణిరాజు, పొడగట్ల పాపారావు, వెలగా ఈశ్వరరావు, కొప్పిశెట్టి హరిబాబు, మనబాల తాతారావు, తంగెళ్ల కృష్ణ, గంటా తిరుపతిరావు, సురేష్ వర్మ ఉన్నారు.

## టీడీపీ బలోపేతం మన లక్ష్యం



**నక్కపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త:**

నక్కపల్లి మండలంలో టీడీపీని బూత్ కమిటీల వారీగా బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపు నిచ్చారు. పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వం, భవిష్యత్‌లో అనుసరించాలి ్సన వ్యూహంపైన చర్చించారు. బూత్‌కమిటీలు ఇప్పటినుంచే ప్రణాళిక ప్రకారం అడుగులు వేయాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు కురందాసు నూకరాజు, గింజాల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజి , నానేపల్లి రాఘవులు, అయినంపూడి అప్పలరాజు, గోసల చినతాతారావు, పల్లా రాంబాబు, దార్ల కృష్ణ, జి.రమేష్, కొప్పిశెట్టి వీరబాబు తదితరులు ఉన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తా

### పేట సిఐగా అప్పలరాజు బాధ్యతల స్వీకరణ



**పాయకరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

శాంతిభద్రతల పరిరక్షణకోసం విధినిర్వహణలో అహర్నిశలు అవిరామంగా శ్రమిస్థాననిసిఐ పాలిని అప్పలరాజు తెలియచేసారు. పాయకరావుపేట సర్కిల్‌పోలీస్‌స్టేషన్‌గాఅప్‌గ్రేడ్ అయిన నేపథ్యంలో తొలి సర్కిల్‌ఇన్సుపెక్టర్‌గా పాలిని అప్పలరాజు బుధవారం భాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా సిఐ పాలిని అప్పలరాజుమాట్లాడుతూ క్రైమ్‌రేట్ తగ్గించేందుకు అలాగే ట్రాఫిక్ క్రమబద్దీకరణ. చోరీలుఅరికట్టే విషయంలో ప్రత్యేక దృష్టిసారిస్థామన్నారు. పేటప్రాంతవాసులకుపోలీస్‌పరంగా సమస్యల పరిష్కారవిషయంలో చిత్తశుద్దితో పనిచేస్థామనిసిఐ పాలిని అప్పలరాజు ఈసందర్భంగా తెలియచేసారు.

## వరసిద్ది వినాయక అన్నసమారాధన



**పాయకరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

పాయకరావుపేట లింగాలకోలనీ రెండోవీదిలో ఏర్పాటుచేసిన వరసిద్ది వినాయక స్థలప్రాంగణంలో బుధవారం అన్నస మారాధన కార్యక్రమం జరిగింది. 9రోజులు పూజాకార్యక్రమం అనంతరం ఇటీవల వరసిద్దివినాయకుడిని తాండవానదిలో నిమజ్జనం చేసారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈఅన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయనిర్వాహక పెద్దలు జూరెడ్డిప్రసాద్, సీతారామచౌదరి, లెక్కగోవిందు,నానాజీ, వరలక్ష్మి, మల్లిక, మీనాక్షి, గీత, కోమలి, శ్రీదేవి, త్రిమూర్తులు,సాయి, గంగాభవానీ అలాగే లెవెన్‌రైఫిల్సు యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేట ఎస్‌గా రమేష్

**పాయకరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

పాయకరావుపేట ఎస్‌గా ఎస్‌రమేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్‌గా పనిచేసిన శిరీష నక్కపల్లిస్టేషన్‌కు బదిలీఅయ్యారు. నర్సీపట్నంలో ఎస్ఐగాపనిచేసిన రమేష్ పాయకరావుపేట పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు.

## మురికికూపంలో కొట్టుమిట్టాడుతున్న కాలనీ పరిశీలించిన టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత

### 15 రోజులలోగా సమస్య పరిష్కారం దిశగా చర్యలు-ఇవో

**వార్త ప్రభావం**



**పాయకరావుపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

దుర్భరం,,దుర్భరం ఈకాలనీవాసుల జీవితాలు మురికినీటిమయం అనేశీర్షికన ప్రభాతవార్తలోండు రోజుల క్రితం ప్రచురణ అయిన విషయం తెలిసిందే. ఈవార్తకథనం కాలనీవాసులు మాజీఎమ్మెల్యే వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్లడంతో ఆమె స్పందించారు. బుధవారంనేరేళ్ళకాలువ ప్రక్కన మురికినీటిలో నివశిస్తున్న కాలనీ పరిశీలించి కాలనీవాసులఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. గతరెండు నెలల పైనుంచి మురుగునీటిలో జీవనంసాగిస్తున్నామని తక్షణం ఈమురుగునీరు బైటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని మురుగునీటివల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీవాసులు అనిత దృష్టికి తీసుకువెళ్ళారు. అదేవిధంగా డ్రైనేజీ సౌకర్యంకలిగించాలని అలాగే ఇంటినుండి పారవేసే చెత్తతీసుకువెళ్ళేందుకు పంచాయితీపారిశుధ్యసిబ్బంది ఎవరూ రావడంలేదని ఆవేదన వ్యక్తంచేసారు. కాలనీవాసులుబాదలు విన్న వంగలపూడి అనిత పంచాయితీ ఇవో చంద్రశేఖర్ తో కాలనీప్రాంగణం నుంచే మాట్లాడారు. తక్షణం ఈమురుగునీరు వెళ్ళేందుకు చర్యలు తీసుకోవాలని లేకపోతేఆందోళన చేపడతామని హెచ్చరించారు. 15రోజులలోపు నీరు బైటకు వెళ్ళేందుకు చర్యలుతీసుకుంటామని హామీఇచ్చారు. 15రోజులలోగా చర్యలు తీసుకోకపోతే కాలనీవాసులతోకలిసి ఆందోళన చేపడతామని అనిత హెచ్చరించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, వేములపూడి అప్పారావు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతుల బకాయిలు చెల్లించాలని ర్యాలీ, ధర్నా



**అరకులోయ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

కాఫీ రైతులకు బకాయి ఉన్న సుమారు 5 కోట్ల రూపాయిలును తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కాఫీ రైతుల సంఘం ఆద్వర్యంలో కాఫీ రైతులు ర్యాలి, ధర్నా కార్యక్రమాలను నిర్వహించారు. దీనిలో బాగంగా గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, కాఫీ రైతుల రా ష్ట్ర కమిటీ సభ్యుడు జి చినబాబు, జిల్లా గిరిజన కాఫీ రైతుల సంఘం నాయకుడు పి లక్కు లు మాట్లాడుతూ కాఫీ రైతుల బకాయి ఇప్పటికీ రైతుల ఖాతాలో జమ చేయకపోవడం వలన రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఏజెన్సీ వ్యాప్తంగా 50 వేల రైతులకు సుమారు 40 కోట్లు రూపాయిలు ఉన్నాయని, తక్షణమే వారి ఖాతాలో బకాయి డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. కాఫీ రైతుల పాస్మెంట్ కాఫీ కిలో 500 రూపాయిలు, చెర్రీ కాఫీ కిలో 250, పండిన పచ్చి కాఫీ కిలో 100 రూపాయిలు చెప్పున గిట్టు బాటు ధర చెల్లించాలన్నారు. కాఫీ రైతుల పిల్లల విధ్యాభి వృద్ధి కొరకు కాఫీ బోర్డు నుండి స్కాలర్స్ వెంటనే విడుదల చేయాలని చెప్పారు. కాఫీ రైతులకు డ్రాయింగ్ యార్డులు, బేబీ పల్పింగ్ యూనిట్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. అంతకు ముందు స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద రైతులు, నాయకులు బైటాయింపు కార్యక్రమంను నిర్వహించి ఎంపిడిఓకు రైతుల ఇబ్బందులను వివరించి, సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇందుకు ఎంపిడిఓ సానుకూలంగా స్పందించి బకాయిల చెల్లింపు విషయంను జిల్లా కలెక్టర్, పాడేరు ఐటిడిఏ పిఓ దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చినట్లు నాయకులు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకులోయ కాఫీ రైతుల సంఘం మండల అద్యక్షులు జి అప్పలనాయుడు, కార్యదర్శి సిహెచ్ గురుమూర్తి, సుమారు 500 మంది కాఫీ రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం



**అరకులోయ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని, పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు శెట్టి బాబురావు, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, తెలుగు యువత ఆర్గనైజర్ కార్యదర్శి కిల్లో సాయిరాం, యూత్ నాయకుడు కిల్లో శ్యాం, రమేష్, గుండన్న అన్నారు. బుధవారం విలేకరులతో వారు మట్లాడుతూ అరకులోయ మండలంలో తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ముసుగులో రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే మళ్ళీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని చెప్పారు. ప్రజా సమస్యలపై టీడీపి నిరంతరం పోరాడుతుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర ఆలయంలో శ్రీలక్ష్మీ గణపతి హోమం



**చోడవరం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

స్వయంభూ శ్రీ విఘ్నేశ్వర స్వామి సన్నిధిలో భాద్రపద కృష్ణ చతుర్థి సంకటహర చతుర్థి బుధవారం సందర్భంగా ఉదయం 8 గంటల నుంచి సామూహిక శ్రీలక్ష్మీ గణపతి హోమం పాలాభిషేకం నిర్వహించారు. ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

### నాడు నేడు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి-పర్యవేక్షణ లోపిస్తే కఠిన చర్యలు తప్పవు- సమీక్షా సమావేశంలో డీఈవో లింగేశ్వర్‌రెడ్డి



**చోడవరం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోడవరం, బుచ్చియ్యపేట, రావికమతం, చీడికాడ, మరియు వీ.మాడుగుల మండలాల మనబడి నాడునేడు ఫేజ్-2 హెచ్ఎంలకు ఎంఈవోలకు పాఠశాల సముదాయ హెచ్ఎంలకు సీఆర్‌పీలకు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు మరియు అంగన్‌వాడీ టీచర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా డీఈవో బీ.లింగేశ్వరరెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. అయిదు మండలాల్లో 114 పాఠశాలల్లో 49కోట్ల 16లక్షల రూపాయలతో పనులు నిర్వహణ జరుగుతుందని తెలియజేశారు. సమావేశంలో మనబడి నాడునేడు పనులు ఏవిధంగా చేయాలో నాణ్యతలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు రికార్డులు ఏవిధంగా నిర ్వహించాలో తదితర విషయాలను వివరంగా తెలియజేశారు. సెంట్రల్ ఇండెంట్‌ను అన్ని పాఠశాలలు వెంటనే అప్‌లోడ్ చేయాలని పనులలో ఎటువంటి నాణ్యతా లోపాటు లేకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మండలాలు వారీగా పాఠశాలల వారీగా నిధులు వినియోగం మరియు పనుల పురోగతిని సమీక్ష నిర్వహించారు. మనబడి నాడునేడు పనులు పర్యవేక్షణ మరియు పూర్తి బాధ్యతను పాఠశాల సముదాయ హెచ్ఎంలకు అప్పగించారు. వారు ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అనంతరం హెచ్ఎంలనుద్దేశించి డీఈవో మాట్లాడుతూ జగనన్న విద్యాకానుక అథంటికేషన్ శతశాతం వెంటనే పూర్తి చేయాలని అథంటికేషన్ అవ్వని విద్యార్థుల వివరాలు పాఠశాలల వారీగా సమర్పించాలని తెలిపారు. పీఏఎల్ అటెండెన్స్ ఉపాధ్యాయులు అందరూ నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. సమయ పాలన పాటించని ఉపాధ్యాయులుప క్రమశిక్షణ చర్యలు తప్పవని తెలియజేశారు. సంసిద్ధతా కార్యక్రమాలు అన్ని పాఠశాలల్లో కచ్చితంగా నిర్వహించాలని దీనిపై ఎంఈవోలు, పాఠశాల సముదాయ హెచ్ఎంలు సీఆర్‌పీలు పర ్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అధికారులు వెంకటేశ్వరరావు, సత్యప్రసాద్, సమగ్ర శిక్ష డివిజనల్ ఇంజనీర్ 5 మండలాల ఫీల్డ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## గ్రంథాలయ అధ్యక్షులు సర్వోత్తమ జయంతి వేడుకలు



**చోడవరం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

చోడవరం గ్రంథాలయంలో గాడిచర్ల హరి సర్వోత్తమ రావు 139వ జయంతిని పురస్క రించుకుని గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి జి.తిరుమల కుమారి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహిళల సమస్యలు పరిష్కారం కోసం సౌందర్యవల్లి అనే పత్రిక నడిపారు. మద్రాసు గ్రామ పంచాయతీ అనే పత్రికా యొక్క తెలుగు తమిళం ఇంగ్లీష్ పత్రికలకు సంపాదికునిగా వున్నారు. జీహెచ్ఎస్ పేరుతో హిందూ పత్రికకు వ్యాసాలు కూడా సర్వోత్తమ రావు రాసారని పలువురు వక్తలు ప్రసంగించారు. గ్రంథాలయ ఉద్యమంపై దృష్టి మారల్చారు. ఆంధ్రా గ్రంథాలయ సంస్థలకు 1934 నుంచి తన జీవితాంతం అధ్యక్షులుగా వున్నారు. గ్రంథాలయ కార్యకర్తలకు వయోజన విద్య ఉపాధ్యాయులకు ఉపయోగపడే పుస్తకాలు రచించారు. వారికి శిక్షణ శిబిరాలు నిర్వహించారు. 1960 ఫిబ్రవరి 29వ తేదీన గారిచర్ల హరి సర్వోత్తమ రావు మరణించారు. ఆయన స్మారకార్థం విజయవాడలో సర్వోత్తమ భవనం వెలసింది.

## లక్కవరం గణపతి మండపంలో అన్నసమారాధన



**చోడవరం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

చోడవరం మండలం లక్కవరం గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా భారీగా అన్న సమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన సీనియర్ నాయకులు సిరిపురం రమేష్‌ను ఆహ్వానించారు. ఆయన చేతలు మీదుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తనవంతు సహాయంగా పదివేల రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే బుచ్చియ్యపేట మండలం కోయిలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి జనసేనకుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తనవంతు సహాయంగా 5వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. యువకులు మరింత ఉత్సాహంతో మంచి కార్యక్రమాలు నిర్వహించాలని యువతకు ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాయపురెడ్డి శ్రీనివాసరావు, కేఎస్‌నాయుడు, సీతా గణేష్, బొబ్బిలి నాయుడు పాల్గొన్నారు.

## స్కిల్ హబ్స్ ద్వారా యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి

**నర్సీపట్నం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త**

ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా స్కిల్ హబ్స్ ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి అనంతరం ప్రముఖ ప్రైవేటు సంస్థలలో ఉద్యోగం కల్పించడం జరుగుతుందని నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి సాయికృష్ణ చైతన్య తెలిపారు. ఉచితశిక్షణ మరియు ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఒక్కో బ్యాచ్‌కు 30 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. స్కిల్‌హబ్ శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ వివరాలు వెబ్ డెవలపర్ బీకాం కంప్యూటర్లు, బీఎస్సీ కంప్యూటర్లు, ఏదైనా బీటెక్ (సివిల్ మినహా) డాక్టర్ వైఎస్ కృష్ణా డిగ్రీ కళాశాలలో 9959377669 నెంబర్లలో సంప్రదించాలి. ఎలక్ట్రిక్ వెహికల్స్ మెయింటెనెన్స్ ఇంటర్ ఉతీ ్ర్ణత/ఫెయిల్, ఐటీఐ లేదా డిప్లమా ఎలక్ట్రికల్/మెకానికల్ (బాయ్స్ మాత్రమే) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల కంచరపాలెం 7287069457 నెంబరులో సంప్రదించాలి. కుట్టు యంత్ర శిక్షణ (మహిళలకు) ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల 8978415811 నెంబర్లులో సంప్రదించాలి. ఇండిస్ట్రియల్ ఎలక్రీషియన్, ఐటీఐ ఎలక్ట్రికల్ మరియు డిప్లమా ఈఈఈ పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 9014766143 నెంబరులో సంప్రదించాలి. డేటా ఎంట్రీ ఆపరేటర్ ఏదైనా డిగ్రీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భీమిలి 9014758949 నెంబరులో సంప్రదించాలి. ఫైల్డ్ ఏటీ టెక్నీషియన్లు ఐటీఐ ఎలక్ట్రికల్ లేదా మెకానికల్ లేదా డిప్లమా ఎలక్ట్రికల్ లేదా మెకానికల్ కంచరపాలెంలో ప్రభుత్వ పాత ఐటీఐ కళాశాల 9908799126 నెంబరులో సంప్రదించాలని, అభ్యర్థులకు ఉచిత బస్‌పాస్ కూడా ఇవ్వబడుతుందని కృష్ణచైతన్య తెలిపారు.

## సమాజం పక్షానే జర్నలిష్టులుండాలి

### ప్రభుత్వానికి ప్రజలకు వారధులవ్వాలి

### మంత్రి గుడివాడ అమర్‌నాధ్‌తో భేటీ అయిన ఎస్‌సీఆర్‌డబ్ల్యూఏ కార్యవర్గం



**గాజువాక, సెప్టెంబర్14, ప్రభాతవార్త**

జర్నలిష్టులు నిబద్దతతో ఉంటూ ప్రభుత ఆవనికి ప్రజలకూ మధ్య వారధులుగా మెల గాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాధ్ పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలిచి ప్రజల తరుపున న్యాయబద్ధంగా నిలవాలని ఆశించారు. స్మార్ట్‌సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బుధవారం ఉదయం మంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బంగారు అశోక్‌కుమార్ అసోసియేషన్ పేరిట సభ్యులకు అందించిన సంక్షేమం గురించి వివరించారు. 2016వ సంవత్సరం నుండి నేటి వరకు జర్నలిష్టుల సంక్షేమమే ధ్యేయంగా అనేక కార్యక్రమాలను అశోక్‌కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గ్రేటర్ విశాఖ పరిధిలోని అసోసియేషన్‌ను భీమిలి నుండి గాజువాక వరకు విస్తరింపజేసి 3వందల మంది సభ్యులను కలిగిన శక్తివంతమైన జర్నలిష్టు యూనియన్‌గా తెలియజేశారు. ఈ సందర్భంగా అమర్‌నాధ్ మాట్లాడుతూ జర్నలిష్టులకు ప్రభుత్వం ఎల్లవేళ్లలా అండగా ఉంటుందని అన్నారు. జర్నలిష్టుల సాధకబాధలలో భాగస్వామ్యం అవుతూ అండగా నిలుస్తున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలను కొనియాడారు. అనంతరం అధ్యక్షులు జర్నలిష్టులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను మంత్రి అమర్‌నాధ్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కాళ్ళ సూర్యప్రకాశ్(కిరణ్), ట్రెజరర్ నీలాపు అశోక్‌రెడ్డి, ముఖ్య సలహాదారులు కర్రి సత్యనారాయణ(సత్య), సహాయ కార్యదర్శి కొండ్రి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## దువ్వాడ, కూర్మన్నపాలెంలో కొత్త రకం దందా

### పోలీసులు మా వాళ్ళు అంటూ ప్రచారం

**గాజువాక, సెప్టెంబర్14, ప్రభాతవార్త**

దువ్వాడ, కూర్మన్నపాలెం, వడ్లపూడి ప్రాంతాల్లో కొత్త రకం దందాకి పలువురు తెరలేపారు. వివరాల్లోకి వెళ్లే ఇసుక దగ్గర నుండి ఇంటి నిర్మాణం వరుకు ప్రతీ దగ్గర బ్లాక్మెయిల్‌కి పాల్పడుతూ దందాలుకి పాల్పడుతున్నారు పలువురు. గతంలో టోల్‌గేటు సమీపంలో టీ వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తి దగ్గర పోలీస్ అంటూ బిదిరించాడు ఒక వ్యఇక్త. దీనితో సమాచారం అందుకున్న దువ్వాడ పోలీసులు వెంటనే సదరు వ్యక్తికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపేశారు. అక్కడతో మొదలయిన తన దందా ఇసుక లారీలు పై పడ్డాడు. ఇసుక లారీ వస్తే ఆపి ఎక్కడికి వెళ్తున్నావ్ అడ్రెస్స్ తప్పు ఉంది పోలీస్‌స్టేషన్‌కి లారీ తీసుకొని వెళ్దాం అంటూ బెదిరిస్తారు. వెంటనే లారీ డ్రైవర్ ఎంతో కొంత డబ్బులు ఇచ్చి వెళ్లిపోతున్నారు. ఇలా వందల సంఖ్యలో జరిగిన ఎవరు ఫిర్యాదు చెయ్యకపోవడంలో పోలీసులు కూడా మౌనంగా ఉండిపోయారు. ఇదే అదునుగా భావించి ఇంటి నిర్మాణాలు వద్దకి వెళ్ళటం ప్లాన్ నెంబర్ బయలపెట్టలేదు జీవీఎంసీ నుండి వచ్చాం అంటూ బెదిరించిన సంఘటనలు పలు చోటు చేసుకున్నాయి. అయితే వడ్లపూడి గవరవీధికి చెందిన ఒక వ్యఇక్త వీరి పైగతంలో ఫిర్యాదు కూడా చెయ్యడం జరిగింది. బెదిరింపులకి బయపడి వెంటనే కేసు వెనక్కి తీసుకున్నారు. ఇంటతితో ఇంకా రెచ్చిపోయిన వీళ్ళు భూ ఆక్రమణలు సైతం వెనుకాడటం లేదు. ఇటీవలే ఒక పోలీస్ ఉన్నతాధికారి తన వెనుక ఉన్నారంటూ సంధ్యనగర్‌లో ఆక్రమణ చెయ్యటంతో రెవెన్యూ అధికారులు రెండు సార్లు సదరు షెడ్ పై చర్యలు తీసుకున్నారు. వీరి దందాకి అడ్డు వస్తే వారి పై దాడి చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. కూర్మన్నపాలెంకి చెందిన ఒక యువకుడుని రావులచెరువు వద్దకి పిలిపించి దాడికి పాల్పడటంతో కేసు కూడా నమోదు చేశారు. ఇలా వీరి దందాకి అడ్డులేకుండా పోతుంది. వీరికి పోలీసులు మద్దతు కూడా ఉంది అని ప్రచారం చేసుకుంటూ దందాలు చెయ్యడంతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇది అంతా దువ్వాడ పోలీసులకి తెలిసే జరుగుతుంది అని బహిరంగ విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఇకనైనా పోలీసులు వీరి పై దృష్టి సారిస్తారో లేక ఏదయిన నేరం జరిగే వరుకు వేచి ఉంటారో వేచి చూడాలని స్దానికులు ఎదురుచూస్తున్నారు.దువ్వాడ సీఐని వివరణః సదరు వ్యక్తులు పై దువ్వాడ సీఐని వివరణ కోరగా అటువంటి కేసులు తమ వరుకూ రాలేదని బాధితులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్‌కు కూడా రావల్సిన పని లేదని తన వాట్సప్ నెంబర్‌కు(9440796053) మెసేజ్ పెట్టిన తాము చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇలోగా తాము కూడా దందాలకు పాల్పడుతున్న వ్యక్తుల పై నిఘా పెడతామని చెప్పారు.

## ఎవిఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన

### ప్రారంభించిన కెఎన్ఆర్



**గాజువాక, సెప్టెంబర్14, ప్రభాతవార్త.**

గాజువాక బీసీ రోడ్డు నెహ్రూనగర్‌లో ఎవిఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ నరేంద్ర ఆధ్వర్యంలో 7వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు హాజరయి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ వినాయక చవితి మహోత్సవాల్లో భాగంగా ఎవిఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, పేదలకు చీరలు పంపిణీ, భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## భెల్ జీఎంను కలిసిన ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్



**గాజువాక, సెప్టెంబర్14, ప్రభాతవార్త.**

భెల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు అధ్యక్షతన కొత్తగా వచ్చిన జీఎం ఇంచార్జి ఎస్.జితేంద్రరెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌పీవీపీ అభివృద్ధికి అందరూ కష్టపడి పనిచెయ్యాలని మంచి వర్క్ ఆర్డర్లు ఉన్న తరుణంలో లాభాలు వచ్చే విధంగా ప్రతి ఉద్యోగి పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయనకు ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ గుర్తింపు సంఘ ప్రధానకార్యదర్శి కొల్లి దేముడు శాలువా కప్పిపూలమాల వేశారు. కార్యక్రమంలో అధికారులు సుజన, మిశ్రా, కార్మిక నాయకులు బి.రాజన్‌కుమార్, పి.విశ్వేశ్వరరావు, సుధాకర్‌బాబు, సీహెచ్ మురళీశ్వరరావు, పి.సురేష్, కె.శివశంకర్‌రావు, సంతోష్, నర్సింగరావు, ఆనందరావు, జయప్రకాశ్, దవీదు, ఎంఎస్‌వీ ప్రసాద్, సాయిబాబా, ప్రశాంత్‌కుమార్, పెద్ద ఎత్తున ఎస్సీ, ఎస్టీ కార్మికులు పాల్గొని ఘనస్వాగతం పలికారు.

## శిశువుకు అంత్యక్రియలు చేసిన పీవీ సురేష్



**గాజువాక, సెప్టెంబర్14, ప్రభాతవార్త.**

ఈనెల 11వ తారీఖు ఆదివారం నాడు గుర్తు తెలియని వ్యక్తులు ఒక ఆడ శిశువును చాపల మార్కెట్ గడ్డ వద్ద పడేయడం జరిగింది. స్దానికులు శిశువును గుర్తించి కార్పొరేటర్ పీవీ సురేష్‌కు అలాగే మల్కాపురం పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. వెంటనే ఘటనా స్దలానికి చేరుకున్న పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం, పోలీసులు సహకారంతో ఆ శిశువును గెడ్డలోంచి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగింది. అనంతరం బుధవారం ఆ శిశువుకు పోలీసుల సమక్షంలో కార్పొరేటర్ పీవీ సురేష్ అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.

## పాఠశాలలు తనిఖీ చేసిన ఉప విద్యాశాఖాధికారి

### - విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం



**పరవాడ, సెప్టెంబర్14, ప్రభాతవార్త**

పాఠశాలల్లో మౌళిక వసతులు, విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం తీరును పరిశీలించడానికి అకస్మిఖ తనిఖీలు చేపట్టినట్లు అనకాపల్లి జిల్లా ఉప విద్యాశాఖాధికారి జి లక్షణరావు అన్నారు. బుధవారం మండలంలోగల వాడచీపురుపల్లి, మెట్టపాలెం ఉన్నత పాఠశాలలను ఉప విద్యాశాఖాధికారి జి లక్షణరావు , ఎంఇఓ సునీతతో కలసి అకస్మిఖ తనిఖీలు చేసారు. ఉప విద్యాశాఖాధికారిగా భాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సారిగా మండల పర్యటనకు వచ్చారు. వాడచీపురుపల్లి ఉన్నత పాఠశాల్లో విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేసారు. అంతకు ముందు మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించి భోజనంమంచిగా తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల్లో పారిశుద్యం నిర్వాహణాతీరును కూడా పరిశీలించారు. అనంతరం పాఠశాల్లో ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై వారివారి సబ్జెట్‌ల గురించి చర్చించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సునీత, ఎన్‌విఆర్ మూర్తి, వాడచీపురుపల్లి ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఖాగేశ్వరరావు, అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలలో హిందీ దివస్



**చోడవరం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో హిందీ దివస్ సందర్భంగా హిందీ భాసా కార్యక్రమాలు హెచ్ఎం రవికళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజేంద్రకుమార్ మహాత్మాగాంధీ, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులంతా వివిధ రకాల చిత్రాలను ప్రదర్శించారు. హిందీ దివస్ సందర్భంగా హిందీ యొక్క ప్రాముఖ్యతను పదో తరగతి విద్యార్థిని షేక్ గుల్షన్ తెలియసింది. ఈ సందర్భంగా పలు రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రవికళతోపాటు బాలదుర్గ పాల్గొన్నారు

# ఎవరెన్ని కుట్రలు చేసినా విశాఖకు పరిపాలన రాజధాని వచ్చి తీరుతుంది

## విశాఖపట్టణమే పరిపాలనా రాజధాని : టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి వెల్లడి





అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

విశాఖపట్టణమే పరిపాలనా రాజధాని అని ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయకర్త, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి వె ల్లడించారు. విశాఖకు రాజధాని రాకుండా అడ్డుకోవడానికి చంద్రబాబు కుట్ర, ఎవరెన్ని కుట్రలు చేసినా విశాఖకు పరిపాలన రాజధాని వచ్చి తీరుతుందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విశాఖను పరిపాలన రాజధానికి చంద్రబాబు జీర్ణించుకోలేక పోతున్నారని, రాష్ట్రం బాగుపడడం, విశాఖ ఉత్తరాంధ్ర ప్రాంతానికి మంచి చేయడంపై పచ్చ మీడియా అవాస్తవలు ప్రచారం చేస్తోంది. చంద్రబాబు తన బినామీల కోసం అమరావతి పాదయాత్ర పేరుతో మరో నాటకానికి తెర లేపరని అన్నారు. విశాఖ అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వం ఉద్దేశ్యం వైస్సార్‌సీపీ ప్రభుత్వం పేదల సంక్షేమం నమ్మిలిత అభివృద్ధి దిశగా పనిచేస్తుంది.

# చినవాల్తేర్ శ్రీకనకమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్, సభ్యులు ప్రమాణ స్వీకారం

అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



అంగరంగ వైభవంగా జరిగిన చినవాల్తేరులోని శ్రీ కనకమహాలక్ష్మి (దుర్గా) దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ సభ్యుల ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, శ్రీనివాస్, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, వైసీపీ సీనియర్ నాయకులు మొల్లి అప్పారావు, ఆలయ కార్య నిర్వ హాణాధికారి, ఆలయ కార్యనిర్వహాధాకారి పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని నూతన బోర్డు చైర్మన్ సభ్యులకు తెలిపారు. అమ్మవారి సేవ చేసే అవకాశం కలిగినందుకు బోర్డు సభ్యులు సత్ప్రవర్తనతో భక్తి శ్రద్ధలతో ఆలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. దేవాలయ ప్రమారీగోడ, ఆలయ ఆవరణలో పలు పనులు త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రవికుమార్ బోర్డు చైర్మన్ కొయ్య గంగాదేవి కాశీ విశ్వేశ్వరరావు, సభ్యులు విజయ్, రాజు, చంద్రకళ, ప్రభుతో పాటు వైసీపీ పెద్దలు పల్లా దుర్గారావు, చంద్రమౌళి, నరేష్, బ్యాంక్ శ్రీను, రవి, శ్రీధర్, పొన్న స్వామి, శ్రీకాంత్ పలువురు నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్రీయ హిందీ భాష దినోత్సవ వేడుకలు



ప్రభాతవార్త, విశాఖపట్నం

రాష్ట్రీయ హిందీభాష దినోత్సవ వేడుకలు బుచ్చిరాజుపాలెం 67వ వార్డులోని డిఏవి పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జెవిఎం గాయత్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాష ప్రపంచ దేశాల్లో ఎంతటి ప్రాధాన్యతను సంతరించుకుందో హిందీభాష భారతదేశంలో అంతటి ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా హిందీ భాష గొప్పతనాన్ని కొనియాడారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ భాషా దినోత్సవ వేడుకలు

అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



హిందీ భాషా దినోత్సవ వేడుకలు డా.వి.ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఐ.విజయబాబు అధ్యక్షతన హిందీ విభాగాధిపతి డా.ఎస్ సూర్యావతి నిర్వహణలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఆంధ్ర విశ్వవిద్యాలయం హిందీ విభాగాధిపతి డా.జెబజేర్ షేక్ విచ్చేశారు. ఆమె హిందీ భాష గొప్పతనాన్ని వివరిస్తూ రాజభాషగా హిందీ భాషను ఎంపిక చేయుటకు గల కారణాలను హిందీ భాషను ఎంపిక చేయుటకు గల కారణాలను హిందీ భాషా దినోత్సవం చేసుకొనుటకు గల కారణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. సిహెచ్ లలిత, అకడమిక్ కోఆర్డినేటర్ డా.పి లత, సంస్కృతిక విభాగాధిపతి డా. పోలా ఉమామహేశ్వరరావు, తెలుగు విభాగాధిపతి డా.ఆర్ కుసుమకుమారి, ఆంగ్ల అధ్యాపకులు డా డి.ప్రవీణ తదితర అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రక్తహీనతపై అవగాహన కార్యక్రమం



అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్, హెల్త్ క్లబ్ ఇన్నర్‌వీల్ క్లబ్ ల సంయుక్తంగా హెల్త్ అవేర్నెస్ పై నిర్వహిస్తున్న వర్క్‌షాప్ లో భాగంగా రక్తహీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్, అదనపు రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ శోభారాణి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ ప్రొఫెసర్ (గైనకాలజిస్ట్) ఆంధ్రా మెడికల్ కాలేజ్, డా.బి కృష్ణవ్వ, రక్తహీనతకు కారణాలను, నివారణోపాయాలను తెలియజేస్తు విద్యార్థినుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.వహీద పుష్పలత ఎన్ అనురాధ, ఎన్ వి పద్మకుమారి, సిహెచ్ తేజస్వి, ఏజీఓ డా.కె సుధ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డి అరుణకుమారి, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు అశోకకుమారి, సత్యశ్రీ, రాజకుమారి, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అడవివరం గ్రంథాలయంలో ఘనంగా ఆంధ్రా తిలక్ గాడిచర్ల జయంతి వేడుకలు

సింహాచలం, ప్రభాతవార్త



98వ వార్డు స్థానిక గ్రంథాలయంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత గాడిచర్ల చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. రీడర్స్ క్లబ్ అధ్యక్షుడు బి.బి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రాతిలక్‌గా పేర్కొంది. గ్రంథాలయ ఉద్యమాన్ని ముందుకు నడిపించి వయోజన విద్యకు పాటుపడిన మహోన్నత వ్యక్తి గాడిచర్ల హరిసర్వోత్తమరావు అని అడవివరం శాఖ గ్రంథాలయం రీడర్స్ క్లబ్ అధ్యక్షుడు బి.బి.రాజేంద్రప్రసాద్ అన్నారు. గ్రంథాలయోద్యమం నాయకుడు లైబ్రేరియన్ ఎన్.వి. నరసింహం గాడిచర్ల జీవిత చరిత్రను, వయోజన విద్య వ్యాప్తికి కృషి చేసి తొలి తెలుగు పత్రిక సంపాదకుడిగా మంచి ఖ్యాతి గడించారన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎల్లమ్మ పాఠకులు సురేష్, మధు, కిరణ్, రవి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండకర్ల అందలాపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

## యలమంచిలి శాసనసభ్యులు కన్నబాబు

యలమంచిలి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండల కొండకర్ల సచివాలయం కొండకర్ల అందలాపల్లి గ్రామంలో బుధవారం ఉదయం యలమంచిని శాసన సభ్యులు యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికీ తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకు అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వాలంటీర్లకు సచివాలయ సిబ్బందికి ఏర్పాటు చేసిన సమావేశంలో వాలంటీర్ల పనితీరును అభినందిస్తూ ఎమ్మెల్యే సొంత నిధులతో కొనుగోలు చేసిన వాటర్ ప్రూఫ్ బ్యాగ్స్‌ను యువ నాయకుడు తేజ చేతుల మీదుగా వాలంటీర్లకు చిరు కానుకగా అందించారు. కొండకర్ల గ్రామంలో ఎటువంటి ఆధారంలేఇ ఇద్దరు వయోవృద్ధులకు తేజ సొంత నిధులతో చేరో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు యలమంచిలి నియోజకవర్గం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# డా.స్వాతికి గీతం అధ్యక్షుని అభినందన



రుషికొండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

దురంతో రైలు ప్రయాణంలో మంగళవారం చాకచక్యంగా వ్యవహరించిన గర్భిణీని ప్రసవ సమయంలో రక్షించిన గీతం వైద్య విద్యార్థిని డాక్టర్ స్వాతిరెడ్డిని గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ బుధవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వాతిరెడ్డి స్పందిస్తూ రైలు ప్రయాణంలో అనుకోకుండా జరిగిన ఈ ఘటన వైద్య విద్యను అభ్యసించినందుకు తాను ఆ సమయంలో ఎంతో గర్వపడ్డానని దీనికి తనకు వైద్య విద్యను బోధించిన గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ మెడికల్ సైనె స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్య కళాశాల రుణపడి ఉంటానని తెలిపారు. గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ వైద్య విద్యార్థిని చూపిన చొరవ ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని, వైద్యసహాయం అందించే సమయంలో ఒకరి ప్రాణం కాపాడడం నిజమైన వృత్తి ధర్మం అని పేర్కొన్నారు. జిమ్‌సర్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.గీతాంజలి పాల్గొని విద్యార్థినిని అభినందించారు.

# శ్రీలక్ష్మీగణపతి సన్నిధిలో అన్నప్రసాద వితరణ

అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



శ్రీ లక్ష్మీగణపతి సన్నిధిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రైల్వే న్యూకాలనీ శ్రీ లక్ష్మీగణేష్ ఆలయంలో వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆలయ అర్చకులు డి కావీ విశ్వనాధశర్మ, అభిషేకాలు హోమాలు ప్రత్యేక పూజలు అర్చనలు ఘనంగా నిర్వహించారు. ఐదువేల మందికి పైగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస దంపతుల ఆలయకమిటీ సభ్యులు, ఎం మహేష్, ఎం విజయకుమార్, జి శ్రీనివాసరావు, బాలకృష్ణ పరిసర ప్రాంతవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూదందాలకు కేరాఫ్ అడ్రాస్ టీడీపీనే!

## జీవీఎంసీ వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు

విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

భూదందాలకు కేరాఫ్ అడ్రాస్ టీడీపీనేనని జీవీఎంసీ వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆరోపించారు. గత ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలు కూడా భూదందాలో భాగస్వామ్యమయ్యారనే అంశాన్ని మరిచిపోయారా? అని ప్రశ్నించారు. బుధవారం సాయంత్రం జీవీఎంసీలోని ఫ్లోర్ లీడర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతిలో జరిగిన భూదందాలో టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీల పాత్ర లేదా అని ప్రశ్నించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి.. ఎక్కడ అవకతవకలు జరిగినా.. సహించరని... పారదర్శకంగా పాలన అందించడమే ఆయన లక్ష్యమని ఆయన వివరించారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యేల ప్రోద్బలంతో ఎక్కడికక్కడ బడ్డీలను ఏర్పాటు చేస్తూ.. అద్దెల రూపంలో నెల వారీ వసూళ్ళను చేపట్టిన అంశాన్ని మరిచిపోయారా? అని ప్రశ్నించారు. భూదందాలో భాగస్వామ్యమైన ఏ ఒక్కర్నీ కూడా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వదలే పరిస్థితి వుండదని ఆయన స్పష్టంచేశారు.

### ఉత్తరాంధ్రకు అన్యాయంచేస్తే ఒప్పుకోము

ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి జగన్మోహన్‌రెడ్డి కంకణం కట్టుకున్నారని బాణాల శ్రీనివాసరావు వివరించారు. పరిపాలన రాజధానిగా ప్రకటించిన నేపథ్యంలో... ఈ ప్రాంతమంతా సర్వతోముఖావృద్ధి చెందుతుందన్నారు. పరిపాలన రాజధానిగా విశాఖ వుండి తీరాల్సిందేనని పేర్కొన్నారు. అమరావతే రాజధాని కావాలంటూ రైతులు ముసుగులో కొందరుచేస్తున్న పాదయాత్రలను అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఆ పాదయాత్రలో రైతులు ఎవ్వరూ లేరని ఆయన వివరించారు.

# 'కొల్లి' ఆధ్వర్యంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



విశాఖపట్నం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

పేద ఆడపిల్ల కుటుంబాలకు బాసటగా ఉండేందుకు 'వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా'ను సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్, 39వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ కొల్లి సింహాచలం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 39వ వార్డు పరిధి లక్ష్మీటాకీస్ జంక్షన్‌లో వున్న స్వర్గీయ వైఎస్సార్ విగ్రహం ఎదుట సీఎం జగన్ చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున కొబ్బరికాయలు కొట్టారు. జే జగన్..జై జై జగన్ అంటూ మహిళలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొల్లి సింహాచలం మాట్లాడుతూ, కళ్యాణమస్తు, షాదీతోఫాల కింద గత ప్రభుత్వం ప్రకటించిన దానికంటే అధికంగా ప్రకటించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. వైఎస్సార్ కళ్యాణమస్తు కింద ఎస్సీలకు రూ. ఒక లక్ష, ఎస్సీల కులాంతర వివాహాలకు రూ.1.2 లక్షలు, ఎస్టీలకు రూ.1 లక్ష, ఎస్టీల కులాంతర వివాహాలకు రూ.1.2 లక్షలు, బీసీలకు రూ.50 వేలు, బీసీల కులాంతర వివాహాలకు రూ.75 వేలు, భవన నిర్మాణ కార్మికులకు రూ.40 వేలు చొప్పున అందజేసేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటిచారని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తిత్తి కృష్ణ, రమణమ్మ, ఇబ్రహీం, బంగారి, మైలపల్లి ఆదినారాయణ, అనిల్, గనగళ్ళ రాజేష్, ఆదిలక్ష్మి, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డెలివరీ స్టేషన్ ప్రారంభం

అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ లో డెలివరీ సర్వీస్ పార్టనర్‌తో కలిసి భారతదేశంలో అతిపెద్ద మహిళా డెలివరీ స్టేసన్‌ను అమెజాన్ రాజమండ్రిలో ప్రారంభించింది ఈసందర్భంగా అమెజాన్ లాజిస్టిక్స్ ఇండియా డైరెక్టర్ డా.కరుణ శంకర్ పాండే మాట్లాడుతూ రాజమండ్రి లో కొత్తగా ప్రారంభించిన ఈ కేంద్రం దేశంలో అమెజాన్ కి 7వ భాగస్వామి డెలివరీ స్టేషన్ కాగా ఇది దీన్ని కేవలం మహిళలే నిర్వహిస్తున్నారన్నారు. అమెజాన్ డెలివరీ సర్వీస్ పార్టనర్స్ ద్వారా మహిళలు నిర్వహిస్తోన్న ఇతర కేంద్రాలు తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కేరళ మిజోరాం లలో ఉన్నాయని చెప్పారు. మహిళలకి సాధికారత కల్పించాలనే తన నిబద్ధతకు కట్టుబడి అమెజాన్ ఇండియా నేడు భారతదేశంలో తన అతి పెద్ద మహిళా డెలివరీ స్టేషన్ ను ప్రారంభించినట్లు చెప్పారు.

# 31వ రోజుకు చేరిన గడప గడపకు మన ప్రభుత్వం

## పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్

అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త



59, 60 వార్డుల్లో బుధవారం కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్, పివి సురేష్ ఆధ్వర్యంలో శ్రీహరిపురం సచివాలయం పరిధిలో పాత చెక్ పోస్ట్ గ్రామంలో 3వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 400 గడపలను సందర్శించారు. ముందుగా డ్వాక్రా అక్కచెల్లెమ్మలతో సమావేశమై జగనన్న ప్రభుత్వం మహిళలకు ఆసరా, చేయూత, జగనన్న తోడు, సున్నా వడ్డీ, అమ్మ ఒడి ఇండ్లు పట్టాలు మొదలగు నవరత్న పథకాలు ద్వారా మహిళలకు ఆర్థిక అభివృద్ధికి ఏ విధంగా ప్రోత్సహించారో వివరించి భవిష్యత్‌లో జగనన్న ప్రభుత్వంను ఆశీర్వదించాలని కోరడం జరిగింది. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోన్నారు. ప్రతి గడపలో హారతలు పడుతూ పూలవానతో స్వాగతం పలికిన ప్రజలు, దుష్టచతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్న అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. శ్రీహరిపురంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం 3వ రోజు కార్యక్రమానికి జనం పెద్దఎత్తున హాజరై బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంట సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కి హారతుల పట్టి తమ ఆనందాన్ని వ్యక్తపరిచిన అక్కచెల్లెమ్మలు ఈ సందర్భంగా జగనన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అలాగేప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అర్హత ఉండి పథకాలు అందరి లబ్ధిదారులకు వెంటనే ఆ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 59, 60 వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్, పి.వి.సురేష్ ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదిండి బద్రీనాథ్ వార్డు ఇంచార్జి రేవల్లు సత్య నారాయణ, 90వ వార్డు నాయకులు నమ్మి శ్రీను, ఎం పెంటారావు, ఏదూరి సత్యనారా యణ, నిమ్మల లక్ష్మి, లోపంటి రమణ, దేవర రమేష్, వేముల రాము, పొట్టి మూర్తి, రాజు పెద్దఎత్తున వార్డు నాయకులు కార్యకర్తలు యువత, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.





# గీతం సైన్స్ కోర్సులపై అవగాహన

రుషికొండ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో నూతనంగా ప్రవేశాలు పొందిన విద్యార్థులు బుధవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.శరత్‌చంద్రబాబు మాట్లాడుతూ సైన్స్ కోర్సులకు దేశంలో డిమాండ్ పెరుగుతోందని ముఖ్యంగా శాస్త్ర సాంకేతిక రంగంలో జరుగుతున్న పురోభివృద్ధి దీనికి కారణం అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న డిగ్రీ పిజి కోర్సులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించామన్నారు. ప్రతిష్టాత్మక సంస్థల సహకారంతో పలు రీసెర్చి ప్రాజెక్టులును నిర్వహిస్తున్నామన్నారు. రసాయన శాస్త్ర విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎన్ వి ఎస్ వేణుగోపాల్ మాట్లాడుతూ దాదాపు 33మంది ఫ్యాకల్టీ సభ్యులతో రసాయన శాస్త్ర విభాగం భోదన, పరిశోధనలో ఉన్నత ప్రమాణాలతో కొనసాగుతోందని తెలిపారు. రసాయన శాస్త్ర విభాగం పలు ఔషధ పరిశ్రమలతో కలిసి ప్రత్యేక కోర్సులను నిర్వహిస్తోందని వెల్లడించారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, లారెన్‌ల్యాబ్, ఫైజర్ సోలార ఫార్మా వంటి పరిశ్రమల రసాయనశాస్త్ర విభాగం ద్వారా ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నాయని తెలిపారు. బయోటెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ బి వీరేంద్రకుమార్ మాట్లాడుతూ తమ విభాగం ద్వారా మెడికల్ బయోటెక్నాలజీ ఇండస్ట్రియల్, ప్లాంట్, యానిమల్ బయోటెక్నాలజీలతో పాటు కేన్సర్ బయోలజీ, ఇమ్యునాలజీ, కెమికల్ బయోలజీ తదితర అంశాలపై పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా బిఎస్సీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ కోర్సులను నిర్వహిస్తున్నామని తెలిపారు. మైక్రోబయాలజీ మరియు ఫుడ్‌సైన్స్ టెక్నాలజీ విభాగం అధిపతి డాక్టర్ కె విశ్వనాథచైతన్య మాట్లాడుతూ మైక్రోబయోలజిస్ట్‌లకు ఔషధ, వైద్య వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. తమ విభాగం ద్వారా యుజిసి, డిఎస్‌టి వంటి కేంద్ర పరిశోధన సంస్థల ప్రాజెక్టులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సందేహాలకు సమాధానాలిచ్చారు.

# తరతరాల మన్నికకు ఇంటర్ లాకింగ్ బ్రిక్స్

అల్లిపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త





నిర్మాణాలకు అధునాతన టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది ప్రస్తుతం అతి తక్కువ ఖర్చుతో ఇల్లు ప్రహారీ లేదా షెడ్డు, ఇతర నిర్మణాలకు ఇంటర్ లాకింగ్ బ్రిక్స్ అందుబాటులోకి వచ్చాయి. వీటిని ఉపమోగించడం వలన మనం కట్టే ఎటువంటి కట్టడమైనా అత్యంత పటిష్టవంతంగా ఉంటుంది. అంతేకాకుండా సాధారణ ఇటుక, సిమెంట్, ఇసుకతో నిర్మించే ఖర్చులో కనీసం నలభైశాతం ఖర్చును ఆదా చేసుకోవడమే కాకుండా అత్యంత పటిష్టవంతంగా కట్టడం పూర్తి చేయవచ్చు ప్రస్తుతం ఇటువంటి ఇంటర్ లాకింగ్ బ్రిక్స్‌ను విశాఖ జిల్లా వాసులకు అందిస్తోంది. సబ్బవరం మండలంలో ఏర్పాటైన జిఆర్ఎల్ ఇండస్ట్రీస్, నాలుగు అంగుళాల మందం కల మేల్, ఫిమేల్ బ్రిక్స్‌తో కట్టే కట్టడాన్ని లాక్ చేస్తారు. దీంతో కనీసం వంద టన్నుల హైడ్రాలిక్స్‌తో కంప్రెస్ చేసి తయారు చేస్తారు. ప్లాస్టింగ్స్ కూడా అవసరం లేదని డైరెక్టర్ గా గోడలకు పుట్టీ పెట్టుకోవచ్చునని కూడా జిఆర్ ఎల్ ఇండస్ట్రీస్ అధినేత ఈ ఇంటర్ లాక ఇటుక తయారుకు క్వాలిఫైడ్ మెటీరియల్‌ను వాడడం జరుగుతుంది. తేలిక మన్నిక, భరోసా కలగలపినవే ఈ ఇంటర్ లాకింగ్ బ్రిక్స్ బేస్‌మెంట్ వరకూ మాత్రమే సిమ్మెంట్, ఇసుక ఉపయోగిస్తారు. ఇక గోడలకు మాత్రం ఈ ఇంటర్ లాకింగ్ బ్రిక్స్ వాడకం ద్వారా ఖర్చున ఆదా చేసుకోవడంతో పాటు కట్టడం కూడా అతి సులువుగా పూర్తి చేయవచ్చు, అన్ని వర్గాల వారికి ఇవి ఎంతో ఉపయోగపడేవి, వారం రోజుట్లో కట్టే కట్టడాన్ని రెండ్రోజుల్లో పూర్తి చేసుకోవచ్చు ఆఖరికి కూళీ ఖర్చు కూడా చాలా వరకూ తగ్గుతుంది ఒక్కొక్క బ్రిక్ నలభై టన్నుల వరకూ బరువు తట్టుకోగలవని జిఆర్ఎల్ అధినేత జివి సాగర్ తెలియజేశారు. ఈ ఇంటర్ లాకింగ్ బ్రిక్స్ ద్వారా కట్టే కట్టడం పగుళ్లు కూడా రావంటే అశ్యర్యమే అంతటి గట్టి తనం కలిగిన ఈ బ్రిక్స్ వాడకంపై ప్రజల్లో ఇప్పుడిప్పుడే, చైతన్యం వస్తోంది ఎటువంటి అగ్ని ప్రమాదాలను కూడా ఈ బ్రిక్ స తట్టు కోగలవు పూర్తి సురక్షితం కలిగిన ఈ బ్రిక్స్ వాడకం ద్వారా మనం కట్టే కట్టడం తరతరాలుగా ఉండేందుకు దోహదపడ్తున్నాయంటే ఆశ్చర్యం కలిగించక మానదు, ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఎక్కడికైనా తాము తయారు చేసే ఈ ఇంటర లాకింగ్ బ్రిక్స్ కావాలనుకునే వారికి అందించగలమని బల్క్ అర్డర్స్ కూడా సకాలంలో అందించగలమని జిఆర్ఎల్ ఇండస్ట్రీస్ అధినేత జివి సాగర్ వెల్లడించారు.

# నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

అగనంపూడి, సెప్టెంబర్14, ప్రభాతవార్త



సర్వ హిత చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు క్యూఏటిడి విభాగం ఉక్కు ఉద్యోగి దంపతులు స్వాతి, సిహెచ్ గణపతిలు తెలిపారు. బుధవారం అగనంపూడి పెదమడకలో 2 నిరుపేద కుటుంభాలకు నెలకు సరిపడా నిత్యవసర సరుఖులు సర్వ హిత చారిటబుల్ ట్రస్టు ద్వారా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఛైర్‌మేన్ గంధోలి నర్సింగరావు, సత్యసాయి భజన మండలి ప్రతినిధులు విందుల పైడినాయుడు, శ్రీనివాస్, రామారావు, వరహాలు, మరియు ట్రస్టు ప్రధాన సలహా దారు పట్టా రామఅప్పారావు, ప్రధాన కార్యదర్శి యస్ గోవిందరావు, ట్రస్టు ప్రతినిధులు కె హనుమంతురావు, మరా మారామస్తాన్‌రెడ్డి, పొన్నగంటి కొండలరావు, నరసింగరావు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దండపురంలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు



నక్కపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు డి భవానీ ఆధ్వర్యంలో బుధవారం హిందీదివస్ కార్యక్రమాలు ఆనందోత్సవాల మధ్య వైభవంగా జరిగాయి. ఈ సంధర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు పలు వేషధారణిలలో చూపరులను అబ్బురపరిచారు. విధ్యార్థిని శిరీష తన నటనాచాతుర్యంతో హిందీభాషగురించి అద్భుతమైన అభినయంతో ప్రేక్షకులను ఇట్టేఆకట్టుకుంది. హిందీఉపాధ్యాయుని మారుతీబాయిచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సీఎన్‌జి ఆటోలతో లాభం

**మాధవధార, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

సీఎన్‌జి ఆటోలు పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడతాయని తెలియజేయడమైందని బుధవారం డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కార్యాలయంలో సీఎన్‌జి గ్యాస్ కలిగిన ఆటోలతో కలిగే ఉపయోగాలను తెలుపుటకు డ్రైవర్స్, ఆటో యూనియన్ యజమానులకు వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిష నర్ జిసి రాజరత్నం తెలిపారు. ఈ సందర్భంగా సీఎన్‌జి ఆటోలు, డీజిల్ ఆటోలు కంటే రూ.20,000 నుండి రూ.30,000 వరకు తక్కువ ధరకు లభిస్తున్నాయని సీఎన్‌జి గ్యాస్ ధర, డీజిల్ ధర కంటే రూ.10 వ్యత్యాసం ఉండుట వలన సం.కి సుమారు రూ.90,000 ఆదా అవు తుందని తెలిపారు. సీఎన్‌జి ప్రతినిధి జగదీష్ మాట్లాడుతూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇప్పటికే 11 ప్రాంతాలలో సీఎన్‌జి కేంద్రాలు ఉన్నాయని, నవంబర్‌లోగా మరో 6 ప్రాంతాలలో సీఎన్‌జి కేంద్రాలు ఏర్పాటు చేయబడునని తెలిపారు. మార్చి 2023 నాటికీ పైప్ లైన్ ద్వారా కాకినాడ నుండి విశాఖపట్నంకి సీఎన్‌జి సరఫరా నిరాటంకంగా జరుగుతుందని తెలియజేశారు. మహీం ద్రా, పాజియో ఆటో ప్రతినిధులు, సీఎన్‌జి ఆటోల విశిష్టతలు గురించి తెలియజేశారు. యూని యన్ ప్రతినిధుల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు.

## ఘనంగా హిందీ దివస్



**భీమునిపట్నం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్రీనివాస రావు మాట్లాడుతూ హిందీ జాతీయ భాషకు ఒక ప్రత్యేకత ఉందని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ దివస్‌ను జరుపుకుంటామని 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన హిందీ భాషను అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించిందని అప్పటినుండి ఈ తేదీన హిందీ దివస్ జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయులు టి.ఎస్.వి. ప్రసాదరావు మాట్లాడుతూ శుద్ధ హిందీ భాషను రేడియోల్లో, టీవీ వార్తల్లో వినవచ్చని ప్రస్తుతం చలామణిలో ఉన్న హిందీ భాష చాలావరకు సులభతరం చేయబడిందని తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ హిందీ భాషనే ఉపయోగించేవారని దీనిని లాంగ్వేజ్ ఆఫ్ యూనిటీ అని పిలిచేవారని హిందీ నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భాషా సమస్య లేకుండా జీవించవచ్చని తెలిపారు. పాఠశాలలో హిందీ దివస్‌ను పురస్కరించుకొని హిందీలో వ్యాసరచన, వక్తృతవం, క్విజ్ టి.ఎల్.ఎం. చార్ట్స్ తయారు చేయటం, రైమ్స్, పాటల పోటీలు, డాన్స్ పోటీలు, అదేవిధంగా దోహాల మధ్య పోటీ, నీట్ హ్యాండ్ రైటింగ్, పదాలు ఎక్కువగా చెప్పడం, కన్వర్జేషన్, వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చ్చార్జి ఉపాధ్యాయులు టి.ఏ. సత్యనారాయణ, అప్పలనాయుడు, శేఖర్, శ్రీనివాసరావు, కిషోర్, ప్రభావతి, విజయ్ కుమారి, సునీత, కామేశ్వరి, పిఎస్ఎస్ లక్ష్మి పాల్గొన్నారు.

## గృహ సంపర్క్ అభియాన్ కార్యక్రమం



**ఆనందపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను వారి వారి ఇంటికి వెళ్ళి కలుసుకొనే గృహ సం పర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల 8 నుండి 14 వరకు వారం రోజులుగా విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో వెల్లంకి శక్తి కేంద్రంలో బూత్ స్థాయిలో కిసాన్ మోర్చా ఉత్తరాంధ్ర జోన్ సోషల్ మీడియా కన్వీనర్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆద్వర్యంలో చేయడం జరిగింది. పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ గృహ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గ్రామ పంచాయితీలో ఉన్న బూత్ స్థాయిలో 81,82,83,84, పోలింగ్ బూత్‌స్థాయిలో బిజెపి కార్యకర్తలకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను బూత్‌స్థాయిలో ప్రసారం చేసి, బిజెపి పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలకు, ఈ-శ్రమ్ కార్డులు, హెల్త్ కార్డులు, ప్రధానమంత్రి మాతృ వందన యోజన ప్రధానమంత్రి ఉజ్వల ఫ్రీ గ్యాస్ కనెక్షన్లు అందజేశారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా మన గ్రామ పంచాయితీలో రూ.5000 గర్భిణీ స్త్రీలకు బ్యాంక్ అకౌంట్‌లో పడుతున్నాయో లేదో తెలుసుకున్నారు. బూత్ స్థాయి అధ్యక్షులు, పి.సాయి రమేష్, బోర శ్రీను, దుక్క అప్పల సూరి, సాయి కిషోర్, ఇంటి సత్తి రాజు కే.వి.వి. సూర్య నారాయణ, రౌత్ రమణ, కొమ్ము శంకర్, చుక్క రమణ, మహేశ్ గోష్, బూత్ స్థాయి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన కాపు సంఘం ప్రతినిధికి పరామర్శ



**ఎస్.రాయవరం. సెప్టెంబర్ 14. ప్రభాతవార్త**

ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడిన మండలంలోని కొరుప్రోలు గ్రామానికి చెందిన కాపు సంఘం ప్రతినిధి, సీనియర్ పాత్రికేయులు ముత్తా గోవిందరావును తూర్పుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఏ.వి.రమణయ్య కొరుప్రోలు వారి స్వగృహంలో పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సీనియర్ పాత్రికేయునిగా, కాపు సంఘం ప్రతినిధిగా గోవిందరావు మంచి పేరున్న వ్యక్తి అని, ఆయనకు ప్రమాదం జరిగిందని తెలియగానే పరామర్శించటం తన బాధ్యతగా వచ్చానని ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈయన వెంట సంఘం సెక్రటరీ బసిరెడ్డి గణేష్, విప్పల ప్రసాద్, 6టీవీ రిపోర్టర్ కిర్రి కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునిపై కథనానికి స్పందించిన విద్యాశాఖాధికారి



**ఎస్.రాయవరం, సెప్టెంబర్ 14. ప్రభాతవార్త**

బుధవారం వార్త దినపత్రికలో వచ్చిన పాఠశాలలో గెడ్డం గీసుకుంటున్న ఉపాధ్యాయుడు కథనంపై మండల విద్యాశాఖాధికారి మూర్తి విచారణ నిమిత్తం గురువారం నాడు పాఠశాలకు వచ్చి విచారణ చేపట్టారు. ఉపాధ్యాయుడు కృష్ణమోహన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని ఇటువంటివి పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు. దీనిపై తగు అంశాలతో లిఖితపూర్వకమైన వివరణ ఇవ్వాలని ఆయన ఆదేశించారు. దీనిపై ఉపాధ్యాయుడు కృష్ణమోహన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమావేశానికి వెళ్లాలనే తొందర్లో చేశాను తప్ప వేరే ఉద్దేశ్యం కాదని మళ్లీ ఇటువంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకుంటానని వివరణ ఇచ్చారు. ఈయన వివరణపై అధికారులు స్థానికులు సానుకూలంగా స్పందించడంతో వివాదం సద్దుమణిగింది.

## రంగురాళ్లు తవ్వటం చట్ట విరుద్ధం : చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో దామనపల్లి, రింతాడ, సంకాడ పంచాయితీల లోని సిగనపల్లి, ఎస్.కొత్తూరు, సంకాడ, ఆర్.తిమలబంద, ఈదులబంద, కదులు గ్రామాలలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివ కిషోర్, సబ్ కలెక్టర్ అభిషేక్ సందర్శించి గిరిజనులకు రంగురాళ్లు తవ్వకం వలన జరిగే దుష్పరిణామాలు గుర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా రంగురాళ్ల తవ్వకం జరిపితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. గ్రామంలో అందరూ గంజాయి పంటలు జోలికి వెళ్ళకుండా, సాంప్రదాయ పంటలు వేసుకొని జీవించాలన్నారు. సబ్-కలెక్టర్ మాట్లాడుతూ రంగురాళ్ల గురించి కొండలను త్రవ్వడం వలన ప్రకృతి నాశనమై, ప్రాణహాని సంభవించే అవకాశం ఉంటుందన్నారు. ఏఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో 10వ తరగతి, ఆపై చదువులు చదువుకున్న యువకులు అందరూ 16న పాడేరులో జరిగే జాబ్ మేళాలో పాల్గొని, వివిధ కంపెనీలకు చెందిన ఉద్యోగాలలో చేరి మీ కుటుంబాలకు ఆసరా అవ్వాలని యువతకు పిలుపునిచ్చారు. జికే వీధి సిఐ అశోక్‌కుమార్ ఎమ్మార్వో రాజకుమార్, ఎస్ఐ అప్పలసూరి, ఎస్ఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ అధికారులు, దామనపల్లి సర్పంచ్ రామకృష్ణ అధికారులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**గూడెంకొత్తవీధి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలం దేరాల గ్రామంలో పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి మధుసూదన్‌రావు పరిశీలించారు. ఈ మేరకు వరి పంటను పరిశీలించిన ఆయన సకాలంలో పంట పొలాలలో రైతులు పిచికారి చేయకపోవడం లేదంటే తెగుళ్లు వచ్చి పంటలు పాడైపోయే అవకాశం ఉంటుందని రైతులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. పంట పొలాలలో తెగులు వ్యాపించినట్లయితే సమీపంలో ఉన్నటువంటి వ్యవసాయ అధికారులకు ముందుగానే తెలియపరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రైతులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో సర్వసభ్య సమావేశానికి సర్పంచ్‌లు బాయ్ కట్

**పంచాయితీలలో చిల్లి గవ్వలేకుండా పని చేసేదేలా ప్రభుత్వంపై సొంత పార్టీ సర్పంచులే ఎదురు తిరిగిన వైనం**

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మండలంలోని 16 పంచాయితీల సర్పంచులకు కేటాయించాల్సిన అన్ని హక్కులు పూర్తిగా కల్పించాలని డిమాండ్ చేస్తూ సమావేశానికి బాయ్ కట్ చేశారు. ఈ మేరకు సర్పంచులు పంచాయితీ స్థాయిలో జరిగే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి సర్పంచ్ సంతకం కచ్చితంగా ఉండాలని, ప్రతి పంచాయతీకి రూ.20 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను సర్పంచుల ఖాతాలలో జమ చేయాలని అప్పుడే పంచాయితీల అభివృద్ధికి మరింత కృషి చేసే అవకాశం ఉంటుందని డిమాండ్ చేశారు. అనంతరం జీకేవీధి ఎంపిపి బోయిన కుమారి, జెడ్పిటిసి కిముడు శివరత్నం, జీకే వీధి ఎంపిడిఓ, ఉమామహేశ్వరావుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తూ నినాదాలు చేశారు. దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, దారకొండ సర్పంచ్ నడిగట్ల రాజు, కంకిపాటి వీరేంద్ర ప్రసాద్, సిరిబాల, బుజ్జిబాబు, బొబ్బిలి లక్ష్మి, కృష్ణ వంశీ,మండలంలో అన్ని పంచాయితీల సర్పంచులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో జరిగిన సర్వసభ్య సమావేశం

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపిపి బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వర రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. మండలంలో ఉన్నటువంటి అనేక సమస్యలను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు వివరించడం జరిగింది. ఈ మేరకు స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరై తమ పరిధిలో ఉన్నటువంటి సమస్యలను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు వివరణ కోరగా అన్ని సమస్యలు పరిష్కరించుటకు ప్రయత్నాలు చేస్తున్నామని, ఖజానాలో నగదు లేకపోవడంతో సమస్యల పరిష్కారానికి ఆలస్యం జరుగుతుందని తెలిపారు. ఎంపిపి పోయిన కుమారి మాట్లాడుతూ మండలంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మండల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం ఎంపీటీసీ బుజ్జిబాబు మాట్లాడుతూ విధి నిర్వహణలో చాలామంది అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ప్రభుత్వం కొన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ అవి పూర్తిగా లబ్ధిదారులకు చేరే విషయంలో ఆలస్యం జరుగుతుందని అటువంటి అలసత్వాలపై ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు. మండల శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంచి నీటి సమస్యను పరిష్కరిస్తాం : సర్పంచ్

**చింతపల్లి (నర్సీపట్నం)సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



తాత్కాలికంగా గ్రావిటీ నీరు అందించి త్వరలోనే పూర్తిస్థాయిలో మంచి నీటి సమస్యను పరిష్కరిస్తామని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, జెడ్పీటిసి పోతురాజు బాలయ్యలు అన్నారు. మండలంలోని పెంటపాడు గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి ప్రధానంగా మంచి నీటి సమస్యను ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు సర్పంచ్, జెడ్పీటీసీ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన వారు వెంటనే రక్షిత మంచి నీటి సరఫరా విభాగం ఎఇ స్వర్ణ ను వివరణ కోరగా జల జీవన్ మిషన్ ద్వారా యింటింటికి కుళాయిలకు సంబంధించిన సామాగ్రివేశామని, వారం రోజుల్లో పూర్తిస్థాయి నీటి సరఫరా చేయగలమని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా వ్యవహరించకపోతే కఠినచర్యలు :ఎంఇఓ

**పి.ఎం.పాలెం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించకపోతే కఠినచర్యలు తప్పవని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ హెచ్చరించారు. బుధవారం చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో చినగదిలి మండలస్థాయి ప్రధానోపాధ్యాయులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను సందర్శించిన కొన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారని, పద్దతి మార్చుకోకపోతే కఠినచర్యలు తప్పవన్నారు. కొందరు సమయం కాకుండానే పాఠశాలలు మూసివేస్తున్నట్లు తెలిసిందని, ఇంకొందరు విద్యార్థులతో తరగతి గదిలో మమేకం కావడం లేదని తెలిసిందని ఇది విచారించదగ్గ విషయమన్నారు. ఇకపై తాము ప్రాథమిక పాఠశాలలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. అదే విధంగా నాడు నేడు పనులపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఒ పైడపునాయుడు, ఇంజినీర్లు జగ్గారావు, శ్రీనివాసరావు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు స్టాపర్ల ఏర్పాటు

**ఎస్.రాయవరం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**




తరచు ప్రమాదాలకు నిలయమైన ప్రాంతాలలో స్టాపర్లను ఏర్పాటు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. బుధవారం సాయంత్రం ప్రమాదాలకు నిలయమైన ధర్మవరం జంక్షన్ వద్ద స్టాపర్లను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖ ద్వారా ప్రత్యేకచర్యలు చేపడుతున్నామన్నారు. ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్ పరిధిలో కోనవానిపాలెం నుండి ధర్మవరం వరకు జాతీయ రహదారి విస్తరించి ఉంది. ఈ రహదారిలో కోనవినిపాలెం, అడ్డురోడ్డు వద్ద నున్న గెడ్డపాలెం పెద్దమదుం, గోకులపాడు, పెనుగొల్లు, ధర్మవరం జంక్షన్లలో తరచు రోడ్డు ప్రమాదాలు జరుగు తుంటాయన్నారు. వీటి నివారణకు స్టాపర్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## వినాయక ఉత్సవాలలో పాల్గొన్న బూడి

**మాడుగుల సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



ప్రజల ఐక్యతకు ఆధ్యాత్మికతకు గణపతి ఉత్సవాలు ప్రత్యేకంగా నిలుస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. బుధవారం ఆయన దేవరపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పలు వినాయక ఉత్సవాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆనాడు స్వాతంత్ర సమరంలో ప్రజలను ఐక్యం చేసేందుకు ప్రారంభించిన ఈ గణపతి ఉత్సవాలు నేడు వాడ వాడల అంగరంగ వైభవంగా జరుగుతూ ప్రజలలో ఐక్యతను పెంపొందించడం కాకుండా ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తున్నాయని చెబుతూ గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్న యువకులను అభినందించారు. ఈ సందర్భంగా పలుచోట్ల నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పిఎంఆర్‌సిలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**పాడేరు సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

పిఎంఆర్‌సి అకడమిక్ మానిటరింగ్ సెల్‌లో ఎఎంఓ, సి.ఎంఓ, జిసిడిఓ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్.గోపాల కృష్ణ బుధవారం తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ కేడర్ ఉపాధ్యాయులు దరఖాస్తు చేయాలని చెప్పారు. జిసిడిఓ పోస్టులకు మహిళా ఉపాధ్యాయులు మాత్రమే దరఖాస్తులు చేయాలన్నారు. ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు దరఖాస్తులు చేయాలని పేర్కొన్నారు. గణితం ఉపాధ్యాయులు దరఖాస్తులు చేయకూడని అన్నారు.

## రైతులు రాయితీలను సద్వినియోగం చేసుకోవాలి

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



రైతులంతా ప్రభుత్వం కల్పించే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండలంలో గల జర్జుల పంచాయితీ బొదిలిగూడ గ్రామంలో రైతులకు వ్యవసాయశాఖ ద్వారా 90 శాతం రాయితీపై రాజ్మా విత్తనాలను బుధవారం ఎంపీపీ సీతమ్మ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ప్రతి రాయితీలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని రైతులంతా వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు తప్పక పాటించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని ఆమె కోరారు. వైసీపీ నేతలు పద్మరావు, రాంప్రసాద్, ప్రసాద్, దేవా, వ్యవసాయ సిబ్బంది, అధిక సంఖ్యల్లో రైతులు పాల్గోన్నారు.

## కేంద్ర కాఫీ బోర్డు సభ్యులుగా కురుసా ఉమామహేశ్వరరావు

**నియామకం : బీజేపీ నేతలు హర్షం.. సత్కారం**



**పాడేరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త**

కేంద్ర కాఫీ బోర్డు సభ్యులుగా సీనియర్ బిజెపి నాయకులు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావును నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కురుసా ఉమా మహేశ్వరరావు రాజకీయ నేపథ్యం ఈ విధంగా ఉంది. నిస్వార్థంగా క్రమశిక్షణతో తండ్రీ అడుగు జాడల్లో భారతీయ జనతా పార్టీలో 1996 నుండి ఏబీవీపీ విభాగంలో భారతీయ జనతా యువ మోర్చాలో రాష్ట్ర బాధ్యతలు స్వీకరించారు. 2010 నుండి బీజేపీలో క్రియాశీలక బాధ్యతలు తీసుకుని బీజేపీ అంచెలంచెలుగా ఎదిగి పార్టీకి గిరిజన ప్రాంతాల్లో తండ్రికి తగ్గ తనయుడుగా వ్యవహరిస్తూ 3 ఏళ్ల క్రితం కురుసా బొజ్జయ్య మరణంతో ఆయన బీజేపీ గిరిజన ప్రాంతాల్లో కురుసా ఉమామహేశ్వరరావు పార్టీకి దిక్కు అయ్యారు. 2014 ఎన్నికలలో బిజెపి టికెట్ ఆశించారు. అప్పట్లో బీజేపీ టీడీపి ఉమ్మడి అభ్యర్థిగా లోకుల గాంధీకి టికెట్ రావడానికి కృషి చేశారు. 2019 ఎన్నికల్లో బీజేపీ అరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటన చేస్తే తిరస్కరించిన ఆయన ఎన్నికల్లో పోటీకి నిరాకరించారు,. అనంతరం ఆయన బిజెపి అధిష్టానం అరకు పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడుగా పనిచేశారు. పాంగి రాజారావు, కృష్ణరావు పార్టీలో చేరికతో అయనకి అధిష్టానం రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడుగా నియామకంతో ప్రస్తుతం ఆయన పదవిలో కొనసాగుతున్న ఆయనకి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యం కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడుగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మంగళవారం క్రమశిక్షణతో పూర్తి స్థాయిలో ఆయన పార్టీకి సర్వస్వం అని నమ్ముకుని పార్టీకి పనిచేస్తున్న తనకు కేంద్రం ఉన్నతమై స్థానం కల్పించారు. ఈ సందర్భంగా బీజేపీ అధిష్టానంకి పాడేరు డివిజన్ నాయకులు ఆయనకు బుధవారం ఆయన నివాసంలో ఘనంగా సీనియర్ నాయకులు రవికుమార్ పెనుమాక ఆధ్వర్యంలో, కురుసా రాజారావు, సల్లా రామకృష్ణ, మత్యకొండబాబు, లకే భాస్కర్, బోసు, అనంతయ్య, కాకర చిన్నయ్య తదితరులు ఘనంగా దుస్సాలువ కప్పి ఘనంగా అభినందించారు. కాఫీ బోర్డు సభ్యులుగా కురుసా ఉమామహేశ్వరరావు, కొత్తపాడేరు, నుండి చింతపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు జైతే ప్రభాకర్‌ను వాణిజ్య విభాగం నుండి తాంగుల విశ్వనాధంతో ముగ్గురు గిరిజన ప్రాంతాల్లో కాఫీ బోర్డులో నియామకం ఇచ్చిన సాము వీర్రాజు, రాష్ట్ర అధ్యక్షుడుకు రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌జీకి కేంద్ర అధిష్టానంకు ధన్యవాదాలు తెలిపారు.

## కేంద్ర కాఫీ బోర్డు సభ్యులకు బీజేపీ అభినందనలు

**పాడేరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త**



కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు (ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక)గా నియమితులైన బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావుని వారి స్వగృహంలో కలిసి దుశ్శాలువ కప్పి, పుష్ప గుచ్చం అందించి బీజేపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో బీజేపీ పార్టీ అభివృద్ధికి, ప్రజల సమ స్యలపై నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కురుస ఉమా మహేశ్వర రావుకి కేంద్ర కాఫీ బోర్డు సభ్యులుగా కేంద్ర ప్రభుత్వం నియమించడం శుభ పరిణామం అన్నారు. గిరిజన ప్రజల కోసం పనిచేసే నాయకులను కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తుంది అనటానికి ఈ సంఘటన ఉదాహరణ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర కార్యదర్శి మఠం శాంత కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ, కె.రాఘవేంద్ర రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శరభ వేమన బాబు, కురుస రాజారావు, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు, అనంతయ్య వాడపల్లి అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యాలయాలలో బోధన మెరుగు పరచండి : కలెక్టర్



**పాడేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త**

కెజిబివిలలో బోధన బాగులేదని, మెరుగు పరచాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ కాన్ఫరెన్సు హాల్‌లో కెజిబివి ప్రిన్సిపల్స్‌తో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యాసన స్థాయి ఆశాజనకంగా లేదని అసంతృప్తి వ్యక్త పరిచారు. కేజీబీవిలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని, క్రమ శిక్షణతోనే బోధన మెరుగు పెరుగుపడుతుందని, బోధన మెరుగుకు ప్రిన్సిపాల్స్ కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కేజిబివిలలో సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్ ప్రతి కేజిబివికి రూ.5వేలు మంజూరు చేశారు. ఆ నిధులు వినియోగించి క్లాస్స్ రూముల్లో ఫ్యాన్లు, లైట్లు బాగు చేయించాలని, రెండు దినపత్రికలు తెప్పించాలని, డస్ట్ బిన్లు పెట్టించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి కేజిబివిలో ఆర్‌ఓ ప్లాంట్ పని చేసే విధంగా, టాయిలెట్ల మరమ్మత్తులతో పాటు రెండేసి అదనపు మరుగుదొడ్లు నిర్మిస్తామని చెప్పారు. కేజిబివిలలో ఉన్న టి.వి.లను బాగుచేయించాలని, ప్రతి వారం విద్యార్థులకి ఒక సినిమా చూపించాలని డి.ఇ.ఓ రమేష్‌ను కలెక్టర్ ఆదేశించారు.

**మెనూ సక్రమంగా అమలు చేయాల్సిందే**

పాఠశాలల్లో మెనూ నిభంధనల ప్రకారం పక్కాగా అమలు చేయాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్, కంట్రాక్టర్ ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా కలెక్టర్ స్పందిస్తూ వ్వాటిని కూడా పరిష్కరిస్తానని చెప్పారు.

**విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తం**

కేజిబివిలలో విద్యార్థినుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారికి ప్రతి నెల సానిటరీ నేఫ్కిన్స్ అందించాలని, ఎ.ఎన్.ఎం అందుబాటులో ఉండాలని, ఆదేశించారు. అత్యవస్వర పరిస్థితుల్లో ఆసుపత్రికి తీసుకు వెళ్ళాల్సి వస్తే ప్రైవేటు వాహనంలో తీసుకు వెళ్లి వివరాలు అందజేస్తే రవాణాకు అయ్యే ఖర్చులను తిరిగి చెల్లిస్తామన్నారు. 19 కేజిబివిల ప్రిన్సిపల్స్‌తో డిఇఒ, కలెక్టర్ సిసి లతో కలిపి ఒక గ్రూపు క్రియేట్ చేసి అందులో అవసరాలను పోస్ట్ చేయాలని సూచించారు. ఎంపిడిఒకు వైద్యాదికారులకు ఫోన్ చేస్తే 30, 40 నిమిషాల్లో అంబులెన్సు వస్తుందన్నారు.

**కెజిబివి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి బదిలీలు**

ఒకే చోట ఐదు సం.లు దాటి పని చేస్తున్న ఉపాధ్యాయులను, మూడేళ్ళు దాటి ఒకే చోట పని చేస్తున్న ఉపాధ్యాయేతర సిబ్బందిని బదిలీ చేస్తామని అందుకు అవసరమైన అనుమతులు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేసారు. బదిలీలలో గతంలో పని చేసిన ప్రాంతానికి కాకుండా వేరే ప్రాంతానికి మాత్రమె బదిలీ చేయటం జరుగుతుందని తెలిపిన కలెక్టర్ నిర్దేశించిన కాలం దాటి పని చేస్తున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని డిఇఒను ఆదేశించారు. ఈ సమీక్షలో డి.ఇ.ఒ. డా. పి రమేష్, కేజిబివిల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాజభాష హిందీని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

**ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



రాజభాష హిందీని ప్రతి ఒక్కరూ గౌరవించాలని హెచ్‌ఎం మాణిక్యాలరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-1లో హిందీ దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. హిందీ కవులు తులసీదాస్, మీరా బాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హిందీ ఉపాధ్యాయులు లవకుశకు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది అంతా సన్మానం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాణిక్యాలరావు మాట్లాడుతూ హిందీ జాతీయ భాష కావడం ఇతర రాష్ట్రాలకు వెళ్లేటప్పుడు ఎంతో ఉపయోగపడుతుందని, హిందీ భాషపై విద్యార్థులు ఆసక్తి కనబరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, శ్రీనువాసరావు, గిరీష్, చంద్రశేఖర్, ధనంజయ, అప్పలనరుసుడు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టివలస జిల్లా పరిషత్‌లో ఘనంగా హిందీ దివస్

**భీమునిపట్నం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**



స్థానిక చిట్టివలస జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో బుధవారం హిందీ దివస్ ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్ రోజామణి అధ్యక్షతన హిందీ టీచర్ భీరూబాయి విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. హిందీలో వకృత్వ పోటీలు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రధానోపాధ్యాయిని రోజామణి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రోజామణి మాట్లాడుతూ హిందీ భాష దేశంలో ఎక్కడికైనా వెళ్లి మాట్లాడవచ్చని చెప్పారు. హిందీ భాష రాకపోతే చాలా నష్టపోతారన్నారు. రాజ్యాంగం ఆర్టికల్ 343 ప్రకారం హిందీ అధికార భాషగా ప్రకటించారన్నారు. హిందీ టీచర్ పులగల భీమాబాయి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు హిందీ నేర్చుకోవడం అవసరమని చెప్పారు. దేశంలో ఎక్కడికైనా తిరిగి రావాలంటే హిందీ వస్తేనే అది సాధ్యమన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని హిందీకి సంబంధించిన అంశాలు అనర్గళంగా చదివారు.



జోనల్ ఇన్‌చార్జ్ బుద్ధ వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి విశాఖ జిల్లా సమన్వయ కమిటీ సమావేశంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పాల్గొన్నారు. అనంతరం అమరావతి రైతుల పాదయాత్రకు సంఘీభావం తెలుపుతూ నిర్వహించిన మీడియా సమావేశంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరడ రాజబాబు పాల్గొన్నారు. (భీమునిపట్నం, ప్రభాతవార్త)

## కొండకర్లలో రెండవరోజు కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



అచ్యుతాపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం కొండకర్లలో ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు, మాజీ డిసిసిబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రెండవ రోజు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాలకి అందిన లబ్ది గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, మండల ఎంపిపి కోనా సంధ్యాబుజ్జి, కొండకర్ల సర్పంచ్ ఏడిది లక్ష్మి, ఎమ్.పిటీసీ కట్టమూరివెంకటలక్ష్మి శ్రీనివాసరావు, జెడ్‌పిటీసీలు లాలం రాంబాబు, నిర్మల కుమార్, మాజీ సర్పంచ్ కట్టోజు, సర్పంచులు, ఎమ్‌పిటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాజీపాలెం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారం పంపిణీ



అచ్యుతాపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

పోషకార వారోత్సవాల సందర్భంగా బుధవారం ఖాజీపాలెం అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ పీలా నరసింగరావు చేతుల మీదుగా గర్భిణీలకు బాలింతలకు పోషకాహారం గుడ్లు, బాలామృతం కిట్లు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలకు, గ్రామ ప్రజలకు పోషకాహారం వలన కలిగే ఉపయోగాలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిటీసీ పీలా ధనలక్ష్మి, జెడ్‌పిహెచ్ స్కూల్ హెడ్ మాస్టర్ సంతోషి వార్డు సభ్యులు, మహిళ పోలీసులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైపారుతున్న డ్రైనేజీ కాలువల నీరు



అచ్యుతాపురం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలో మోసయ్యపేట పంచాయతీలోగల అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో రోడ్లుపై పారుతున్న డ్రైనేజీ కాలువల నీరుతో స్కూల్ విద్యార్థులు, బాటసారులు, ద్విచక్ర వాహన దారులు దుర్వాసనతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబందించిన అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## సింహాద్రినాథునికి రూ. 5.25 కోట్లు ఆదాయం



సింహాచలం, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవర్ సింహాద్రి నాథుని ఖజానాలో రూ. 5,25,42,797 కోట్లు ఆదాయం లభించింది. తలనీలాలు రూ.1.64. 00.000 టోల్‌గేట్ 1,67,00,000, సన్నిధి ఫలాలు రూ.42, 09,999, కొండ దిగువ సన్నిధి ఫలాలు రూ.18,21,000, భైరవవాక పూజా సామగ్రి రూ.26,10,999, కల్యాణమండపం రూ.48,10,000, కొండపైన క్యాంటిన్ రూ. 15,10,000, క్లాక్ రూం. రూ.38,09,999, ఇత్తడి కేజి ఒక్కంటికి రూ. 370, ఇనుము రూ 30, అల్యూమినియం రూ.50 స్టీల్ రూ. 100 పుష్కరిణి వద్ద ఫలసాయం రూ. 1,03,500 కోట్ల రూపాయలు ఆదాయం చేరింది. కార్యనిర్వహణధికారి డి.భ్రమరాంబ ఆదేశాల మేరకు ఈఈ శ్రీనివాసరాజు సహాయ కార్యనిర్వహణధికారి ఆనంద్‌కుమార్, వై.శ్రీనివాసరావు సమక్షంలో బుధవారం జరిగిన బహిరంగ వేలం జరిగింది. దేవస్థానం వారి షరతుల ప్రకారం అధికంగా వసులు చేసిన టెండరు రద్దుపరచడం జరుగుతుందన్నారు. అలాగే హెచ్చుపాట పాడిన వారు బహిరంగవేలం తేదీ నుంచి వారం రోజుల్లో పాట పాడిన మెత్తంలో 1/3వంతు మొత్తాన్ని చెల్లించాలి. అదేవిధంగా దేవాదయ ధర్మదాయ శాఖ ఆదేశాల మేరకు మిగిలిన బకాయిని దేవస్థానం వారు అప్పగింత పత్రం అందించే సమయంలో సగం మొత్_ం ను ,మిగిలినప సగబాగం మొత్తం ఆరు నెలల్లో బకాయిలు చెల్లించాలి అని సహాయ కార్యనిర్వహణదికారి హెచ్చు పాటదారునకి వివరంచారు. ప్రభుత్వవాహనాలు ,ప్రభుత్వేతర వాహనాలకు టోల్‌ఫీజు వసూలు చేయరాదన్నారు. ఇది ఇలా ఉండగా కొందరు పాటదారులు, ఉద్యోగస్తులు, స్థానికులు కార్యనిర్వహణదికారి వారిన మేము కోరుకున్నది ఏంటంటే దయచేసి ఒక్కసారి ప్రత్యక్షంగా లీజులకు సంబంధించిన పుస్తాకాలను, రశీదులను క్షుణ్ణంగా పరిశీలిస్తే అధిక మొత్తంలో అవకతవకలు బయటపడే అవకాశం ఉందని అంటున్నారు. అలా చేస్తే అటు దేవుని ఆదాయానికే కాకుండా పాటదారలకు, భక్తులకు చాలా న్యాయం చేసే వారైతారంటున్నారు. బహిరంగవేలం దేవస్థానం లీజ్ విభాగం సహాయ కార్యనిర్వహణధికారి శ్రీనివాసరావు డిసి కార్యాలయం నుండి గ్రేడ్ 1 ఇవో ప్రసన్నలక్ష్మి సూపరిండెంట్లు గోపినాథ్, జి.అప్పలనాయుడు, గాయిత్రి, సీనియర్ గుమస్తాలు దొంతల రమణ, క్రిష్ణ, పాదాలు, పాలకమండలి సభ్యులు రాజేశ్వరి, శ్రీదేవివర్మ, సువ్వాడ, శ్రీదేవి, ప్రత్యేక ఆహ్వానితులు చందుయాదవ్ తదితరులు ఆధ్వర్యంలో జరిగింది.

## ఘనంగా ముగిసిన గణనాథుని ఉత్సవాలు



నక్కపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నక్కపల్లి షిర్డిసాయిబాబా ఆలయ ఆవరణలో(కొత్తపేట వద్ద) ఏర్పాటుచేసిన గణనాథుని ఉత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా భారీ ఊరేగింపు నిర్వహించారు. ఉత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగంగా లడ్డూ వేలాం పాట నిర్వహించారు. ఈ లడ్డూవేలాంలో వార్డు సభ్యులు కొల్నాటి దుర్గా ప్రసాద్, వేలాంపాట ద్వారా దక్కించుకున్నారు. ఈ ఉత్సవాల్లో పట్టణానికి చెందిన పలువురు యువకులు, ప్రజాప్రతినిధులు దర్శించుకున్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలన సంతృప్తి





నక్కపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త:

మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో పలు నిధుల ద్వారా నిర్మిస్తున్న పలు అభివృద్ధి పనులను ఎండిఓ దెందుకూరి సీతారామరాజు బుధవారం పరిశీలించారు. ముందుగా సచివాలయంలో అమలవుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, ప్రజలకు సకాలంలో అందే విధంగా కృషి చేయాలని, ఏదీ ఆలస్యం కాకూడదని సూచించారు. సచివాలయానికి సంబంధించిన పలు విషయాలను సర్పంచ్ గోసల అప్పలనర్స, భర్త రమణ, మత్స్యకార సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు కొవిరి రమణలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎండిఓ సకాలంలో సచివాలయ భవనం పూర్తిచేయాలని సూచించారు. ఏ ఒక్కటి కూడా ఆలస్యం చేయడానికి వీల్లేదని అన్నారు. ప్రధానంగా గ్రామంలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని, ఎప్పటికప్పుడు పారిశుద్యపనులు చేపట్టి, గ్రామమంతా శుభ్రతగా ఉంచాలని, జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమం పట్ల అవగాహణ కల్పించాలని చెప్పారు. సచివాలయ రికార్డులు పరిశీలించిన ఆయన కార్యదర్శి నర్సింగరావు పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## ఘనంగా హిందీ దివాస్ వేడుకలు



నక్కపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త:

నక్కపల్లి బాలకొన్నత పాఠశాలలో ప్రధానొపాధ్యాయురాలు పుష్యరాగం ఆధ్వర్యంలో హిందీ దివాస్ కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్య క్రమాలు విద్యార్థులు ప్రదర్శించారు. హిందీకి సంబంధించి పలు కథలు, నాటికలు, గీతాలపనలు చేశారు. ఉపాధ్యాయులు ఉన్నారు.

## సిసి కెమెరాలు ఏర్పాటు చేయండి - ఎస్.ఐ శిరీషా



నక్కపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త:

జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ప్రధానమైన వ్యాపారులకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయమని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎస్.ఐ శిరీషా బుధవారం సాయంత్రం నోటీసులు అందజేశారు. ఈమేరకు వేంపాడు, ఉద్దండుపురం, నక్కపల్లితోపాటు తదితర ప్రాంతాల్లో ఉన్న యజమానులు ఎస్.ఐ శిరీషా కలసి ప్రజల అవసరాల రీత్యా వారి భద్రత విషయాలను దృష్టిలో ఉంచుకొని నేరాలు నుంచి తప్పించుకోకుండా ఉపయోగపడేటట్లు సిసి కెమెరాలను ఏర్పాటుచేసి సహకరించాలని కోరారు. హోంగార్డు లోవరాజు ఉన్నారు.

## రాజకీయ చతురతకు పదునుపెట్టిన వైవీ

7వపేజీ తరువాయి

చేరేందుకు ప్రతిపక్ష పార్టీల నుంచి నాయకులు సిద్ధంగా ఉన్నట్లుబటికే... ఆయా పార్టీల్లో పట్టున్న నేతలను వైసీపీ చేరేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా బుధవారం 41వ వార్డు టీడీపీ కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమా భర్త శ్రీధర్‌కు వైవీ సుబ్బారెడ్డి చేతులమీదుగా వైఎస్సార్‌సీపీ కండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో వైవీ సుబ్బారెడ్డి సమక్షంలో కోడిగుడ్ల శ్రీధర్ వైసీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌తో పాటు జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యులు, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షులు, వార్డు ఇన్‌చార్జులు కూడా పాల్గొన్నారు.

### పారిశ్రామిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

7వపేజీ తరువాయి

సమయంలో నగరంలో ఉన్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సంబంధించి ఒక కమిటీని నియమించాలని ఆయన సుబ్బారెడ్డిని కోరారు. సీఐఐ చైర్మన్ నీరజ్‌శారద మాట్లాడుతూ విశాఖ, విజయనగరం, శ్రీకాకుళంలో ఉన్న ఇండస్ట్రియల్ క్లస్టర్లకు భారీ వాహనాలు నిరంతరం తిరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంఎస్‌ఎంఈ లకు విద్యుత్ బిల్లుల భారం అధికంగా ఉందని దీనిని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఐటీ ఇండస్ట్రీస్ సంఘం ప్రతినిధి శివకుమార్ మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు కావలసిన ఉద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చే బాధ్యతను తమకు అప్పగించాలని కోరారు. రాంకీ ఫార్మా సిటీ వెలుపల లాల్ కృష్ణ మాట్లాడుతూ కెమికల్ పార్కులో ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన భూమిని కేటాయిస్తే పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం ఉందని తెలియజేశారు. క్రెడాయ్ సౌత్ జోన్ సెక్రటరీ ధర్మేంద్ర మాట్లాడుతూ భవన నిర్మాణాలకు కావాల్సిన అనుమతులు త్వరితగతిన రావడంలేదని, అలాగే బహుళ అంతస్తుల నిర్మాణానికి ఏవియేషన్ డిపార్ట్మెంట్ అనుమతులు ఇవ్వడం లేదని చెప్పారు. శ్రావణి షిప్పింగ్ సంస్థ అధినేత సాంబశివరావు మాట్లాడుతూ ట్రక్కు, ప్రైవేట్ బస్సుల పార్కింగ్ ఏరియాలను ఏర్పాటు చేయాలని సూచించారు. దసపల్లా హోటల్ ఎండి వెంకట్ మాట్లాడుతూ పర్యాటక ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఉమెన్స్ వింగ్ నుంచి లీలా మాట్లాడుతూ మహిళలు కోసం ప్రత్యేకించి ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. ఫార్మా రంగంలో వివిధ అనుమతుల కోసం హైదరాబాద్‌లో ఉన్న డ్రగ్ కంట్రోల్ ఆఫీస్‌కి వెళ్ళాల్సి వస్తోందని దాన్ని వీలైనంత త్వరగా విశాఖలో ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. వీటన్నింటిపైన సుబ్బారెడ్డి సమాధాన మిస్తూ విశాఖ నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అందరూ కలిసి పనిచేస్తే విశాఖ పరిపాలనా రాజధానిగా ఆవిర్భవించడానికి మార్గం సుగమం అవుతుందని ఆయన అన్నారు. డ్రగ్ కంట్రోల్ కార్యాలయాన్ని విమ్స్ ఆవరణలో ఏర్పాటు చేయడానికి రెండువేల చదువు గజాల స్థలాన్ని మంజూరు చేశామని ఆయన చెప్పారు. అలాగే సీతంరాజు సుధాకర్‌ను ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా ఎంపిక చేశామని ఆయన విజయానికి సహకరించాలని పారిశ్రామికవేత్తలను సుబ్బారెడ్డి కోరారారు. ఈ సమావేశంలో ఎంపీలు, యంవివి సత్యనారాయణ, జి మాధవిభరత్‌కుమార్, వాసుపల్లి గణేష్‌కుమార్, తిప్పల నాగిరెడ్డి, చెట్టి ఫల్గుణ, భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, జీవీఎంసీ మేయర్ హరివెంకటకుమార్, వీఎంఆర్డిఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

## చెట్నీలో పురుగులు - 51 మంది విద్యార్థులకు అస్వస్థత

7వపేజీ తరువాయి

అప్పారావు ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. దీంతో అయిన 2 వసతి గృహాల భాద్యతలు చూస్తున్నారు. వసతిగృహంలో విద్యార్థులు అస్వస్థతతకు గురిఅయ్యారన్న సమాచారంతో బిసిసంక్షేమశాఖాధికారి రాజేశ్వరి వసతి గృహంకు చేరుకుని శాఖా పరమైన విచారణ చేపట్టారు. తాణాం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ వసతి గృహంలో విద్యార్థులు అస్వస్థతతకు గురియ్యారన్న విషయం తెలుసుకుని అస్వస్థతతకు గురిఅయిన విద్యార్థులు కొలుకునే వరకు అక్కడే ఉన్నారు. విచారణకు వచ్చిన అధికారులతో వసతి గృహంలో సమస్యలుపైన, వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అంటు పలు విషయాలపై చర్చించారు. వసతి గృహంను తహశీల్దార్ ప్రకాశరావుతో పాటు, సిఐ ఈశ్వరరావు, ఇఓఆర్‌డి పద్మజ, ఎంఓటిటిసి పిహెచ్‌సిల పర్యవేక్షణాధికారి కిశోర్ కుమార్ తదితరులు సందర్శించి విద్యార్థులకు పూర్తి స్థాయిలో చికిత్స అందేవరకు అక్కడే ఉండి వసతి గృహం పరిశరాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహారం వంటి విషయాలపై అడిగితెల్సుకున్నారు. సంఘటన జరిగిన వెంటనే పరవాడ వైద్యాధికారి పిహెచ్‌సి పరిధిలో అందుబాటులో ఉన్న వైద్య సిబ్బందిని తానాం రప్పించి చికిత్స అందించిన తీరుపై పలువురు ప్రశంసిస్తున్నారు.తాణాం వసతి గృహంలో 3రోజుల పాటు నిరంతరం వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నట్లు పిహెచ్‌సిల పర్యవేక్షణాధికారి కిశోర్ కుమార్ తెలిపారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి మరో మారు వసతి గృహంలో విద్యార్థులకు కలుషిత అహారం పెట్టుకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టలని సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ ఒక ప్రకటనలో అధికారులను కోరారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మినరల్ వాటర్ అందించాలని, వసతి గృహాల్లో అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండే విధంగా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని తాము సిఐటియు తరుపున కోరుతున్నామని అన్నారు.

### పెట్టుబడుల ఆకర్షణలో దేశంలో ఏపీ టాప్

7వపేజీ తరువాయి

టీవీలు కొనుగోలుకు నవంబర్‌లో టెండర్లు ఆహ్వానించనున్నట్టు తెలిపారు. అత్యవసర మందుల జాబితా నుంచి క్యాన్సర్ డ్రగ్స్ తొలగింపు. అత్యవసర మందుల జాబితా నుంచి క్యాన్సర్ కారక డ్రగ్స్‌ను తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అవసరం లేకున్నా మందుల వాడకం, వాటి వల్ల ఎదురయ్యే దుష్ప్రభావాలపై దేశ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తేవాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖను కోరారు.

### విశాఖలో సిజిహెచ్‌ఎస్ కార్యాలయాన్ని ఏర్పాటుకు వినతి

7వపేజీ తరువాయి

ఇతర దక్షిణాది రాష్ట్రాలకు సిజిహెచ్‌ఎస్‌కు ప్రత్యేక అదనపు డైరెక్టర్లు ఉన్నారని, ఏపీలో సిహెచ్‌హెచ్ కై ప్రత్యేక కార్యాలయం లేకపోవడం వల్ల ఏపీలో నివసిస్తున్న, రిటైర్డ్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సిహెచ్‌ఎస్‌ఎస్ సేవలను అందించడంలో విపరీత జాప్యం జరుగుతోందని జీవీఎల్ మంత్రికి అందించిన వినతి పత్రంలో పేర్కొన్నారు.విశాఖ నగరంలో కేవలం రెండు సిజిహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్లు ఉండగా నగరంలో దాదాపు 28వేల మంది సిజిహెచ్‌ఎస్ లబ్ధిదారులు ఉన్నారని, సీజీహెచ్‌ఎస్ కార్డుదారులు, లబ్ధిదారుల సంఖ్యను పరిగణలోకి తీసుకుని విశాఖకు మరో రెండు సీజీహెచ్‌ఎస్ వెల్‌నెస్ సెంటర్లు మంజూరు చేయాలని ఎంపీ జీవీఎల్ కేంద్రమంత్రిని కోరారు. విశాఖలో సీజీహెచ్‌ఎస్‌కు ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయడం వల్ల శస్త్ర చికిత్సలు, ప్రత్యేక చికిత్సలు, బిల్లుల రీయింబర్స్‌మెంట్, మందుల జారీ తదితరాలకు వేగంగా అనుమతులు లభిస్తాయని అభిప్రాయపడ్డారు.

### బ్యాంక్ రుణం ఎగవేత

7వపేజీ తరువాయి

సీబిఐ అధికారులు 2015 జూలై 11న చార్జిషీట్ దాఖలు చేసింది. అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత ఆమె భర్త విశ్వేశ్వర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.రామకోటేశ్వరరావుపై బ్యాంక్ అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో సీబీఐ అధికారులు కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. చార్జిషీట్‌లో పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్‌కు చెందిన నేషనల్ బ్యాంక్ మిడ్ కార్పొరేషన్ బ్రాంచ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్, అప్పటి బ్రాంచ్ మేనేజర్ బీకే జయప్రకాశం, అప్పటి జనరల్ మేనేజర్ కేకే అరవిందాక్షన్ తదిరులపై సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. బ్యాంక్ నుంచి రుణం పొందేందుకు నిందితులు పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను మోసం చేసేందుకు నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని చార్జిషీట్‌లో సీబీఐ పేర్కొంది. వాస్తవాలను అరకు మాజీ ఎంపీ కొత్తపల్లి గీత, ఆమె భర్త రామకోటేశ్వరరావు వాస్తవాలను దాచారని సీబీఐ ఆరోపించారు. బ్యాంక్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని కూడా చార్జిషీట్‌లో సీబీఐ పేర్కొంది. ఈమేరకు కేసును విచారించిన సీబీఐ కోర్టు కొత్తపల్లి గీతకు ఐదేళ్ల జైలుశిక్ష, రూ. లక్ష జరిమానా విధించింది. గీత భర్త పి.రామకోటేశ్వరరావుకు కూడా ఐదేళ్ల జైలుశిక్షతో పాటు రూ. లక్ష ఫైన్ వేసింది. ఈ స్కామ్‌కు సహకరించిన బ్యాంక్ అధికారులు బీకే జయప్రకాషన్, కేకే అరవిందాక్షన్‌కు ఐదేళ్ల శిక్ష విధించింది. న్యాయస్థానం విశ్వేశ్వర ఇన్‌ఫ్రా ప్రై.లిమిటెడ్‌కు రూ. 2 లక్షల జరిమానా విధించిన సీబీఐ కోర్టు. 2015లో నమోదైన కేసులో మంగళవారం తీర్పిచ్చింది న్యాయస్థానం. కొత్తపల్లి గీత సహా నిందితులను అదుపులోకి తీసుకుంది సీబీఐ. గీత భర్త బ్యాంక్ అధికారులను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రస్తుతం వైద్యపరీక్షల కోసం గీతను హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కాగా కొత్తపల్లి గీత తెలంగాణ హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్టు తెలుస్తోంది.

### ఆపద్బాంధవుడు ఆంధ్ర రథసారధి నేనున్నానంటూ భరోసా

7వపేజీ తరువాయి

కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఆయన సంక్షేమ ఫలాలు అందుకునేందుకు అర్హులు ఎవరు ఉన్నా వారికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రికి ప్రజలు నీరాజనాలు పలుకుతూ అడుగడుగునా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ప్రతీ సమస్యను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వారి ద్వారా పరిష్కారం చూపుతామని ప్రజలకు మరింత మెరుగైన పలితాలు, పరిపాలన అందించడం ముందుకు సాగుతున్నామని ఉపముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.అలమండ గ్రామ సర్పంచ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ దాడి జగన్, ఎంపీటీసీ పోతల వెంకటరావు, దేవరాపల్లి మండల జెడ్పీటీసీ కర్రి సత్యం, దేవరాపల్లి మండల పరిషత్ అధ్యక్షులు కిలపర్తి రాజేశ్వరి భాస్కరారవు, ఎం.అలమండ గ్రామ మాజీ సర్పంచ్ పోతల లక్ష్మి శంకరరావు, దేవరాపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉగ్రోకుల గంగాభవాని అప్పారావు, దేవరాపల్లి మండలపరిషత్ ఉపాధ్యక్షులు చింతల బుల్లి లక్ష్మి వెంకట రమణ, దేవరాపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు కిలపర్తి భాస్కరావు దేవరాపల్లిమండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూరె బాబూరావు, దేవరాపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వరదపు రెడ్డి లలితానాయుడు దేవరాపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రొంగలి నారాయణమ్మ, దేవరాపల్లి మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గూడెపు రాము పాల్గొన్నారు.

### తాగునీటి సమస్యలకు సత్వర చర్యలు చేపట్టండి

7వపేజీ తరువాయి

చేసి బిల్లులు వచ్చాక తిరిగి చెల్లించాలని చెప్పారు. అనంతరం దోకులూరు గ్రామ సచివాలయాన్ని సందర్శించి సచివాలయం సిబ్బందితో సమావేశమయ్యారు. ఎన్నిమ్యూటేషన్లు చేశారని విఆర్వోను ప్రశ్నించారు. దోకులూరు గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మాణాలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లను అడిగితెలుసుకున్నారు. ఏడాదిగా పనులు జరగడం లేదని తెలుసుకుని కాంట్రాక్టర్‌ను పిలిచి బిల్లు ఎంత రావాలని ప్రశ్నించారు. బిల్లులు పెండింగ్ లేవని కాంట్రాక్టర్ వివరించారు. వెంటనే పనులు ప్రారంభించకపోతే కాంట్రాక్టర్‌ను హిట్‌లిస్ట్‌లో పెట్టి భవిష్యత్తులో పనులు చేయకుండా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ పి.లీలాకృష్ణ, పాడేరు ఎంపిడిఓ సాయి నవీన్, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ ప్రకాష్, ఎఇ విజయకుమార్, ఎంఇఓ సరస్వతీ దేవి, ఎంపీటీసీ కనకాలమ్మ, డి.గొందూరు సర్పంచ్ సీదరి రాంబాబు, దేగల వీధి సర్పంచ్ కె.సన్నిబాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలతో మహిళాభ్యున్నతి సాధించాలి

### 'వెలుగు' పథకాలపై ప్రాజెక్టు డైరెక్టర్ మురళి తనిఖీ



కొయ్యూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

ప్రభుత్వం వివిధ రూపాలలో వెలుగు ద్వారా అమలుచేస్తున్న పథకాలను లబ్దిదారులు సద్వినియోగపర్చుకుని తద్వారా మహిళాభ్యున్నతి సాధించాలని వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ మురళి అభిప్రాయపడ్డారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా వెలుగుప్రాజెక్టు డైరెక్టర్ మురళి బుధవారం రంపచోడవరం వెళ్తూ మార్గమధ్యలో మండలకేంద్రంలోని వెలుగు కార్యాలయాన్ని సందర్శించి, వెలుగుద్వారా అందిస్తున్న తోడు, ఆసరా, చేయూత, ఫుడ్‌ప్రాసెసింగ్ తదితరపథకాలపై ఆరా తీసారు. ఈ పథకాలు పొందుతున్న లబ్దిదారులు వివరాలు, వాటిని సద్వినియోగపర్చుకుంటున్న విధానాలను సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. రాజేంద్రపాలెంలో పర్యటించి తోడు పథకం లబ్దిదారులచేత కూరగాయల వ్యాపారం పథకమద్వినియోగంపై వివరాలు అడిగితెలుసుకున్నారు. అటుపై వెలుగు కార్యాలయంలో సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. మహిళలకు వివిధ రూపాలలో అందిస్తున్న రుణాలపై ఆరాతీసారు. కార్యక్రమంలో ఎపిఎంలు శ్రీనివాసరావు, టి.రాజుబాబు, సిసిలు అప్పలనరస, రమణమ్మ, సత్తిబాబు, నాగేశ్వరావు, నాగమణి, హెచ్‌డిసిస్ గంగిరెడ్డిసాద్, విఒఎలు భవాని పాల్గొన్నారు.

## 'అక్షరభారత్'లో గ్రామాల్లో శతశాత అక్షరాస్యత

### రాజేంద్రపాలెంలో ప్రారంభించిన వైస్ ఎంపిపి, సర్పంచ్



కొయ్యూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

ప్రభుత్వం అమలుచేయ తలపెట్టిన 'అక్షరవెలుగు-అక్షరభారత్' కార్యక్రమంతో గ్రామాల్లో శతశాతం అక్షరాస్యత సాధించే అవకాశముందని వైస్‌ఎంపిపి అంబటి నూకాలమ్మ, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం ఆశాభావం వ్యక్తంచేసారు. బుధవారం మండలకేంద్రంలోని రాజేంద్ర పాలెంలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ ఈ మహత్తర కార్యక్రమాన్ని నిరాక్షరాస్యులు సద్వినియోగపర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీడైరెక్టర్ గోకిరిచిన్నారావు, వైసిపినాయకుడు స్వామినాయుడు, ప్రాజెక్టు విలేజ్‌కోఆర్డినేటర్ గోకిరినాగమణి, పలువురు వయోజనులు పాల్గొన్నారు.

## అంతా ఆర్భాటమే తప్పా అభివృద్ధి చేతకాదు

### ఎంపిపి బడుగు రమేష్‌పై మండల టిడిపి నేతల ధ్వజం



కొయ్యూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

'ఇంటగెలిచి తరువాత రచ్చగెలువు'అన్న చందంగా టిడిపిని, టిడిపినేతలను విమర్శించేముందు ఎంపిపి బడుగురమేష్ తన సొంతూరికి ఒక్కమంచిపనైనా చేసారేమో? చెప్పాలంటూ మండల టిడిపిఅధ్యక్షులు గొలిసింగి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, ఎస్టీసెల్‌నేత కొర్రురామమూర్తి ప్రశ్నించారు. మంగళవారం వారు స్థానిక విలేకరులకు పంపిన ఒకప్రకటనలో ఇలా ధ్వజమెత్తారు. ఎంపిపిబడుగురమేష్ టిడిపిపై అనవసర ఆరోపణలుచేస్తే ఊరుకోబోమన్నారు. గడపగడప మనప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల అడిగిన ప్రశ్నలకు సమాధానంచెప్పలేని వైసిపినేతలు, సర్వసభ్యసమావేశంలో మాత్రం అధికారులపై ఫైర్ అవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వమే అభివృద్ధిపనులకు నిధులు ఇవ్వనిది అధికారులు ఏంచేయగలరని?అన్నారు. 99శాతం హామీలను నెరవేర్చామని ఊదరగొడుతున్న వైసిపిప్రభుత్వం ఇంతవరకు ఒక్క పక్కాఇల్లు మంజూరుచేసిందా? 45సం.లునిండిన గిరిజనులకు పెన్షన్లు ఇచ్చారా, ప్రతిఏడాది పెన్షన్‌లు పెంచారా? ఉద్యోగులకు ఇచ్చిన మామీలు నెరవేర్చారా? అంటూ నిలదీసారు. ఎంపిపి సొంతూరు కించవానిపాలెంలో రిజర్వాయర్‌కు గండిపడితే ఇప్పటికీ దానికి మరమ్మతులు చేయించలేకపోతున్నారన్నారు. టిడిపి ఏంచేసిందో తెలియాలంటే ఎంపిపి తన ఇంటిముందున్న సిసిరోడ్డును అడగాలని వ్యంగ్యంగా అన్నారు. గెలిచేపార్టీ ఏదోచూసిపసిగట్టి అందులోనికి దూకేనేతలకు టిడిపిని విమర్శించేస్థాయి లేదన్నారు. ఒక్కరోజు అన్నక్యాంటీన్ నిర్వహణ ప్రభుత్వానికి నిరశన తెలియజేయడానికి మాత్రమేనని, టిడిపిఅధికారంలోనికి వస్తే అన్నిమండలాల్లో క్యాంటీన్లు ఉంటాయన్నారు. వైసిపిలో జనంనుండి ఎగిదిన నాయకుడు ఒక్కరైనా ఉన్నారా?అని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీలు అవినీతిని పాల్పడినట్టు రుజువుచేయాలని, కాని వైసిపిప్రభుత్వంలో అంగనవాడి, తదితర పోస్టులను అమ్ముకున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కరోనాబాధితులకు కేంద్రంఇచ్చిన సొమ్మును కూడా వైసిపిస్వాహా చేసిందని,కేంద్రంఇచ్చిన బియ్యాన్నిఇచ్చి పేదలకడుపునింపామని చెప్పుకోవడం సిగ్గుచేటని టిడిపినేతలు ఆరోపించారు

## పెదమాకారంలో అట్టహాసంగా 'హిందీ దివస్'



కొయ్యూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

మండలంలోని పెదమాకారం గిరిజనసంక్షేమ బాలికల ఆశ్రమోన్నతపాఠశాలలో బుధవారం హిందీభాషా దినోత్సవం సంధర్భంగా హిందిదివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాలలో విద్యార్ధినులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు హెచ్‌ఎం దేవేశ్వరావు బహుమతులు అందించారు. ఈ సంధర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు పి.శ్రీదేవిని దుశ్శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నూరు రోజుల్లో ప్లాస్టిక్ రహిత గ్రామంగా 'కొండగోకిరి'



కొయ్యూరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త

నూరురోజుల్లో ప్లాస్టిక్‌రహిత గ్రామంగా కొండగోకిరిని తీర్చిదిద్దబోతున్నామంటూ గ్రామ దత్తపుత్రుడు మఠం మురళీకృష్ణ, గ్రామయూత్ బుధవారం ఒకప్రకటన ద్వారా ప్రతినబూనారు. దత్తపుత్రుడు మురళి పిలుపుమేరకు గ్రామంలోని యువసైన్యం చైర్మన్‌కిరణ్‌కుమార్ అధ్యక్షతన అంతా కలిసి గ్రామంలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని తీర్మానించారు. ఈ సంధర్భంగా మురళి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఇచ్చిన పిలుపుమేరకు గ్రామాన్ని ప్లాస్టిక్‌రహిత గ్రామంగా మార్చాలని తీర్మానించామని, దీనికి అంతా సహకరించాలని కోరారు. గ్రామంలో ప్లాస్టిక్‌వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగించి ప్రతికుటుంబానికి రెండేసి క్లాత్‌బ్యాగులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గోపాల్‌మిత్ర లోకేష్, స్వామి, దిలీప్, రాజేష్, లవకుశ, కళ్యాణ్, మనోజ్, బన్నీ, కిషోర్, రాజు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## భవనాల నాణ్యతపై క్వాలిటీ కంట్రోల్ డిఇ తనిఖీ



కొయ్యూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

బుధవారం మండలంలోని పలుగ్రామాల్లో నిర్మితమైన భవనాల నాణ్యతా ప్రమాణాలను క్వాలిటికంట్రోల్ డిఇ శ్రీహరి, జెఇ కాంతారావుల బృందం తనిఖీచేసారు. మండలంలోని చీడిపాలెంపంచాయితీ శింగవరంలోని అంగనవాడి భవనాన్ని, అలాగే నడింపాలెం, డౌనూరులలోని సచివాలయాలను కొలతలు, నాణ్యతాప్రమాణాలను తనిఖీచేసారు. కార్యక్రమంలో పలువురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దేవవరపు కొండలరావు కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ రాష్ట్ర నేత అనిత



నక్కపల్లి, సెప్టెంబర్14, ప్రభాతవార్త:

టీడీపీ సీనియర్ నాయకులు దేవవరపు కొండలరావు కుటుంబాన్ని రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పొలిట్‌బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మండల పార్టీ మాజీ అధ్యక్షులు దేవవరపు శివయ్య మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు నక్కపల్లిలో ఉన్న శివయ్య ఇంటికి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. టీడీపీలో ఓ మంచి యువనాయకుడిని కోల్పోయామని సంతాపం వ్యక్తం చేశారు. శివయ్య తండ్రి కొండలరావుకు, సోదరుడు నూకరాజుకు, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. టీడీపీ అండగా ఉంటుందని అన్నారు. ఆమెతోపాటు పార్టీ మండల శాఖా అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్,కురందాసు నూకరాజు, జిల్లా, మండల నాయకులు నానేపల్లి రాఘవులు, కొప్పిశెట్టి బుజ్జి, దార్ల కృష్ణ, కక్కిరాల సురేష్, కొత్తా శ్రీను, ఆకేటిశాంతి, పట్టణానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## కలుపు నివారణ మందు సిద్ధం



గొలుగొండ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)
జోగంపేట రైతు భరోసా కేంద్రం వద్ద యూరియా, పోటాషియం, కలుపు నివారణ మందు సిద్ధం ఉన్నాయని కావున రైతులు ఆధార్ కార్డు తీసుకొని వాలని రైతు భరోసా కేంద్రం ఇన్‌చార్జి పైల సత్యవేణి తెలిపారు. కాబట్టి జోగంపేట సచివాలయం పరిధిలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## ఘనంగా గాడిచర్ల జయంతి



గొలుగొండ, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)
ఆంధ్ర తిలక్ పేరుపొంది గ్రంథాలయ ఉద్యమాన్ని ముందుకు నడిపించి వయోజన విద్యకు పాటుపడిన మహోన్నత వ్యక్తి గాడిచర్ల హరిసర్వోత్తమరావు జయంతిని గొలుగొండ శాఖ గ్రంథాలయంలో 14న ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు కన్నం రెడ్డి, రాజబాబు పాల్గొన్నారు.

## తాండవ రిజర్వాయర్‌కు పోటెత్తుతున్న వరద



నర్సీపట్నం, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)
భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా తాండవ రిజర్వాయర్‌కు వరద నీరు పోటెత్తుతుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు తాండవ జలాశయం రోజుకు పెరుగుతూ వస్తుంది. ఈ కారణంగా నాతవరం ఎస్సై డి.లక్ష్మీనారాయణ బుధవారం ఏఈ వినయ్‌తో కలసి జలాశయాన్ని సందర్శించారు. అవుట్‌ఫ్లో (వాడీలు) దగ్గర పరిస్థితి పరిశీలించారు. ఇంకా వర్షాలు అధికమైతే నీటిని ఏటి ద్వారా సముద్రంలోకి విడుదల చేయడానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఎస్సై లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలాశయం నుండి నీటిని ఏ సమయంలోనైనా నదిలోకి విడుదల చేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు సర్పంచులు మీయొక్క గ్రామాల్లో పశువులు గాని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత మనం బాధపడే కన్నా ముందుగా చర్యలు చేపట్టి ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ జలాశయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం తాండవ రిజర్వాయర్ నీటిమట్టం 378 అడుగులు ఉందని ప్రమాద స్థాయి నీటిమట్టం 380 అడుగులు ఉందని తెలిపారు.

## టీడీపీ నాయకులకు గుర్తుకురాని అన్న క్యాంటీన్ : వైఎస్సీపీ నాయకులు

జి.మాడుగుల, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలంలో టీడీపీ నాయకులు గత మూడు సం.లు గుర్తుకు రాని అన్న క్యాంటీన్ ఎలక్షన్లు సమీపిస్తున్న తరుణంలో గుర్తుకు వచ్చిందా అని జి.మాడుగుల వైసీపీ నాయకులు ఎద్దేవా చేశారు. ఒక్క రోజు అన్నక్యాంటీన్ పెడితే ప్రజలందరి ఆకలి తీరుతుందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కరోనా కష్టకాలంలో కూడా ప్రజలందరు బాగుండాలన్న దృఢ సంకల్పంతో ఉచిత బియ్యం అందించారని గడప గడపలో మన ప్రభుత్వం కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మికి విశేష స్పందన లభిస్తుంటే అది చూసి ఓర్వలేక అన్న క్యాంటీన్ పెట్టి మీరు రాజకీయ చేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో రాష్ట్రం ముందుకు పోతుంటే అది చూడలేకపోతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారని ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఎలక్షన్లలో జగనన్న ప్రభుత్వమే వస్తుందన్నారు. స్థానిక సర్పంచ్ కె.రాజబాబు సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఎస్.రామకృష్ణ పిఏసిఎస్ చైర్మన్ ఎస్.సత్యకొండనాయుడు బుర్జసింగి ఎంపీటీసీ జి.పన్నాలదొర సింగర్ల సూపర్ సర్పంచ్ ఎం.గంగరాజు సూపర్ ఎంపీటీసీ పాంగి చిట్టిబాబు రామకృష్ణ దివాన వెంకటరమణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పోటీ తత్వం అవసరం : ఎస్పీ



యలమంచిలి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)
యలమంచిలి గురుకార అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏకలవ్య (ట్రస్ట్ ఆధ్వర్యంలో) జిల్లా ఎస్పీ గౌతమిశాలి బుధవారం విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌతమి శాలి విద్యార్థినీ విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఏదైనా కాంపిటీషన్ ఎగ్జామ్ పరీక్షకు పోటీ పడటానికి ముందుగా అది మనకు ఎంత అవసరమో తెలుసుకోవాలని, ఆ పరీక్ష మీద అంత నిబద్ధత కలిగి ఉండాలని ఈ పరీక్షకు పోటీ పడుతున్నవారే తపన ఉంటే ఏ పోటీ పరీక్ష అయినా అవలీలగా ఎదుర్కోవచ్చని అవకాశం ఉంటుందని తెలిపారు. జెడ్పీ గవర్నమెంట్ స్కూల్లో పదో తరగతి చదవడం నా అదృష్టం అని అక్కడి నుండే నా చదువు ప్రారంభమైందని అనంతరం ఇంటర్మీడియట్ చైతన్య స్కూల్లో పూర్తి చైతన్య కాలేజీలో పూర్తి చేశానని తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీలో ఇంజనీరింగ్ అభ్యసించానని అనంతరం చెన్నైలో ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం ప్రారంభించానని ఉద్యోగం చేస్తున్నప్పటికీ నాలో ఒక తపన ఉండేదని ఏదైనా మంచి పోటీ పరీక్షలు సిద్ధమై విజయం సాధించాలని కోరిక నాలో ఉండేదని తెలిపారు. అనంతరం వారంలో ఐదు రోజులు ఉద్యోగం మిగతా రెండు రోజులు పరీక్షలకు కేటాయించానని మొదటిసారి పరీక్షకు పోటీ పరీక్షకు వెళ్ళినప్పుడు నేను అర్హత సాధించలేకపోయానని రెండోసారి పోటీ పరీక్షల్లో అర్హత సాధించానని నామీద ఎవరి ఒత్తిడి లేదని నా అంతట నేనే ఈ విజయాన్ని సాధించానని తెలిపారు. పరువు విద్యార్థులు కొంతమంది ఉద్యోగస్తులకు మెమొంటోలు ఇచ్చి సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ వైస్ ప్రిన్సిపాల్ చంద్రమౌళి ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పోలిరెడ్డి ఏకలవ్య ట్రస్ట్ చైర్మన్ అర్జున అప్పారావు పూర్వ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద కలవలపల్లిలో కూలిన ప్రహారీ గోడ



యలమంచిలి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)
రాంబిల్లి మండలం పెద్ద కలవలపల్లి గ్రామంలో బుధవారం స్కూల్ ప్రహారీ గోడ కూలిపోయింది. గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రహారీ గోడ కూలిపోయింది. అదృష్టవశాత్తు ఈ సంఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇది నిర్మించి ఏడాదిన్నర కాలం కాకుండానే కూలిపోవడంతో నిర్మాణంలో నాణ్యత లోపం వల్లే కూలిపోయిందని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. నాడు నేడు పథకం కింద భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సుమారు రెండు లక్షల అరవై వేలతో ఈ ప్రహారీ గోడ నిర్మాణం చేశారు. కానీ ఇది కూలిపోవడంతో నిర్మాణ సమయంలో అధికారులు సరైన చర్యలు చేపట్టడం లేదని అందువల్లే నాణ్యత లోపం వల్ల ఈ ప్రహరీ కూడా కూలిపోయిందని గ్రామస్తులు అంటున్నారు.

## పెద్దపల్లి యుపిహెచ్‌సి సెంటర్‌ను సందర్శించిన రీజనల్ డైరెక్టర్



యలమంచిలి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)
యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కార్యాలయాన్ని మరియు సచివాలయం పెద్దపల్లి యుపిహెచ్‌సి సెంటర్ ను రీజనల్ డైరెక్టర్ జి.నాగరాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి బుధవారం సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి డిఈ వీరయ్యకు సూచనలు చేశారు. అనంతరం సచివాలయం సందర్శించారు. సచివాలయ సిబ్బంది పని తీరును అడిగి తెలుసుకున్నారు. సచివాలయం సిబ్బంది ప్రజలకు వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా అధికారులకు తెలియజేయాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఎటువంటి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో రివ్యూ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి విభాగంలోని పనిచేస్తున్న అధికారుల ప్రతినిధుల్ని అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

## మధ్యాహ్నం భోజనం పథకం అమలుపై సమావేశం



యలమంచిలి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త)
యలమంచిలి మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం భోజన పథకం అమలుపై బుధవారం ఎంపీపీ గోవింద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీపీ బోదెపు గోవింద్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వహించే నిర్వాహకులు, స్కూలు హెడ్మాస్టర్లు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని వంట పాత్రలను శుభ్రంగా ఉంచాలని జగనన్న గోరుముద్ద పథకం మెనూ ప్రకారం నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులు భోజనం చేసే పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

## చాపరాయి జలపాతం సమీపం వద్ద పెళ్లి జంట ఆత్మహత్యాయత్నం

### -చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుండగా హాస్పిటల్‌కు తరలింపు

డుంబ్రిగూడ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



స్థానిక పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం సమీపం పెదపాడు రోడ్డు వద్ద ఓ పెళ్లి జంట పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన. ఈ ఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన కథనం ప్రకారం తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గోపాల్ రెడ్డి నగర్, సిరి లింగంపల్లి గ్రామానికి చెందిన పి.సంతోష్ కుమార్, సునీత అనే పెళ్లి జంట హైదరాబాదు నుంచి బస్సు ప్రయాణంలో విశాఖపట్నం చేరుకొని బుధవారం స్థానిక పర్యాటక కేంద్రమైన చాపరాయి జలపాతం వద్ద సందర్శించి, సమీపంలోని పెదపాడు రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టు కింద పురుగుల మందు ఇద్దరు తాగి ఆత్మహత్యా యత్నా నికి పాల్పడినట్లు చెప్పారు. పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉన్న జంటను ఆ రోడ్డు వైపు వెళ్తున్న స్థానికులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే అక్కడ చేరుకొని పోలీసులు, గ్రామ వాలంటీర్ల సహాయంతో ద్విచక్ర వాహనంలో చాపరాయి గెడ్డ దాటించి, అక్కడి నుంచి 108 అంబులెన్స్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య చికిత్సలు అందించినట్లు తెలిపారు. బాధిత వివాహిత గర్భవతి కావడంతో చికిత్సలు అందించినప్పటికీ పరిస్థితి విషమంగా ఉండడంతో అరకులోయ ప్రాంతీయ హాస్పిటల్‌కు తరలించినట్లు చెప్పారు. ఆర్థిక భారాన్ని మోయలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధిత జంట పోలీసులకు తెలిపినట్లు ఎస్సై సంతోష్ కుమార్ విలేకరులకు తెలిపారు.

## ఘనంగా అన్నదాన కార్యక్రమాలు

మాడుగుల సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



గణపతి ఉత్సవాలు ముగింపు సందర్భంగా మాడుగులలో బుధవారం పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గత యాభై ఏళ్లుగా మాడుగుల మూడు రోడ్ల జంక్షన్‌లో శ్రీ బాల వినాయక ఉత్సవాలు సందర్భంగా నిరంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాదిమందికి అన్న ప్రసాదాన్ని అందజేస్తున్నారు. దానిలో భాగంగా ఈ ఏడాది కూడా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి వేల మంది భక్తులు హాజరై స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే దాసర వీధిలో కూడా గత కొన్ని ఏళ్లుగా నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాలలో భాగంగా ఈ యాడాది కూడా ఉత్సవాల నిర్వహించి బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పెద్దల ద్వారా 2111 క్యూసెక్కుల నీరు విడుదల

మాడుగుల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త
మాడుగుల మండలం పెద్దేరు జలాశయం ద్వారా బుధవారం ఉదయం 6 గం.ల నుంచి సాయంత్రం 6 వరకు 3 విడతలుగా 2001 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. జలాశయం నీటిమట్టం 137 మీటర్ల కాగా సోమవారం 136.10 మీటర్లకు చేరుకుంది. అయితే వర్షపాతం నమోదు కాకపోయినప్పటికీ జలాశయంలోకి వరద నీరు చేరుకోవడంతో నీటిని విడుదల చేశారు. మొత్తం విడుదల చేసిన 2111 క్యూసెక్కుల నీటిలో 1741 క్యూసెక్కుల నీరు విలువ ద్వారా, 180 క్యూసెక్కుల నీరు రాసిన ద్వారా మరో 120 క్యూసెక్కుల నీరు ఆర్‌ఎంసి ద్వారా విడుదల చేసినట్టు పెద్దేరు ఏ ఈ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## ఉమెన్ సేఫ్టీ, పోస్కో యాక్ట్‌పై అవగాహన కార్యక్రమం

### -విద్యార్థులచే దిశా యాప్ ఇన్‌స్టాలేషన్స్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)
విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు బుధవారం దిశా పోలీస్ స్టేషన్ ఎసిపి డాక్టర్ ప్రేమ్ కాజల్ ఆధ్వర్యంలో దిశ పోలీస్ స్టేషన్ సిఐ జి.నిర్మల సీబీఎం కాంపౌండ్ లోని అసెంట్ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, ఉమెన్ సేఫ్టీ, పోస్కో యాక్ట్‌లపై వివరించారు. అలాగే దిశా యాప్ ప్రాముఖ్యత గురించి వివరించి వారితో దిశా యాప్ ఇన్‌స్టాల్ చేయించారు.

## వినాయక ఉత్సవాలకి పైలా విరాళం



మాడుగుల సెప్టెంబర్ 14 ప్రభాతవార్త
మాడుగుల నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ గణపతి ఉత్సవాలలో బుధవారం మాడుగుల నియోజక వర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాడుగుల గ్రామంలో జగ్గన్న చావిడి వద్ద లప్పీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి ఉత్సవాలలో పాల్గొన్న పైలా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం రూ.5 వేలు విరాళంగా అందజేశారు. దేశం పార్టీ నాయకులు బిమరసెట్టి పైడయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే దేవరపల్లి మండలం తెనుగుపూడి జురయితి వీధిలో జరుగుతున్న గణపతి ఉత్సవాలలో పాల్గొన్న పైలా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పైలా యువసేన తరపున రూ.8000 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్లకు ఊడిగం చేస్తున్న బిజెపి

పాడేరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త




దేశవ్యాప్తంగా- ప్రచారం ఆందోళనలో భాగంగా బుధవారం పాడేరు మండలం చింతగున్నలు, మాదిక బంద గ్రామాలలో జరిగింది. సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఐ.సుందరరావు మాట్లాడుతూ అంబానీ, ఆదానీలు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు తిప్పికొట్టండని దేశ భక్తి ముసుగులో ప్రజల మధ్య మత చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్న బిజెపి కుట్రలను నిరసించండని తెలిపారు. మోడీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలనంటుతున్నాయని బియ్యం, పాలు, నూనెలు, పప్పుదినుసులతో సహా అన్ని వస్తువులపై భారం మోపారన్నారు. కానీ ఆదాయం మాత్రం పెరగలేదని కార్మికులకు భద్రత లేదని కార్మిక కోడ్లను తెచ్చి ఉన్న హక్కులను హరించి వేశారు. రైతు చట్టాల పేరుతో బడా కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నాలకు నిరసనగా సంవత్సరం పాటు ఢిల్లీలో రైతులు తిరగబడే పోరాడితే గిట్టుబాటు ధర చట్టం చేస్తామని ఇచ్చి మొండిచెయ్యి చూపారు. విలీనం పేరుతో ప్రభుత్వ విద్యా సంస్థలను మూసి వేసి కార్పొరేట్ విద్యా సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

## ఎంపీ మాధవికి శుభాభినందనలు : ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త
కేంద్ర కాఫీ బోర్డు సభ్యులుగా నియమితులైన అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవికి పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి శుభాభినందనలు తెలిపారు. విశాఖపట్నంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా రీజనల్ కన్వీనర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సంయుక్తంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకు చెట్టి పాల్గుణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జీవీఎంసీపీ మేయర్ హరివెంకట కుమారి, ఆంధ్రప్రదేశ్ నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### సిపిఎం మండల కార్యదర్శి పాంగి భీమరాజు

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



అమరావతి రాజధాని పాదయాత్రకు మద్దతు తెలిపిన కమ్యూనిస్టు పార్టీ మీద అనుచిత వ్యాఖ్యలతో మాట్లాడిన గుడివాడ అమర్నాథ్ పై సిపిఎం మండల పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో సిపిఎం మండల కార్యదర్శి పాంగి భీమరాజు మాట్లాడుతూ రాష్ట్ర సమాభివృద్ధి చెందాలని ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ, వెనకబడిన ప్రాంతాలకు ప్రభుత్వం ప్రత్యేక కేంద్రీకరించి, అభివృద్ధి చేయాలని సిపిఎం పార్టీ నుంచి పాలకవర్గాలకు తెలియజేసిందని, ఉత్తరాంధ్ర వెనుకబాటు తనానికి గత పాలకవర్గాలు ఎంత కారణమో వైసిపి అంతే కారణమైందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని మాట్లాడే మంత్రి కేంద్రం నుండి రావలసిన గిరిజన యూనివర్సిటీని ప్రతిపాదనలోకి తేవాలని, మెట్రో యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేయక పోయి అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు. అమరావతి రాజధానినీ అంగీకరించి నేడు మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకురావడం, ప్రజల పరిపాలన విధానాన్ని పక్కదారి పట్టించడం సరికాదని, అమరావతి రాజధాని అని చెప్పి రాజకీయాల లబ్ధి పొంది నేడు భిన్నంగా వ్యవహరించడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎం పార్టీ సభ్యులు త్రినాథ్, ఎస్.గాసిరందొర, లైకోన్, ఎం.ఎం శ్రీను,బలరాం, డోమ్రు పాల్గొన్నారు.

## 16న పాడేరులో మెగా జాబ్ మేళా

పాడేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త
ఈ నెల 16న స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జాబ్ మేళాను గిరిజన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ పిఓ ఆర్. గోపాలకృష్ణ బుధవారం వెల్లడించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాలో వివిధ సంస్థలలో 770 ఉద్యోగాలను భర్తీ చేయటం జరుగుతుందన్నారు. అపోలో ఫార్మసీ, మదర్ అండ్ ఫాదర్ నర్సింగ్ సర్వీసెస్, ఎస్బీఐ కార్డ్స్, వరుణ్ మోటార్స్, పేటిఎం సర్వీసెస్, దక్కన్ కెమికల్స్, అరబిందో ఫార్మాస్యూటికల్స్, హెటిరో డ్రగ్స్, నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్స్, ఎంఎస్ఎన్ ల్యాబరేటరీస్, మోహన్ స్పింటెక్స్ వంటి 11 సంస్థలు పాల్గొంటాయని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ డిగ్రీతో పాటు ఏదైనా డిగ్రీ పాసైన, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు హాజరు కావాలన్నారు. దరఖాస్తు, విద్యార్హతల జెరాక్స్ కాపీలు ఆధార్, పాన్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటో వెంట తీసుకుని రావాలన్నారు.

## డయాలసిస్ రక్తా పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి: దారెల సర్పంచ్

పాడేరు, సెప్టెంబర్14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ రోగులను దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి పరామర్శించారు. డయాలసిస్ రక్తా పరీక్ష కేంద్రం లేక డయాలసిస్ రోగులు రక్త పరీక్ష చేసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ డయాలసిస్ రక్తా పరీక్ష చేసుకోవాలంటే సుమారుగా తొమ్మిది టెస్టులు ఇన్వెస్టిగేషన్ సిబిసి, క్రిటినిన్, బ్లడ్ యూరియా, ఎలక్ట్రోలిట్, ఎల్ఎఫ్టీ, హెచ్ఐవి, వంటి డయాలసిస్ రక్త పరీక్షలు విశాఖపట్నం వెళ్ళి రక్త పరీక్ష చేసుకుని వస్తే కానీ పాడేరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేయటం లేదని అటువంటి డయాలసిస్ రక్తా పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి రక్త పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. అనం తరం డుంబ్రిగూడ మండలం కోల్లపుట్టు పంచాయితీ చంపాగూడ గ్రామానికి చెందిన డయాల సిస్‌తో బాధపడుతూ వైద్యం తీసుకుంటున్న కొర్ర పదలంను పరామర్శించి చికిత్స అందే తీరు ను అడిగి తెలుసుకున్నారు. వెంటనే బ్లడ్ ఏర్పాటు చేయించడం జరిగింది. ధైర్యంగా ఉండాలని దారెల సర్పంచ్ పాండురంగ స్వామి భరోసా ఇచ్చారు.

## అంగన్వాడీ సేవలను విస్తృతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ అరిసెల సీతమ్మ

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను మరింత విస్తృతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు ఎంపీపీ సీతమ్మ చేతుల మీదగా 229 సామ్ సాంగ్ మొబైల్ ఫోన్లును పం పిణీ చేశారు. ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల గర్భిణీలకు, చిన్నారులకు, బాలింతలకు సక్రమంగా పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో మొబైల్ ఫోన్లు ప్రభుత్వం అం దిస్తుందన్నారు. ఫోనులో రోజువారి నెలవారి డేటా ఎంట్రీ చేయడం ద్వారా ఎంతో సులభంగా అంగన్వాడీ కేంద్రాల్లో పర్యవేక్షణ సులువవుతుందని అన్నారు. ప్రతి అంగన్వాడి ఫోన్‌లో సమా చారం అప్లోడ్ చేసే విధానాన్ని అవగాహన కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో టి.రాజేశ్వరి వైసీపీ నేతలు పద్మరావు, రాంప్రసాద్, రఘునాధ్, తిరుపతిరావు, వాలంటీర్ సంఘం మండల అధ్యక్షులు దేవా, సూపర్ వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో గిరిజనేతరుడి పట్టపగలే అక్రమ కట్టడం



### అక్రమ కట్టడాన్ని అడ్డుకున్న ఎంపీడీవో, అఖిలపక్ష నేతలు

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త
ముంచంగిపుట్టు మండల కేంద్రం పట్టపగలే అందరూ చూస్తుండగానే పిఆర్ రోడ్డుకు అనుకొని ఇ.ప్రభాకరరావు అనే గిరిజనేతరుడు డ్రైనేజీ గోడను బుధవారం నిర్మిస్తుండగా స్థానిక ఎంపీడీవో ప్రభాకరం, అఖిల పక్ష నేతలు అడ్డుకొని నిలిపివేశారు. ఇలా బరితెగించి, గిరిజన చట్టాలను, హక్కులను అతిక్రమించి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో ప్రభాకరం గిరిజనేతరుడుకు హెచ్చరించారు. మండల కేంద్రంలో డ్రైనేజీని ఆక్రమించి, దానిపై నిర్మాణాలు చేపట్టిన ప్రతి ఒక్కరికి నోటీసులు జారీ చేసి, డ్రైనేజీ వ్యవస్థను బాగుచేయాలని, గిరిజనేతరులు భూ బదలాయింపు చట్టానికి వ్యతిరేకంగా ఎటువంటి నిర్మాణాలు చేసిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల పక్ష నేతలు పద్మరావు, దేవా, రాంప్రసాద్ గాసిరాందొర, శాస్త్రీబాబు, భీమారాజు, క్రిబాబు, రఘునాథ్ పెదబాబులు డిమాండ్ చేశారు. తహశీల్దార్ నర్సమ్మ, ఎంపీడీవో ప్రభాకరంలకు నేతలంతా ఫిర్యాద్ చేశారు. మండల కేంద్రంలోని డ్రైనేజీపైని చేసిన అందరికీ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, మరల డ్రైనేజీ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామని ఎంపీడీవో ప్రభాకరం నేతలకు తెలియజేశారు.

## గుంతలు పూడ్చివేత

పద్మనాభం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త
పద్మనాభం కొండ రోడ్డు డొంక పెరిగిపోయినందున ఆ రోడ్డును ఎం.పి.పి. కంటుభూక్త రాంబాబు జె.సి.బి.తో డొంకలను శుభ్ర పరిచ్చారు. రోడ్డు మధ్యలో వున్న గుంతలను కూడా పూడ్పించారు. పలువురు ఎం.పి.పి.ని అభినందించారు.

## సచివాలయ సిబ్బందిపై అసహనం వ్యక్తం చేసిన ఆర్జెడి నాగరాజు

యలమంచిలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త
యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 6వ వార్డు సచివాలయం ఆకస్మికంగా రీజనల్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అధికారి నాగరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సచివాలయంలో రికార్డులు కూడా సరిగా లేవని సిబ్బంది డ్రెస్ కోడ్ పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ పనితీరును మెరుగుపరుచుకోవాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రీజినల్ డైరెక్టర్ నాగరాజుతో పాటు యలమంచిలి మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, డిఈ వీరయ్య శానిటేషన్ విభాగం అధికారి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## పట్టపగలే ప్రభుత్వ కార్యాలయంలో మద్యం సేవిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

నర్సీపట్నం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త
గన్నవరం సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయంలో మద్యం సేవిస్తూ పార్టీలు చేసుకున్నారు. తనకు వచ్చిన సమాచారం మేరకు నాతవరం ఎస్సై డి.లక్ష్మినారాయణ దాడి చేసి కాల సత్యనారాయణ, పోలపర్తి సురేష్, చింతకాయల జోగిబాబు, నరం రమేష్ వీరు నలుగురు మద్యం సేవిస్తుండగా పట్టుకోవడం జరిగిందని కేసు నమోదు చేసి కోర్టులో ఆధారపరుస్తామని ఎస్సై డి.లక్ష్మినారాయణ తెలిపారు.

## నుర్మాతీ గ్రామంలో సభ



జి.మాడుగుల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త
నుర్మతి గ్రామ పంచాయితీ నుర్మాతీ గ్రామంలో స్థానిక సర్పంచ్ టి.సూరిబాబు ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో చెక్ డ్యాం మరమత్తు కోసం జిల్లా కలెక్టర్ రూ.286000 కేటాయించారని, దీనిని గ్రామస్తులు వినియోగించుకోవాలని సర్పంచ్, సెక్రటరీ సతీష్, ఇంజనీరింగ్ నాయుడు చెప్పారు. అలాగే పంచాయితీలో కొత్తగా వచ్చిన సెక్రటరీని సర్పంచ్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ సభకు సర్పంచ్ టి.సూరిబాబు, ఉపసర్పంచ్ లక్ష్మి, సెక్రటరీ సతీష్, ఇంజనీరింగ్ నాయుడు డిజిటల్ అసిస్టెంట్ సురేష్, వార్డు మెంబర్స్ కాంతమ్మ, దేముడమ్మ, మహిళ పోలీస్, వెంకటరావు, శ్రీను, హేమసుందర్, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులను పటిష్టంగా అమలు చేయాలి

ముంచంగిపుట్టు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త
ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు పరుస్తూ ముంచంగిపుట్టులో 1/70 చట్టానికి విరుద్ధంగా అక్రమ కట్టడాలు చేపడుతున్న గిరిజనేతరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు. మండల కేంద్రంలో బుధవారం స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అఖిలపక్ష నేతలు అత్యవసర సమావేశం నిర్వహించారు. అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనేతరులు బ్రతుకు తెరువు కోసం వ్యాపార రీత్యా వచ్చిన గిరిజనేతరులు నివసించడానికి తాత్కాలికపు ఇల్లు, ఒక్కదుకాణం మాత్రమే ఉండాలని, అయినప్పటికీ 5 షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న హక్కులు, చట్టాలకు విరుద్ధంగా రెండు మూడు రకాల వ్యాపారాలు నిర్వహిస్తు గృహ నిర్మాణాలు చేపడుతూ గిరిజనుల హక్కుల, చట్టాలను కాలరాస్తున్నారని అన్నారు. బ్రతుకుతెరువు కోసం వచ్చిన గిరిజనేతరులు తిరిగి వెళ్ళిపోయేటప్పుడు గిరిజన ప్రాంతంలో స్వాధీన పరుచుకున్న స్వస్థల గృహాలు దుకాణాలను మండల పరిధిలో గల తహశీల్దారు, మండల ఎంపీడీవో, సెక్రటరీ గ్రామపంచాయితీ సర్పంచ్‌లు ఆధ్వర్యంలో స్వాధీనపరిచి వెళ్ళవలసింది పోయి, లక్షల కొలది గృహాలను దుకాణాలను అమ్ముకొని వెళ్ళిపోతున్నారని అన్నారు. గిరిజనుల చట్టాల హక్కులను ఉల్లంఘించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు బనాయించి వెంటనే అరెస్టులు చేయాలని అఖిలపక్ష నేతలు హెచ్చరించారు. సర్పంచ్ సుభాష్ చంద్ర, అఖిలపక్ష నేతలు మండల వైస్ ఎంపీపీ పాటుబోయి సత్యనారాయణ, నీలకంఠం పాత్ర, పి.శాస్త్రి బాబు, ఎస్.గాసిరం దొర, వి.లైకోన్, కె.త్రినాథ్, పి.భీమరాజు, ఎంఎం శ్రీను, ఆర్ మత్స్య రాజు, ఆర్ నారాయణ, వి.రమేష్, ఎస్ తిరుపతి రావు, మండల వర్తక సంఘం అధ్యక్షులు సోనియా ప్రసన్నకుమార్, గిరిజన నేతలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## కోటదుర్గ ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్‌పి

పాలకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



పాలకొండ కోటదుర్గమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పరిశీలించారు. బుధవారం ఆయన పాలకొండ వచ్చిన సందర్భంగా ముందుగా అమ్మవారిని దర్శించుకొన్నారు. ఆలయ ఇఒ వి.రాధాక్రిష్ణ, అర్చకులు దార్లపూడి లక్ష్మిప్రసాద్ శర్మలు అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈనెల 26వ తేదీ నుండి నిర్వహించనున్న ఉత్సవాలపై దేవాదాయశాఖ అధికారులు, పోలీస్ అధికారులతో చర్చించి పలు సూచనలు సలహాలు అందించారు. భక్తులకు ఎటువంటి ఆటంకం లేకుండా ఏర్పాట్లు చేయాలని, గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని డిఎస్‌పి పి.శ్రావణికు ఆదేశించారు. ఆయనతో పాటు సిఐ కె.మురళీధర్, ఎస్ఐ బి.శివప్రసాద్, పోలీస్‌సిబ్బంది, దేవాదాయశాఖ సిబ్బంది వున్నారు.

## నీలమ్మకాలనీలో పర్యటించిన ఆర్‌డిఒ హేమలత

పాలకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



పాలకొండ పట్టణంలోని 4వవార్డు నీలమ్మకాలనీలో పాలకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత పర్యటించారు. ఈ కాలనీల్లో ఎక్కువగా అపారిశుద్ధ్యం, జ్వరపీడితులు ఉన్నారన్న సమాచారం తెలుసుకున్న ఆమె కాలనీను సందర్శించి అక్కడి సమస్యలపై స్థానికులతో మాట్లాడారు. గత రెండు రోజులుగా చెత్త తీసుకువెళ్లే పారిశుద్ధ్య కార్మికులు రావడం లేదని, కాలవల్లో పూడికలు తీస్తున్నా దుర్వాసన వస్తుందని స్థానికులు ఆర్‌డిఒ దృష్టికి తెచ్చారు. ఈ విషయమై కమిషనర్‌తో మాట్లాడి నిత్యం చెత్తను తీసుకువెల్లేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నీలమ్మగుడి ఎదురుగా వున్న నిల్వఉన్న మురికినీరును చూసి సంబంధిత ఖాళీ స్థలానికి చెందిన యాజమానికి నోటీసులు ఇవ్వాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అలాగే కాలనీలో డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు ఉన్నట్టుగా తన దృష్టికి వచ్చిందని, జ్వరాలపై సర్వే నిర్వహించాలని తెలిపారు. ఆమె వెంట సచివాల ఎడ్మిన్, పంచాయతీ సిబ్బంది, సిసి రాంబాబు వున్నాం

## గ్రీవెన్స్‌ను త్వరితగతిన పరిష్కరించాలి

పాలకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



స్పందనలో వస్తున్న గ్రీవెన్స్ ఫిర్యాదులు తక్షణమే పరిష్కారమయ్యేలా చూడాలని డివిజనల్ అభివృద్ధి అధికారి వివి.గోపాలక్రిష్ణ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక భాసూరువారి వీధిలో ఉన్న సచివాలయాన్ని ఆయన సందర్శించి అక్కడ రికార్డులను, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. సంక్షేమ పథకాలు అమలు తీరుపై అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చిన లబ్దిదారులకు సకాలంలో సేవలందించాలన్నారు. అలాగే సంక్షేమ పథకాల అర్హుల జాబితాను పరిశీలించారు. ఆయన వెంట విఆర్ఒ బలివాడ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది వున్నారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు కొరియర్లు అరెస్ట్

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఒరిస్సా నుంచి ముంబాయికి ప్రయాణీకుల రూపంలో ట్రావెలర్స్ బ్యాగ్‌లో గంజాయిని తరలిస్తూ వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. సిఐ డివివి సతీష్‌కుమార్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. టౌన్ ఎస్సై కె.గోవిందరావుకు వచ్చిన సమాచారం మేరకు రైల్వేస్టేషన్‌రోడ్డు, చక్రపాణివీధి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను ప్రశ్నించగా వారి వద్ద మూడు బ్యాగులలో సుమారు 16 కిలోల గంజాయి లభ్యమైనట్లు తెలిపారు. వీరు ఒడిశా నుంచి గంజాయిని కొరియర్లుగా వ్యవహరిస్తూ ట్రైన్‌లో ముంబాయినకు తరలించేందుకు ట్రాన్స్‌పోర్టర్లుగా పని చేస్తున్నట్లు గుర్తించారు. ముంబాయికి చెందిన విక్కి రాజేంద్రనాయుడు, ఇర్షాద్ అహమ్మద్‌తో పాటు లక్ష్మి బబ్లూ,సౌరాస్య అనే మహిళను కూడా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. గంజాయి విలువ సుమారు 40వేలు పైచిలుకు ఉంటుందని చెప్పారు. గతంలో ఇదే తరహాలో 8 మంది ట్రాన్స్‌పోర్టర్లును అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఒడిశా గంజాం జిల్లా బరగడ గ్రామానికి చెందిన సింహాచల గమాంగ అనే వ్యక్తి వీరికి గంజాయి ప్యాకెట్లును అందించినట్లు వీటిని ముంబాయిలో ఉన్న ఫరూక్ అనే వ్యక్తికి అందించనున్నట్లు చెప్పారు. ఇలా తరలించేందుకు గాను వీరికి కిలోకి వెయ్యి రూపాయలు చొప్పున చెల్లిస్తారని చెప్పారు. వీరిపై మాదక ద్రవ్యాల చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా హిందీ దివస్ వేడుకలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో హిందీ దివస్ సందర్భంగా రాజేంద్రసింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, డైరెక్టర్ రమణమూర్తి, ప్రిన్సిపాల్ బిబి పండా, మేనేజర్ ప్రమోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియంస్కూల్‌లో హిందీ దివస్ వేడుకలు నిర్వహించారు. దేవనాగరి లిపిలో ఉండే భాషను రాజ భాషగా గుర్తిస్తూ 1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ ఆమోదించిందని స్కూల్ చైర్మన్ దక్షత కృష్ణమూర్తిరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో కెల్వస్, త్రిష, లక్ష్మి నర్సింహరెడ్డి, సురేష, శరత్, శాంతిప్రియ, వర్షిణి, పద్మజ, రాజ్యలక్ష్మి, యోగిత, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం పద్మవల్లి ఆధ్వర్యంలో హిందీ దివస్ వేడుకలు నిర్వహించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు సందర్భంగా హెచ్‌ఎం శేషగిరిరావు ఆధ్వర్యంలో హిందీ ఉపాధ్యాయుడు నరేంద్రనాథ్ పట్నాయక్‌ను విద్యార్థులు సన్మానించారు.

## బెల్లుపడ వరదగట్టు వెంటనే నిర్మించాలి

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



బెల్లుపడ బాహుదానది వరదగట్టు వెంటనే నిర్మించాలని జనసేన నాయకులు దాసరి రాజు కోరారు. ప్రతిఏటా వరదగట్టు దెబ్బ తినడం వల్ల సుమారు 1800 ఎకరాలకు పంట ముంపునకు గురౌతుందని చెప్పారు. గట్టు తెగి 8 సంవత్సరాలు దాటినా ఇంత వరకు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చెప్పారు. తక్షణమే న్యాయం చేయకపోతే రైతులతో శాంతియుత పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం శేఖర్, భాస్కర్, సంతోష్, కళియా, కామేష్, పద్మనాభం, యాదవరెడ్డి, సింహాచలం, మోహన్, గౌతమ్, చంటి, రాజు, వెంకటేష్, తమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టయోటా కిర్లోస్కర్ మోటార్ వాహనాల ధరల ప్రకటన

బలగ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

టయోటా కిర్లోస్కర్ మోటార్ (టికేఎం) తన సరికొత్త టయోటా అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ధరల ప్రకటన ప్రారంభించింది. మొత్తం వాహన శ్రేణి ధరలను దశల వారీగా ప్రకటిస్తుందని ముందుగా నాలుగు టాప్ గ్రేడ్ వాహనాల ధరలను అందుబాటులో ఉంచిందని టికెఎం సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ చెప్పారు. జూలై ప్రారంభంలో ఈ సరికొత్త ఎస్యూవీని ఆవిష్కరించామని, అదే సమయంలో బుకింగ్‌లను కూడా ప్రకటించినట్టు చెప్పారు. టయోటా వారి సుస్థిరమైన మొబిలిటీ సమర్పణల్లో ఒకటిగా, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ టయోటా వారి ప్రసిద్ధ గ్లోబల్ ఎస్యూవీ లైనెప్ బోల్డ్, అధునాతన స్టైలింగ్‌తో వచ్చిందని ఆయన వివరించారు.

## ఏరియా ఆసుపత్రి వైద్యులతో అవగాహన సదస్సు

రేగిడి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గం రాజాం ఏరియా ఆసుపత్రి వైద్యులతో ఎమ్‌ఎంస్ జిల్లా మేనేజర్ నజీర్ హుస్సేన్ 108 అంబులెన్స్ సేవలు ఉపయోగించుకునే విధానం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు. జిల్లా మేనేజర్ నజీర్ హుస్సేన్ మాట్లాడుతూ రాజాం నియోజకవర్గం రేగిడి, వంగర, సంతకవిటి, రాజాం మండలాల్లో 108 సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. గర్భిణీ స్త్రీలకు చెకప్ కోసం పురిటి నొప్పుల సమయంలో 108 అంబులెన్స్ సేవలు ఉపయోగించుకునే విధానం ఆశ కార్యకర్తలకు మరియు హెల్త్ కేర్ వర్కర్స్‌కు మీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలి కావున వారికి గుర్తు చేశారు. కావున ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. హాస్పిటల్స్‌లో ఎటువంటి ఎమర్జెన్సీ పేషెంట్స్ జిల్లా హాస్పిటల్స్‌కి మెగ్రెన్ వైద్యం కోసం పంపవల్సి వచ్చినప్పుడు 108 అంబులెన్స్ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే అప్పుడే పుట్టిన లేక నెల రోజుల లోపు చిన్న పిల్లలకు ఎటువంటి మెడికల్ ఎమర్జెన్సీ సంభవించినా వారి కోసం ప్రత్యేక నియోనేటల్ 108 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యప్రకాశరావు, చిన్నపిల్లల డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజేష్, డాక్టర్ మహేష్, ఓ.పి. సాయి షణ్ముఖ, అలాగే 108 సిబ్బంది మీసాల ఈశ్వరరావు, రవికుమార్ అరసాద శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 13 జిల్లాల్లో ఉన్న గ్రంథాలయాలు అభివృద్ధి చేయాలి

ఆమదాలవలస, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



అమరావతిలో బుధవారం రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు అధ్యక్షతన రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ 13 జిల్లాల్లో ఉన్న గ్రంథాలయాలు అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని మన ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థ మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయడం జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో విద్యాశాఖ చీఫ్ సెక్రటరీ, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్, రాష్ట్ర గ్రంథాలయం సెక్రటరీ, శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయం చైర్మన్ సువ్వారి సువర్ణ, మిగిలిన 12 జిల్లాల చైర్మన్‌లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## తాగునీటికి అధిక ప్రాధాన్యత

వీరఘట్టం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తుందనీ, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి దమలపాటి వెంకటరమణ నాయుడు అన్నారు. బుధవారం తన సొంత గ్రామం చిదిమిలో వీధివీధికి మంచినీటి కొళాయి పనులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న మంచినీటి కొళాయిలను నాలుగు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలన్నదే తమ అభిమతమని ఆయన అన్నారు. తమ గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా సహకరిస్తున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, జెడ్పీటిసి జంపు కన్నతల్లికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దమలపాటి ఉమామహేశ్వరరావు,ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తప్పవు



వీరఘట్టం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

వీరఘట్టం మేజర్ పంచాయతీలో పారిశుద్ధ్యం లోపించకూడదని, లేదంటే చర్యలు తప్పవని డివిజనల్ పంచాయతీ అధికారి పి.సత్యన్నారాయణ అన్నారు. బుధవారం పంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రస్తుతం అంటు వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా పారిశుద్యంపై మరింత దృష్టి కనబర్చాలన్నారు. అనంతరం ఎస్‌డబ్ల్యుపిసిని పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈయనతో పాటు పంచాయతీ ఇఒ వి.రామచంద్రరావు వున్నారు.

## కార్మికుల వేతనాలు సవరించాలి

సీతంపేట,ప్రభాతవార్త సెప్టెంబర్ 14ః



కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్,స్కీమ్ వర్కర్స్,షాప్ ఎంప్లాయిస్,రైస్‌మిల్ కార్మికులు,ఆర్‌టిసి కార్మికులతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు వేతనాలు తక్షణమే సవరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దావాల రమణారావు డిమాండ్ చేసారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించాలన్నారు.కనీస వేతన సలహా బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలన్నారు .ఇతర గ్రేడ్‌లకు ఆపైన వేతనాలు నిర్ణయించి అమలు చేయాలన్నారు.స్కీమ్ కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు,గ్రాట్యూటీ,రిటైర్మెంట్ బెనిఫిట్స్,అమలుచే యాలన్నారు. కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఈ నెల 20వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సిఐటియు మండల సవ న్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో అధ్యక్షులు ఎస్ సురేష్,ఎం కాంతా రావు,కార్యవర్గ సభ్యులు ఏ పార్వతీ,ఏ దర్శిని,ఏ లక్ష్మి,ఎస్ మాలతీ,ఎన్ రొయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్స్ పోస్టులకు ఇంటర్వ్యూలు



సీతంపేట,ప్రభాతవార్త సెప్టెంబర్ 14ః

ఐటిడిఎ పరిధిలోని ఇచ్ఛాపురం,సారవకోట,కొత్తూరు ప్రాజెక్టల పరిధిలో అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్,మినీ అంగన్‌వాడీ వర్కర్ పోస్టులకు సంబంధించి స్థానిక ఐటడిఎ కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.బుధవారం ఐటిడిఎ పీవో బి నవ్య ఆధ్వర్యంలో 14 అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీటిలో 5 అంగన్‌వాడీ వర్కర్స్ పోస్టులకు ఒకరు,7 హెల్పర్ పోస్టులకు 4గురు,2 మినీ అంగన్‌వాడీ వర్కర్స్ పోస్టులకు 1రు ఎంపికయ్యారు.ఈ ఎంపిక ప్రక్రియలో ఐటిడిఎ పీవోతో పాటు ఐసీడిఎస్ పీడి అనంతలక్ష్మి,టెక్కలి ఆర్డీఓ జయరాం,టెక్కలి డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ డా.గణపతిరావు,కొత్తూరు,సారవకోట,ఇచ్ఛాపురం సీడిపీవోలు విమలారాణి,సౌగారాణి సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## డేవిడ్ రాజు కుటుంబానికి అండగా ఇడిఎస్‌ఎ

కవిటి,సెప్టెంబరు14ప్రభాతవార్త:



డేవిడ్ రాజు కుటుంబానికి అండగా ఈదుపురం డిఫెన్స్ సర్వీస్ ఆసోషియేషన్ అండగా నిలిచిన సంఘటన బుధవారంనాడు చోటుచేసుకుంది.కవిటిమండలం కుసుంపురం పంచాయితీ కళింగపట్నం గ్రామానికి చెందిన డేవిడ్‌రాజు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ అనకాపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.దీంతో పరిస్థితిని గమనించిన ఈదుపురం డిఫెన్స్ సర్వీస్ ఆశోషియేషన్ వారు ఆ కుటుంబానికి అండగా నిలవాలంటూ బుధవారంనాడు పదివేలరూపాయిల ఆర్థిక సహకారం అందించారు.ఈ కార్యక్రమములో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పట్టువర్ధనం, బాగేంపేట ప్రజలకు 108 సేవలపై అవగాహన



వంగర, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

వంగర మండలంలోని బాగేంపేట, పట్టువర్దనం గ్రామాల్లో ప్రజలకు 108 సేవలపై 108 సిబ్బంది జగదీష్, సంతోష్‌లు బుధవారం అవగాహన కలుగజేశారు. వర్షాలు ఉధృతంగా పడడం, వాతావరణ మార్పుల వల్ల ఈ సీజన్‌లో అనేక రకాలైనటువంటి వ్యాధులు ప్రబలుతాయని, ఎలాంటి వ్యాధుల బారిన పడిన వెంటనే 108కి సమాచారం ఇచ్చినా తక్షణమే ఆదుకోవడం జరుగుతుందని వారన్నారు. వ్యాధులు విస్తృతంగా ప్రబలే ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా, విషసర్పాలు కాటువేసినా, తేలుకాటు, డయేరియా, మలేరియా, కంటి సమస్యలు కొరకు గర్భిణీ సేవల్లో, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తేటప్పుడు తప్పక 108 సేవలు విరివిగా వినియోగించుకోవాలని ఆ గ్రామ ప్రజలకు మండల ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన మండల విప్ ప్రతినిధి తెంటు జోగినాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 108 సేవల గురించి వివరించారు. మన గ్రామాలను అనారోగ్య రహిత గ్రామాలుగా చేసుకుందాం, ఏ అత్యవసర సమయంలో అయినా 108కి కాలు చేసి మన ఆరోగ్యాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ప్రజలు, 108 సిబ్బంది జగదీష్, సంతోష్, ఆశా కార్యకర్త నాగరత్నం పాల్గొన్నారు.

## గొదలాంలో పారిశుద్ధ్యం



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండలంలోని బోరుభద్ర పంచాయతీ గొదలాం గ్రామంలో బుధవారం పారిశుద్ధ్యం కార్యక్రమం చేపట్టారు. జగనన్న స్వచ్ఛసంకల్పం కార్యక్రమంలో భాంగా సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో కాలువలో మురికిని తొలగించారు. అలాగే గ్రామం పరిసరాలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి లక్ష్మయ్య, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## ఉచిత వైద్యశిబిరాలు వినియోగించుకోవాలి



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావులు అన్నారు. బుధవారం స్థానిక హడ్కో కాలనీ మండపం వద్ద నిమ్మాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ఉచిత వైద్య సదుపాయాలు అందుతున్నాయన్నారు. ఈ శిబిరంలో 123 మందికి వైద్య పరీక్షలు జరిపారు. వీరందరికీ వివిధ పరీక్షలు జరపగా ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవని వైద్య సిబ్బంది గుర్తించారు. ఈ శిబిరంలో కల్లి విశ్వనాధరెడ్డి, పంచాయతీ ఇఓ యోగేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ పాగోటి శంకరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## సామాజిక తనిఖీ బృందానికి రికార్డులు అందజేయాలి

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



సామాజిక తనిఖీ బృందానికి సంబంధిత శాఖల సిబ్బంది రికార్డులు తప్పనిసరిగా అందజేయాలని డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ ఆవరణలో ఉపాధిహామీపై సామాజిక తనిఖీ బృందం ఇటీవల నిర్వహించిన తనిఖీలపై ప్రజావేదిక నిర్వహించారు. పశుసంవర్ధకశాఖ అధికారులు తనిఖీ బృందానికి రికార్డులు అందజేయకపోవడంపై ఆయన గుర్తించారు. 2019 ఏప్రిల్ నుంచి 2022 మార్చి వరకు సుమారు 47 కోట్ల రూపాయలు పనులకు గాను తనిఖీ బృందం 38 పంచాయతీల్లో 20 మంది డిఆర్‌పిలు తనిఖీలు నిర్వహించారు. పలు సమస్యలను ప్రజావేదిక ముందుకు డిఆర్‌పిలు తీసుకు వచ్చారు. సరియాబొడ్డపాడు పంచాయతీలో 400మొక్కలకు గాను 82 మొక్కలు మాత్రమే ఉన్నట్లు తనిఖీ బృందం గుర్తించారు. అలాగే లకందిడ్డి పంచాయతీలో 300 మొక్కలకు గాను మూడు మొక్కలు మాత్రమే ఉన్నట్లు తనిఖీ బృందం గుర్తించారు. ఐదు రోజుల నుంచి 7 రోజుల్లోపు తిరిగి మొక్కలన్నీ వేయాలని సాంకేతిక సహాయకులకు, క్షేత్రసహాయకులకు పీడీ ఆదేశించారు. వైఎస్సార్ క్రాంతిపథం ద్వారా వేసిన మొక్కలు కూడా పూర్తిస్థాయిలో లేకపోవడాన్ని బృందం గుర్తించారు. ఈ ప్రజావేదిక కార్యక్రమంలో ఎంపిపి రోణంకి ఉమా, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, రోణంకి మల్లేశ్వరరావు, సీనియర్ వైసిపి నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, సంపతిరావు హేమసుందరరాజు, ఎపిడిలు గోపాలకృష్ణ, శైలజ, ఎస్ఆర్‌పి గోవిందరావు, ఎపిఓ హరిప్రసాద్, ఇసి రాంబాబు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## మినీ మత్స్యకార సెంటర్‌లపై అవగాహన

సంతబొమ్మాళి,సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మత్స్యకారులకు ఆదుకోవాలని ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో నెలకొల్పిన మినీ ఫిష్ రిటైల్ అవుట్‌నెట్ సెంటర్లు సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసుకోవడం కోసం సమావేశం నిర్వహించారు. సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర గ్రామంలో శ్రీజగన్నాథ స్వదేశీ మత్స్యకార సహకార సంఘం పెద్దలు, మత్స్యకారులుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సమావేశం మత్స్యశాఖకు చెందిన పలాస సహాయ సంచాలకులు వై.సత్యన్నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. మినీ మత్స్యకార సెంటర్‌ల నిర్వహణ, విధి విధానాలును తెలిపారు. అర్హులైన మత్స్యకారులు ఈ అవకాశంను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో టెక్కలి మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ధర్మరాజుపాత్రో మరియు అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ హిరమండలంనకు చెందిన రవికుమార్, గ్రామ మత్స్య సహాయకులు నరేష్, సొసైటీ అధ్యక్షులు అనంతు ఉమాపతి, అనంతు హన్నూరావు, ఇతర సంఘసభ్యులు పాల్గొన్నారు.

## స్వర్గీయ గోగుల చెల్లంనాయుడు జ్ఞాపకార్థం



కొత్తూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

కొత్తూరుకు చెందిన గోగుల వరప్రసాదనాయుడు తన తండ్రి స్వర్గీయ గోగుల చెల్లంనాయుడు జ్ఞాపకార్థం మండలంలోని గూనభద్ర ఆర్అండ్ఆర్ నిర్వాసిత కాలనీలో నిర్మాణం జరుగుతున్న శ్రీవన మహాలక్ష్మిదేవి ఆలయానికి ముందు భాగం మొత్తం గ్రిల్ ఏర్పాటుకు లక్ష రూపాయలు విరాళంగా అందించినట్లు బుధవారం స్థానిక సర్పంచ్ పెదకోట సాధుబాబు మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు 'ప్రభాతవార్త'కు తెలిపారు. అలాగే అమ్మవారి దేవాలయం నిర్మాణానికి పాదలి, సుభలయ ఆర్అండ్ఆర్ కాలనీ గ్రామానికి చెందిన సాసుపల్లి శాంతారావు కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణం కోసం తొలి విరాళంగా గతంలో 100 సిమెంట్ బస్తాలు ఇచ్చారని ఇప్పుడు ఆలయ గోపురం ఎంట్రన్స్‌లో రాతి ద్వారం ఏర్పాటుకు 40వేల రూపాయలు ప్రకటించినట్లు కమిటీ సభ్యులు మరో ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంలో సింహ భాగం ఆర్థికసహాయాన్ని అందించిన ఇరువురి కుటుంబాలకు ఆ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని సర్పంచ్ సాధుబాబు మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కోరారు.

## కొత్తూరులో వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించిన వైకాపా నేతలు

కొత్తూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు వికలాంగులు, భవన నిర్మాణ కార్మిక కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహం సందర్భంగా వైఎస్సార్ కళ్యాణమస్తు మరియు వైఎస్సార్ షాదీతోపా పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమాన్ని చేపట్టి మేనిఫెస్టోలో 98.55 శాతం హామీలు అమలు చేసిన సందర్భంగా అన్ని వర్గాల వారు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి కృతజ్ఞతగా మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, ఎంపిసి చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్‌నాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, జెడ్పీటిసి ప్రతినిధి కామక త్రినాధరావు, కొత్తూరు ఎంపిటిసి ప్రతినిధి గండివలస ఆనందరావు, మెట్టూరు వైకాపా యువనేత బూర్లె శ్రీనివాసరావు, పారాపురం ఎంపిటిసి వి.లక్ష్మినారాయణ, వైకాపా నేతలు సిరిపురం లక్ష్మణరావు, వరహ లింగం, పంకజ్‌దాస్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## రైతులు విధిగా ఈపంట నమోదు ఈకేవైసి చేసుకోవాలి

మెళియాపుట్టి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



రైతు భరోసా కేంద్రం మెళియాపుట్టిలో బుధవారం గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి దానకర్ణుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్, వ్యవసాయ సంచాలకులు, పలాస ఎల్.మధుబాబు పాల్గొన్నారు. ఈ నెల 25 వరకు ఈపంట నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ఈ సమయంలోపల రైతులందరూ విధిగా ఈపంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఉద్యాన, పట్టు పరిశ్రమ, ఫారెస్ట్ ప్లాంట్స్ మొదలగు అన్ని పంటలను కూడా ఈపంటలో నమోదు చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లో కూడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులు గమనించాలని కోరారు. వారం రోజుల్లో పొటాష్ ఎరువు కూడా రైతు భరోసా కేంద్రాలకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈపంట నమోదు చేసుకున్న రైతులు విధిగా వేలిముద్రలు కూడా వేయాలని మీరు వేసిన పంటలను ఒకసారి సరి చూసుకుని ధృవీకరించుకోవాలని కోరారు. అలాగే గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ కూడా విధిగా తమ పరిధిలో ఉండే రైతులందరికీ ఈ విషయాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్.మధుబాబు, మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

సంతకవిటి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మండలం మండాకురిటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాష తెలుగును గౌరవించి హిందీ, ఇంగ్లీష్ భాషలపై కూడా దృష్టి సారించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు హిందీ భాష పుస్తకాలు, ఇతర వస్తువులు అందజేశారు. ఈ పాఠశాల నుంచి హిందీ భాషపై విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముల్లు చిన్నంనాయుడు, గజపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వినాయక నిమజ్జనం

కంచిలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక స్టేట్‌బ్యాంక్ వీధి ఎస్సీ వీధికి దగ్గరలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జనోత్సవ కార్యక్రమం ఘనంగా జరుపబడింది. బుధవారం నిమజ్జన కార్యక్రమం స్టేట్‌బ్యాంక్ నుంచి మెయిన్‌రోడ్డు కూడలి మీదుగా మఠంకంచిలి, రైల్వేస్టేషన్ కేశవ దాబా నుంచి సాగరం వరకు ఘనంగా ఊరేగించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో మేళతాళాలు, యువకులు నృత్యాలతో హోరెత్తించారు. ఈ నిమజ్జన కార్యక్రమానికి స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మిడి రాందాసు అన్నసంతర్పణ కార్యక్రమంకు ఆర్థిక సహాయం అందజేశారు



శిలగాం సింగు వలస ఎఫ్ సిఐ గోడౌన్ సెంటర్ దగ్గర కొడాలినాని దిష్టిబొమ్మ దగ్ధం ఈ కార్యక్రమంలో గోండు శంకర్ టీడీపీ సీనియర్ నాయకులు కంచు దశరథ మండల తెలుగు దేశం పార్టీ ప్రదాన కార్యదర్శి భైరి నరేష్ భైరి వానిపేట సర్పంచ్ మరియు మండల టీడీపీ నయకులూ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

# ధనుష్ 'నేనే వస్తున్నా'

తమిళస్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం తన సోదరుడు, విలక్షణ దర్శకుడు సెల్వరాఘవన్ దర్శకత్వంలో 'నానే వరువేన్' చిత్రాన్ని చేసిన సంగతి తెలిసిందే.. తాజాగా షూటింగ్ పూర్తిచేసుకున్న ఈచిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది.. విడుదలకు రెడీ అయ్యింది. కాగా ధనుష్ , సెల్వ రాఘవన్ కలయికలో వస్తున్న నాల్గవ చిత్రమిది.. యోగి బాబు, ఇందుజా రవిచంద్రన్, ఎల్లి అవ్రామ్ నటించారు.. కలైపులి ఎస్ థాను నిర్మిస్తున్న ఈచిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అంది స్తున్నారు. ఈచిత్రం తెలుగులో 'నేనే వస్తున్నా' పేరుతోరిలీజ్ చేయనున్నారు. ఈచిత్రాన్ని తెలుగులో అగ్ర నిర్మాణ





సంస్థ గీతా ఆర్ట్స్ సమర్పిస్తున్నట్టు అధికారికంగా ప్రకటించింది.. ఈసందర్భంగా కలైపులి ఎస్. థాను,గీతా ఆర్ట్స్ అధినేత ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌ను కలిశాను.. నేనే వస్తున్నా చిత్రం సెప్టెంబర్ నెలలోనే విడుదల కానుంది..

# 'సకల గుణాభిరామ'..

బిగ్‌బాస్ ఫేమ్ విజె సన్నీ, ఆషిమా హీరోహీరోయిన్లుగా శ్రీనివాస్ వెలిగొండ దర్శకత్వంలో సంజీవ్‌రెడ్డి నిర్మించిన చిత్రం 'సకల గుణాభిరామ'.. ఈచిత్రానిన సెప్టెంబర్ 16న ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఆదినారాయణ ఎస్‌కె ఎంఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నారు.. ఈసంధ్బంగా నటులు సోహైల్, మానస్, జెస్సి , హమీద, యాంకర్ రవి యూనట్ సభ్యులు పాల్గొన్నారు..సోహైల్ మాట్లాడుతూ, ఈచిత్రం కచ్చితంగా హిట్ అవుతుందన్నారు.




ప్రేక్షకులు అందరూ చూడాలని అన్నారు.. ఇలాంటి చిత్రాలు విజయం సాధించితే మరిన్నిచిత్రాలు ప్రేక్షకుల ముందుకు వస్తాయన్నారు.. ఈచిత్రాన్ని అదరించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, చిన్న చిత్రాలు రిలీజ్‌కు చాలా ఇబ్బంది పడుతున్నాయని, కానీ మా నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈచిత్రాన్ని నిర్మించారన్నారు.. కార్యక్రమంలో యాంకర్ రవి, జెస్సి, నటుడు మానస్, హీరోయిన్ ఆషిమా, డిస్ట్రిబ్యూటర్ ఆదినారాయణ , హీరో సన్నీ తదితరులు మాట్లాడారు.

# 'బాక్సు బద్దలౌద్ది'..

చందన మూవీస్ బ్యానర్‌లో సీడీ నాగేంద్ర నిర్మాతగా, తల్లాడ సాయికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం బాక్సు బద్దలౌద్ది.. వివేకానంద విక్రాంత్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, సుధాన్‌కుమార, ప్రవీణ్, ప్రధానతారాగణంగా ఈసినిమా తాజాగా తుమ్మపల్లి బర్త్‌డే సందర్భంగా షూటింగ్ ప్రారంభమైంది.. నిర్మాతలమండలి ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ క్లాప్ ఇచ్చారు. మరో ప్రధానకార్యదర్శి మోహన్ వడ్లపట్ల కెమెరా స్విచ్చాన్‌చేశారు.



ఎస్.కుమారస్వామి మొదటిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు.. తాజాగా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది.. ఈచిత్రం షూటింగ్ నిర్విరామంగా 35 రోజులపాటు కొనసాగనుంది.. దర్శకుడు మాట్లాడుతూ, కరోనా అనంతరం సినిమా పరిశ్రమలో నెలకొన్న సంఘటనల ఆధారంగా ఒక ఫిల్మ్ మేకర్ కలను సినిమా రూపంలో చూపించబోతున్నామన్నారు.. రామానాయుడుగారి ఆలోచన విధానంలో ఉన్న ఆర్కేనాయుడు అనే పాత్రలో నిర్మాత తుమ్మపల్లి గారు నటించటం చాలా సంతోషంగా ఉందన్నారు.. తుమ్మలపల్లి రామసత్యనారయణ మాట్లాడుతూ, నిజజీవితంలో నిర్మాతగా ఉన్న తనను ఈ సినిమాలో ముఖ్యమైన పాత్రలో దెరపైకి తీసుకువస్తున్న సినిమా బృందానికి శుభాభినందనలు అని అన్నారు. హీరో వివేకానంద్ విక్రాంత్ మాట్లాడుతూ, సినిమా లో సినిమా తీయటమే కాన్సెప్ట్ ఇప్పటికీ ఎవర్‌గ్రీన్ అన్నారు. కార్యక్రమంలో సుధాన్ కుమార్, పెరుమాళ్ల ప్రవీణ్, సతీష్, చరణ్, శశి తదితరులు పాల్గొన్నారు.

# 'మాస్ మహారాజా'తో బ్యూటీ!





మాస్ మహారాజా రవితేజ కొత్త చిత్రం గురించి తెలిసిందే.. కెమెరా మెన్ కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రానికి దర్శకత్వం వహించ నున్నారని తెలిసింది..తాజా అప్‌డేట్ ప్రకారం చిత్రంలో అను పమ పరమేశ్వరన్ నటించనుందని తెలిసింది. కాగా అనుపమ కార్తికేయ2 సక్సెస్ తర్వాత ఈ చిత్రంతో రాబోతోంది.. అనుపమ పరమేశ్వరన్‌న 'రౌడీ బాయ్స్'తో ఒక రకమైన మేకోవర్ చేసి తన లిప్‌లాక్‌తో మంచి టాక్‌తో ఉన్న ఆమెకు యూత్‌లో అంతకుమించి ఫాలోయింగ్ సంపాదించుకున్న సంగతి తెలిసిందే.

# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా..



నాచురల్‌స్టార్ నాని హీరోగా, మరోనాచురల్ స్టార్ హీరోయిన్ నజ్రియా ఫహద్ హీరోయిన్‌గా రూపొందిన చిత్రం 'అంటే సుందరానికి'.. వివేక్ ఆత్రేయ తెరకెక్కించారు. మంచి అంచనాల మధ్య వచ్చిన ఈచిత్రం భారీ వసూళ్లు సాధించింది.. ఓవర్సీస్ లో హిట్ అయ్యింది. తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో రిలీజైంది.. ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా టెలికాస్ట్ అవ్వటానికి రెడీ అయ్యింది.. ఈచిత్రం శాటిలైట్ హక్కులను జెమినీ ఛానల్ సొంతం చేసుకుంది.. ఈచిత్రాన్ని అతి త్వరలో ప్రసారంచేయనున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది.




# స్టార్ హీరోతో సెల్ఫీ ...సంతోషం



రష్మిక మందన్నా ఇపుడు తెలుగు, తమిళంలో పాటు హిందీలో కూడ బిజీగా ఉంది.. కాగా తమిళంలో విజయ్ సరసన 'వారసుడు'చిత్రంలో నటించటం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేసింది. ఈమేరకు ఫొటోలను షేర్ చేసింది.. దిల్ రాజు నిర్మాణంలో వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ఈచిత్రం రూపొందుతోంది.. షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది.. కాగా చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుందని తెలుస్తోంది. తాజాగా ఈచిత్రం షూటింగ్ లో విజయ్‌తో ఆమె దిగిన సెల్ఫీ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది.. కాగా స్టార్‌హీరో విజయ్ తో సెల్ఫీతో ఆమెలో సంతోషం కన్పించింది.. కెరీర్ పరంగా చూస్తే రష్మిక తెలుగు, తమిళంలో రూపొందుతున్న వారసుడు,పుష్ప 2లో ఆమె శ్రీవల్లి గా అలరించనుంది.. ఇదిలా ఉండగా హిందీ లో కూడ నటిస్తోంది. అంతేకాదు పలు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయని తెలిసింది.

# బాలీవుడ్‌లో హాట్ టాపిక్..!

బాలీవుడ్ స్టార్ భామ కత్రినా కైఫ్ సోదరుడు సెబాస్టియన్‌తో ఇలియానా ఫ్రెండ్‌షిప్, సాన్నిహిత్యం కొద్దిరోజులుగా బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.. కాగా గత జూలైలో కత్రిన పుట్టినరోజు వేడుకలోకత్రినా భర్త, నటుడు విక్కీ కౌశల్, ఇలియానా బృందం మాల్దీవుల్లో, సెబాస్టియన్‌తో కలిసి ఎంజాయ్ చేసిన ఫొటోలు వైరల్ అయిన సంగతి విదితమే.. వెకేషన్ స్నాప్‌లు వైరల్‌గా మారిన



అనంతరం..ఇలియానాతో..కత్రినా..స్నేహం..పై..రకరకాల..ఊహాగానాలు..వచ్చాయి....అంతేకాకుండా కత్రినా సోదరుడు, మోడల్ అయిన సెబాస్టియన్‌తో ఇలియానా సన్నిహితంగా మెలుగుతోందని దీని కారణఃగా ఇలియానా, కత్రినా దగ్గరై స్నేహానికి దారితీసిందని బాలీవుడ్‌లో టాక్ విన్పిస్తోంది.. ఇదిలా ఉండగా తన పెళ్లి కోసం ఇలియానా షాపింగ్‌లు చేస్తూ బిజీగా ఉందని కూడ అంఉటన్నారు..

# థియేటర్లలోకి రాబోతున్న 'అం అః'

ఆడియెన్స్‌ను ఆకట్టుకోవటం.. థియేట ర్లకు రప్పించటం చాలా కష్టంగా మారిం ది.. డిఫరెంట్ కంటెంట్ ఉంటే తప్పా ప్రేక్షకులు సినిమాలను ఆదరి ంచంటం లేదు. ఇలాంటి తరుణంలోనే డిఫరెంట్ టైటిల్ నేటితరం ఆడియెన్స్ కోరుకునే థ్రిల్లింగ్ సబ్జెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది 'అం అః'. మునుపెన్నడూ చూడని డిఫరెంట్ కథతో డైరెక్టర్ శ్యామ్ మండల ప్రయోగం చేస్తున్నా రు. సుధాకర్ జంగం, లావణ్య హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. రంగస్థలం మూవీ మేకర్స్, శ్రీ పద్మ ఫిలిమ్స్ బ్యానర్లపై జోరిగె శ్రీనివాసరావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సందీప్‌కు మార్ కంగుల సంగీతం అందిస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా రీసెంట్‌గా ఈ మూవీ పోస్టర్ నీ మనసే నాదని ..వీడియో సాంగ్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకున్న సంగతి తెలిసిందే..మూవీ నుంచి వచ్చిన టీజర్ అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.. సస్పెన్స్ కు తోడు రొమాంటిక్ సన్నివేశాలు యూత్‌ఆడియెన్స్ మెచ్చే అంశాలతో రూపొందిన ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ తాజాగా ప్రకటించారు. సెప్టెంబర్ 16న రిలీజ్ చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.



# హీరో సాయిరామ్ శంకర్ బర్త్‌డే

యంగ్ హీరో సాయిరామ్ శంకర్ హీరోగా తెరకెక్కిస్తున్న చిత్రం 'వేయి దరువేయి'.. సినిమా కార్యాలయంలో ఆయన బర్త్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి.. శంకర్ పిక్చర్స్ సమర్పణలో సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సాయిరామ్‌శంకర్, యషా శివకుమార్ జంటగా నవీన్ రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పొత్తూరు నిర్మిస్తున్న చిత్రం వెయ్ దరువెయ్... హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈసినిమాలో సాయిరామ్‌శంకర్‌కు జోడీగా యషా శివకుమార్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సునీల్,సత్యం రాజేష్ కీలకపాత్రల్లో నటిస్తునాన్నరు..తాజాగా హీరో



సాయిరామ్‌శంకర్ పుట్టినరోజువేడుకను ఘనంగా నిర్వహించారు.. నిర్మాత దేవరాజు మాట్లాడుతూ, ఇప్పటికే ఈచిత్రం టాకీపార్ట్ షూటింగ్ పూర్తయిందన్నారు. ప్రస్తుతం ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నారు.. ఈసినిమా రషెస్ చూశాక సినిమా సూపర్‌హిట్ అవుతుందనే నమ్మకం వచ్చిందన్నారు. హీరో సాయిరామ్ శంకర్ మాట్లాడుతూ, ఈసినిమా చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. దర్శకుడు నవీన్‌రెడ్డి మాట్లాడుతూ, సాయిరామ్‌శంకర్ అద్భుతంగా నటించారన్నారు..నిర్మాత సపోర్ట్ చేస్తూ ఖర్చువిషయంలో వెనుకాడలేదన్నారు. ఈసినిమాను చాలా బాగా తీర్చిదిద్దుతున్నామని, మరిన్ని విశేషాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

# మాస్ ప్రాజెక్టుగా 'దసరా'

నాచురల్‌స్టార్ నాని హీరోగా నటిస్తున్న తాజా భారీ చిత్రం 'దసరా'..ఈచిత్రంపై మొదటి నుంచి భారీ అంచనాలు ఏర్పడ్డాయి... దర్శకుడు ఓదెల శ్రీకాంత్ తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం పాన్ ఇండియా ప్రాజెక్టుగా తెరకెక్కుతోంది.. నాని కెరీర్‌లో బిగ్గెస్ట్ మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది.. ఈసినిమాపై ఎప్పటికపుడు మంచి ఎగ్జయిటింగ్ అప్‌డేట్స్ సినిమాపై మంచి అంచనాలు పెంచుతున్నాయి.. ఇపుడు మరో ఇంట్రెస్టింగ్ బజ్ విన్పిస్తోంది. ఈచిత్రం ఆల్‌రెడీ నాని కెరీర్‌లోమోస్ట్‌ప్రెస్టీజియస్ ప్రాజెక్టుగా తెరకెక్కుతుండగా, థియేట్రికల్ బిజినెస్ కూడ ఆ స్థాయిలోనే ఓవరాల్‌గా జరుగుతున్నట్టు తెలిసింది. ఈసినిమాపై అయితే నాని కెరీర్‌లోనే అత్యధిక రేట్‌కు ఈసినిమా హక్కులు అమ్ముడుపోయినట్టు సమాచారం.. కాగా ఓపెనింగ్స్‌కూడ సాలిడ్‌గా ఉంటాయని అంటున్నారు..



# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



పార్వతీపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

పార్వతీపురం పురపాలక సంఘం పరిధిలో గల ప్రజానీకం దశాబ్దాల కాలంగా తాగునీటి సదుపాయం లేక ఎంతో ఇబ్బంది పడుతున్న విషయం గతంలో 2019 సార్వత్రిక ఎన్నికల ముందు ఈ ప్రాంతానికి వచ్చిన ఆనాటి ప్రతిపక్ష నేత నేటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి ఈ ప్రాంత మేదావులు తీసుకురాగా అదికారంలోకి వచ్చిన వెంటనే మన ప్రాంత ప్రదాన సమస్యలపై దృష్టిసారించిన సిఎం ఒక్కొక్కటిగా సమస్యలు అన్నిటికీ శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందని అందులో భాగంగానే బైపాస్ రహదారి ఉన్న నిర్మాణం, ఎస్వీడి ఎయిడెడ్ డిగ్రీ కళాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల మార్చ డం, ప్రత్యేక జిల్లా ప్రకటించడం, నేడు పార్వతీపురం ప్రాంత ప్రజల మంచి నీటి ఎద్దడి సమస్య నివారణకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ 63 కోట్ల రూపాయల నిధులతో 12 వేల ఇంటి ఇంటి కొళాయి కనెక్షన్లు కల్పిస్తూ సమగ్ర తాగునీటి సదుపాయం కార్యక్రమంనకు శంకుస్థాపన చేసుకోవడం మన అదృష్టం అని కార్యక్రమానికి అద్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బుధవారం మద్యాహ్నం పార్వతీపురం పురపాలక సంఘంలో సమగ్ర తాగునీటి సరఫరా అభివృద్ధి కార్యక్రమం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమ ంత్రి గిరిజనశాఖ మంత్రి పీడిక రాజన్నదొర, ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే, పురపాలక సంఘం ప్రజాప్రతినిధుల సమక్షంలో వారి చేతులు మీదుగా ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సోదరుడు జోగారావు చెప్పినట్లు మన ప్రాంత ప్రజల ఆకాంక్ష నెరవేరుస్తూ శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడమే కాకుండా ప్రజలకు ఇంటి వద్దకే తాగునీరు అందివ్వడం జరుగుతుందని తెలిపారు. మన ప్రాత అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న రాష్ట్ర సిఎం ఉత్తరా ంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని అలానే ప్రతీ ప్రాంతం అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యంతో మూడు రాజదానులు ప్రతిపాదనతో ముందుకెళుతుంటే అదేదో అమరావతి సమితి మన ఉత్తరాంధ్రపై దండయాత్ర చేయడానికి వస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో చివరగా మాట్లాడిన జడ్పీ చైర్మన్ సిఎం ఏదైతే చెప్పడం జరిగిందో చెప్పిన ప్రతీ హామీని నెరవేర్చి ఈ ప్రాంత అభివృద్ధికి అత్యంత ప్రాదాన్యతను కల్పించడం జరిగిందని తెలిపారు కోట్ల రూపాయల నిదులతో సాగునీరు, ప్రజలకు తాగునీరు, వైద్య కళాశాల మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అయితే ఇదంతా ఆనాడు అధికారంలో ఉన్న ఇప్పటి ప్రతిపక్షం అభివృద్ధి చేయడం చేతకాక నేడు అభివృద్ధిని అడ్డుకోవడానికి శతవిధాల ప్రయత్నం చేస్తుందని, మళ్ళీ మన ఉత్తరాంధ్రపై దాడికి స్దిం అవుతుందని మన ప్రాంత అభివృద్ధికి అడ్డుపడుతుందని తీవ్ర స్థాయిలో ప్రతిపక్ష పార్టీల చర్యలను తూరార్పాబట్టారు. ఏదిమైనా మన ప్రాంత అభివృద్ధిని ఎవరూ ఆపలేరని మన ప్రాంత ప్రజలు అంతా విజయాన్ని గమనిస్తున్నారని మీరంతా సిఎంకి కృతజ్ఞతలు తెలుపుతూ మనసారా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మున్సిపల్ చైర్‌పర్సన్ బి.గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కె.రుక్మిణీ, ఐ.గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అద్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్,ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, జడ్పీటీసీ సభ్యులు, మూడు మండలాల పార్టీ అద్యక్షులు, కౌన్సిలర్లు, స్టేట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధిక సంఖ్యలో ఇన్‌స్పైర్ ప్రాజెక్టులు పంపించండి

కురుపాం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



ప్రతిష్టాత్మకమైన ఇన్‌స్పైర్ మనక్ అవార్డుల కోసం పార్వతీపురం మన్యం జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రాజెక్ట్ పంపించాల్సిందిగా జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు ఉపాద్యాయులను కోరారు. బుధవారం స్థానిక ఎ.పి మోడల్ స్కూల్‌లో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలాలకు ఇన్‌స్పైర్ అవార్డు ఒరియెంటేషన్ కార్యక్రమం జరిగింది ఇన్‌స్పైర్ మన్ జిల్లా కోఆర్డినేటర్ పి.రామకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు మాట్లాడుతూ ప్రతి యు.పి పాఠశాల నుంచి మూడు ప్రాజెక్టులు, ప్రతి ఉన్నత పాఠశాల నుంచి ఐదు ప్రాజెక్టులు ఆప్‌లోడ్ చేయాలని కోరారు. ఈ నెల 25వ తేదీలోగా సంబందిత ఉపాధ్యాయులు విద్యార్థులతో ప్రాజెక్టులు రూపొందించి అప్లోడ్ చేయాల్సిందిగా సూచించారు. అనంతరం జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణ ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఎ.ఎస్.వై శంకరరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఇజ్జాడ చొరవ డిప్యూటీ సిఎం హామీ



పాచిపెంట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

సుమారుగా దశాబ్దాలుగా కాలంగా పరిష్కారం కాని పెద్దగెడ్డ ముంపునకు గురైన కోటికిపెంట నిర్వాసితులు సమస్యను సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు కృషి ఫలితంగా ఎట్టకేలకు నిర్వాసితులు కుటుంబాలకు గృహ నిర్మాణాలు నిర్మిస్తామని రాష్ట్ర డిప్యూటీ సిఎం, గిరిజనశాఖ మాత్యులు రాజన్నదొర హామీ ఇచ్చారు. మండలంలోని పాచిపెంట సమీపంలో గల వేగావతి నదిపై పెద్దగెడ్డ రిజర్వాయర్ 2002లో మంజూరైన రిజర్వాయర్ అనుసరించి ఉన్న కోటికిపెంట గ్రామ నిర్వాసితుల సమస్య పరిష్కరించకపోవడంతో సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు బాద్యతలు చేపట్టిన నాటినుంచి చేసిన కృషి ఫలితమే ఈ రోజు డిప్యూటీ సిఎం సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. బుధవారం సర్పంచ్, నిర్వాసితులు డిప్యూటీ సిఎం రాజన్నదొర ఇంటికి వెళ్ళి కలిశారు. ఆ మేరకు నిర్వాసితులందరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని సర్పంచ్ తెలిపారు. దశాబ్దాల కాలంగా పరిష్కరించని నిర్వాసితుల సమస్యను సర్పంచ్ గెలిచినప్పటి నుంచి విసుగు చెందకుండా అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి రాజన్నదొరకు జ్ఞాపకం చేస్తూ ఎట్టకేలకు నిర్వాసితుల కుటుంబాలకు మోక్షం కలిగించిందని సర్పంచ్ తెలియజేశారు. డిప్యూటీ సిఎం రాజన్నదొరకు కోటికిపెంట గ్రామస్తులు రుణపడి ఉంటారని సర్పంచ్ అన్నారు.

# జెసిబి కింద పడి వ్యక్తి ఆత్మహత్య

బొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని కొండకిండాం గ్రామంలో గల క్వారీ వద్ద గల జెసిబిని ఆన్‌చేసి దాని కింద వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. సంఘటనకు సంబందించిన వివరాలు ఎస్ఐ రవి తెలిపారు. మండలంలోని గరుడబిల్లి గ్రామానికి చెందిన బూర్లె శ్రీను (30) గతకొద్ది సంవత్సరాలుగా కొండకిండాంలోని క్వారీలో జెసిబి ఆపరేటరుగా పని చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం క్వారీ వద్ద గల జెసిబిని ఆన్‌చేసి ముందుకు వస్తున్న జెసిబి కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతునికి మూడు సంవత్సరాల కిందట పెళ్లి అయ్యిందని, కుటుంబ కలహాలతో పాటు, కొన్ని ఆర్థిక పరమైన సమస్యలు ఉండటంతో సెల్‌ఫోన్‌లో ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు రికార్డు చేసి ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. మృతుడు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. శవాన్ని పంచనామా నిమిత్తం గజపతినగరం సిహెచ్‌సికి తరలించారు.

# కార్యదర్శికి క్లాస్ పీకుతున్న మేనేజర్

బొబ్బిలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



విధులకు సక్రమంగా హాజరు కాకపోతే ఉపేక్షించేది లేదని బొబ్బిలి మున్సిపల్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు వెల్లడించారు. మున్సిపల్ పరిధిలో 16 సచివాలయాలు ఉన్నాయి. సచివాలయ సిబ్బందిపై తరుచుగా ఫిర్యాదులు ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన వీరు ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆఫీసుకు సమయానికి హాజరు కాకపోవడంతో ప్రజల ఆగ్రహానికి గురవుతున్నారు. ప్రజలపై అధికారులు, ప్రజాప్రతినిధుల వద్ద కూడా మర్యాదగా నడుచుకోకపోవడంతో ప్రజలు ఫిర్యాదులు ఎక్కువవుతున్నాయి. దీనిపై తారకరామా కాలనీలో ఉన్న సచివాలయం, మల్లంపేట సచివాలయం సందర్శించి హాజరు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది సిబ్బంది సమయపాలన పాటించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసిన శ్రీముఖాలు అందజేశారు. అదేవిధంగా 13వ వార్డు కార్యదర్శి దురుసుగా వ్యవహరిస్తున్నారని చెప్పి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదులు ఇవ్వడంతో సంబంధిత కార్యదర్శి శోభారాణిరావుపై టౌన్ ప్లానింగ్ అధికారిని విచారణ అధికారిగా వేసి 24 గంటల్లో సంబంధిత వ్యక్తిపై విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయనపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక నుంచి అన్ని సచివాలయాలు పరిశీలించి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నిబంధనలు లేకుండా దుల్హన్ పథకాన్ని అమలు చేయాలి

విజయనగరం (ప్రభాతవార్త)



మైనార్టీలకు దుల్హన్ పథకం ఎటువంటి షరతులు లేకుండా అమలు చేయాలని టిడిపి మైనార్టీ విభాగం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన మీడియాతో పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్.కె.ఎం.భాషా, ప్రధాన కార్యదర్శి షేక్ అక్బర్, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్ భాషా, సిరాజుద్దీన్, సిద్దిక్, జాఫర్ మాట్లాడుతూ ఈ పథకానికి ప్రభుత్వం దుల్హన్ పథకాన్ని అమలు చేయడం చూసి ఆనందపడ్డామని అయితే జీవో చూసిన తరువాత ఆ ఆనందం కాస్త ఆవిరైపోయిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పెళ్లి కార్డుతో దుల్హన్ పథకాన్ని అమలు చేసారని అయితే వైసిపి ప్రభుత్వంలోని జీవోల్లో నిబంధనలు ముస్లిం మైనార్టీలకు ఇబ్బందికరంగా ఉన్నాయన్నారు. ఇది ముస్లిం మైనార్టీలను తక్కువచేసి చూడడమేనని ఆరోపించారు. దుల్హన్ పథకానికి అర్హతలుగా ప్రభుత్వం 10వ తరగతి పాస్ అవ్వడంతో పాటు 10వేల రూపాయలు ఆదాయం ఉండాలని వంటి నిబంధనలు అమలు చేయడం వల్ల ముస్లింలు ఎక్కువ మంది వినియోగించుకోలేకపోతున్నారు. ప్రస్తుతం పెళ్లిళ్ళ ఏమి లేవని, ఆరు నెలల తరువాత ఎన్నికల సంవత్సరం రావడంతో ఎన్నికల వాతావరణం ఉంటుందని, ఈ పరిస్థితుల్లో ఈ పథకం ఎంతవరకు ముస్లింలకు ఉపయోగపడుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాత పద్ధతిలో దుల్హన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# వచ్చే ఏడాది నుంచి వైద్య కళాశాల

## అందుబాటులోకి రానున్న ఆధునిక వైద్య సేవలు -జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు -కేంద్రాసుపత్రిలో ఓపీ రిజిస్ట్రేషన్ బ్లాక్‌కు భూమిపూజ

విజయనగరం (ప్రభాత వార్త)



వచ్చే ఏడాది నుంచి ప్రభుత్వ వైద్యకళాశాల తరగతులు ప్రారంభమవుతాయని జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. ప్రస్తుత జిల్లా కేంద్రాసుపత్రిలోనే బోధనాసుపత్రి ప్రారంభం కానుండడంతో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. జిల్లా కేంద్రాసుపత్రి ఆవరణలో రూ.3.60 కోట్లతో నిర్మించనున్న ఏపీ రిజిస్ట్రషన్ బ్లాక్ భవన సముదాయానికి ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రస్తుత జిల్లా కేంద్రాసుపత్రి, ఘోషాసుపత్రిని బోధనాసుపత్రిగా మార్చేందుకు రూ.8.50 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో ఈ పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి, వైద్య కళాశాల ప్రారంభమైన వెంటనే ఇక్కడే అత్యాధునిక వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. మన జిల్లా వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు, ప్రభుత్వం వైద్య రంగంలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పిస్తోందన్నారు. జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఒకవైపు ప్రభుత్వ వైద్యకళాశాలకు శాశ్వ భవనం నిర్మాణం వేగంగా జరుగుతోందని, అయినప్పటికీ జిల్లా అవసరాలను గుర్తించి వచ్చే ఏడాది నుంచే తాత్కాలిక భవనంలో వైద్య కళాశాలను ప్రారంభించనున్నారని చైర్మన్ చెప్పారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా వచ్చే ఏడాది నుంచే దానిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వైద్య కళాశాలను నిర్లక్ష్యం చేసిందని, తమ ప్రభుత్వ హయాంలో త్వరలో ఇది ప్రజలకు అందుబాటులోకి వస్తుందని చెప్పారు. దీనివల్ల పేదలకు మరింత మెరుగైన వైద్యం జిల్లాలోనే అందుబాటులోకి వస్తుందని ఎంపీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, జిల్లా కేంద్రాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సీతారామరాజు, ఎపిఎంఎస్ఐడిసి ఎస్ఇ ఎస్.శివకుమార్, ఇఇ సత్యప్రభాకర్, పలువురు వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఆహార ఆధారిత పరిశ్రమలకు జిల్లా అనుకూలం

## కేంద్ర బృందానికి నివేదించిన కలెక్టర్ ఎ.సూర్యకుమారి

విజయనగరం (ప్రభాతవార్త)



ఆహార సంబంధిత పరిశ్రమలు నెలకొల్పేందుకు జిల్లా చాలా అనుకూలమని అన్ని రకాల ఆహార ఉత్పత్తులు ఇక్కడ లభిస్తాయని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి పేర్కొన్నారు. సచి వాలయ వ్యవస్థ పనితీరును పరిశీలించేందుకు బుధవారం జిల్లాకు విచ్చేసిన కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు రాజు సరస్వత్, విజత్ ప్రకాష్ భట్‌లు జిల్లా కలెక్టర్ సూర్య కుమారిని తన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో పండుతున్న ఆహార, వాణిజ్య పంటలు గురించి వివరించారు. జిల్లాలో ఎక్కువగా మామిడి, మొక్కజొన్న అందు బాటులో ఉంటుందని ఈ రెండు రకాల ఉత్పత్తులకు లాభదాయకమైన మార్కెటింగ్ పరిస్థితులు కల్పిం చాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల విధానంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇటీవల కొన్ని ప్రతి పాదనలు కూడా రూపొందించామని కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఎగుమతులకు తగిన ప్రోత్సాహం అం దిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని ఆహార సంబంధిత పరిశ్రమల నెలకొల్పేందుకు ఉన్న అవకాశాలను, పరిస్థితులను కేంద్ర ప్రభుత్వానికి నివేదించాలని, తగిన సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి.. నేడు అసెంబ్లీ ముట్టడి



విజయనగరం (ప్రభాతవార్త)

ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తుమని తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.నేటి ముఖ్యమంత్రి ఆనాటి ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి పాయదాత్ర సమయంలో ఊరూరా తిరుగుతూ 2.34 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, తనని ముఖ్యమంత్రి చేస్తే వాటిని భర్తీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికీ 3 సంవత్సరాల 3 నెలలు గడిచిందని, 3 లక్షల పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. అందుచేత గత రెండేళ్లుగా తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాలు తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక రకాలుగా పోరాటం చేయడం జరిగిందన్నారు. అయినా ఇప్పటికీ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో నేడు (15న) అసెంబ్లీ ముట్టడి చేయనున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ హయాంలో గత ఐదేళ్లలో 10 లక్షల పైగా ఉద్యోగాలు కల్పించడంతో పాటు రూ.15 లక్షల కోట్ల పెట్టబడితో 34 లక్షల మంది యువతకు ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసిందన్నారు. అయితే ఈ ప్రభుత్వ తీరు మూలంగా కొత్తవి రాకపోగా ఒప్పందాలు చేసుకున్న పరిశ్రమలు కూడా వెనక్కి పోవడంతో అనేక మంది నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారన్నారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని పోరాడుతున్న అనేక మంది విద్యార్థులు యువతపై కేసులు కూడా పెట్టడం దారుణమన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జరిగే ఈ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో నిరుద్యోగులు, విద్యార్థులు పాల్గొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేమలి చైతన్యబాబు, గొలగాన సురేంద్ర, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పొగిరి పైడిరాజు, నియోజకవర్గాల తెలుగుయువత అధ్యక్షులు గంటా రవి, పిన్నింటి కిషోర్ కుమార్, పైడిరెడ్ల సత్యనారాయణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి చిప్పాడ స్వామి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు పాలూరి రాజినాయుడు, కర్రోతు పైడిరాజు, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు పీతల కోదండరాం, బొంతు బంగార్రాజు, వెంపడాపు శంకర్, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పతివాడ తారక రామానాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు బెవర భరత్, కొత్తకోట బాలకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షులు మైలపిల్లి వాసు, పార్లమెంట్ కార్యదర్శి పి.కె.ఎల్.రాజు, కోండ్రు సాయి పాల్గొన్నారు.

# బొప్పడాం పాఠశాలలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం

నెల్లిమర్ల, సెప్టెంబరు 14 ప్రభాతవార్త



మండలంలోని బొప్పడాం ఉన్నత పాఠశాలలో బుధవారం 70వ జాతీయ హిందీ భాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు సాంప్రదాయ వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలతో పాఠశాలలో పండుగ వాతావరణం కనిపించింది. పాఠశాల హిందీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో హిందీ నాటికలు, హిందీ కవితలకు నృత్య రూపకాలు, హిందీ బాష గొప్ప తనాన్ని తెలియజేసే కార్యక్రమాలను ప్రదర్శించారు. సుమారు 50 మంది విద్యార్థులు హిందీ బాష గొప్పతనాన్ని తెలియజేసే విధంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.నగేష్‌కుమార్ మాట్లాడుతూ హిందీ బాష యొక్క విశిష్టతను, హిందీ నేర్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హిందీ ఉపాధ్యాయులు కె.రాజశేఖర్, ఎంకెఎస్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ దివస్ వేడుకలు

గరివిడి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



మండలంలోని కొండలక్ష్మీపురం, తాటిగూడ ఉన్నత పాఠశాలల్లో జాతీయ హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హిందీ దివస్ సందర్భంగా హిందీ భాష ప్రాధాన్యతను తెలియజేసే వివిధ ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించి అబ్బుర పరిచారు. హిందీభాష అవశ్యకత, ప్రాధాన్యతను తెలిపే విభిన్న నృత్య రూపకాలు విద్యార్థులు ప్రదర్శించి ఆహుతులను మైమరపించాయి. కొండలక్ష్మీపురం హిందీ ఉపాధ్యాయులు పి.వి రామయ్య, తాటిగూడ పాఠశాల హిందీ పండిట్ ఎల్.వి జగన్నాథరావు నేతృత్వంలో ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ప్రాచీన కవుల వేషధారణలో ప్రదర్శించిన వేషధారణలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ హావ భావాలతో ప్రదర్శించే నృత్య రూపకాలు సభికుల్ని మంత్ర ముగ్దుల్ని చేశాయి. ప్రాచీన కవులు, తులసీదాస్, మీరాబాయి, సుభద్రకమారి చోహన్ తదితరుల కవుల వేషధారణలో విద్యార్థులు లీనమై ఆబ్బుర పరిచారు. హిందీ ప్రాధాన్యత, జాతీయ బాష ఔన్నత్యాన్ని ఉపాద్యాయులు వివరించారు. పలువురు విద్యార్థులు హిందీభాష్ గొప్పతనంపై ఉపన్యసించి ఉపాధ్యాయుల మన్ననలను అందుకున్నారు. కొండలక్ష్మీపురంలో హెచ్ఎం పి.వి.బాబూరావు, హిందీ ఉపాధ్యాయులు పి.వి రామయ్య ఉత్సవాల్లో పాల్గొనగా, తాటిగూడ ఉన్నత పాఠశాలో హెచ్ఎం పి.రామారావు, హిందీ టీచర్ ఎల్.వి.జగన్నాథరావు, ఉపాద్యాయులు ఎ.సత్యశ్రీనివాస్ తదితరులు పాల్గొని హిందీదివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందీ అవసరాన్ని వివరించారు.

# ఉత్తమ అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడుకు సన్మానం

దత్తిరాజేరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

దత్తిరాజేరు మండల పరిధిలోగల మరడాం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బలగ సోమరాజుకు ఎంపిపి జడ్పీటీసీ సభ్యులు ఆధ్వర్యంలో సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న సందర్భంగా మరడాం ఉన్నత పాఠశాలలో సన్మానించామని జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గేదెల సింహాద్రి అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, వైస్ ఎంపిపి బండి అప్పలనాయుడు, వైసిపి నాయకులు పోతల శంకరరావు, కె.కృష్ణ, ప్రజాప్రతినిదులు గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయనగరం వార్త

# ఆటోలో రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు



సాలూరు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

సాలూరు మండలం దత్తివలస గ్రామం సమీపంలో ఆటోలో నాటుసారాను రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేశామని రూరల్ ఎస్.ఐ ప్రయోగమూర్తి స్థానిక విలేకర్లకు తెలిపారు. ఆయన చెప్పిన వివరాలు ప్రకారం బుధవారం దత్తివలస గ్రామం దగ్గర వాహనాల తనిఖీలలో భాగంగా విధులు నిర్వహిస్తుండగా ఆటోలో నాటుసారా రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. అందులో ఉన్న 15 క్యాన్లతో ఉన్న 300 లీటర్ల సారాను స్వాదీనం చేసుకుని ఆటోను సీజ్ చేశామన్నారు. నాటుసారాను రవాణా చేస్తున్న దత్తివలస గ్రామానికి చెందిన ఉప్పల శ్రీనుని అరెస్టు చేశామని, అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని తెలియజేశారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ హెచ్చరించారు. ఇందులో రూరల్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల సంఘం అధ్యక్షునిగా నిరుజోగి

వేపాడ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త



వేపాడ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షు నిగా సింగరాయి గ్రామ సర్పంచ్ నిరుజోగి వెం కటరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలం లోని మెజారిటీ సర్పంచ్‌లు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో బుధవారం నూతన సంఘాన్ని ఎన్నుకున్నారు. సంఘ కార్యదర్శిగా ముకుందపు రం సర్పంచ్ నాగిరెడ్డి కనకరాజు, కోశాధికారిగా వావిలపాడు సర్పంచ్ బీల రాజేశ్వరిని, లీగల్ సెల్ సలహాదారుడిగా చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడును, పలువురు సర్పంచ్‌లను సంఘ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లంతా కలిసి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి చినశ్రీను, ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు పొందారు.

# ఘనంగా ఎమ్మెల్సీ రఘురాజు వేడుకలు



శృంగవరపుకోట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు జన్మదిన వేడుకలు బుధవారం మండలంలోని బొడ్డవర గ్రామంలో రఘురాజు నివాసంలో అత్యంత ఘనంగా జరిగాయి. విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావులు రఘురాజు జన్మదిన వేడుకలలో పాల్గొని భారీ ఎత్తున ఏర్పాటు చేసిన బారీ కేకును ఎమ్మెల్సీ రఘురాజులో కలిసి కట్ చేయించి అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ రాష్ట్రస్థాయి కార్పొరేషన చైర్మన్లు, డైరెక్టర్లు, జడ్పీటీసీలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎఎంసి చైర్మన్లు కలిసి రఘురాజుకు అబినందనలు తెలియజేశారు. అనంతరం రోటరీ వారి సహయంతో రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం మీద రఘురాజు జన్మదిన వేడుకలు పెద్ద పండగ వాతావరణం నెలకొంది.

# అభివృద్ధి పనులపై సమీక్ష చేయనున్న జెఎన్టీయు విసి

విజయనగరం కలెక్టరేట్, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త



జెఎన్టీయు–గురజాడ విశ్వ విద్యాలయంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సంబంధించి ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ ప్రొ.ప్రసాదరాజు సమీక్ష చేయనున్నట్లు యూనివర్శిటీ వర్గాలు తెలిపాయి. జెఎన్టీయును ఒక ఉన్నత స్థాయి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేసేందుకు విసి నడుంకట్టారని, ఆ మేరకు ఉన్నతాధికారులు, యూనివర్శిటీ వర్గాలతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపాయి. ఈ నెల 16వ తేదీన రిజిస్ట్రార్,డైరెక్టర్లు,కళాశాల ప్రిన్సిపాల్‌తో సమీక్ష నిర్వహించి గడచిన రెండు వారాలుగా జరిగిన పురోగతిని తెలుసుకుంటారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రాంగణంలో నిర్వహించనున్న వి.సి బంగ్లా,అదనపు అకడమిక్ బ్లాక్,ఎగ్జామినేషన్స్ భవనం తదితర పనులకు అనుమతులు మంజూరు చేయనున్నారని,యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ కూడా త్వరలోనే వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# ఎల్విన్‌పేట సిఐగా సత్యనారాయణ



కురుపాం, సెప్టెంబర్ 19 ప్రభాతవార్త

ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పి.సత్యనారాయణ పదవీ బాద్యతలు బుధవారం స్వీకరించారు. ఇక్కడ పని ఏసిన సి.ఐ తిరుపతిరావు విజయనగరం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్ళారు. ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సత్యనారాయణ పదవీ బాద్యతలు స్వీకరించారు.

# మోటారు బైకు ఆటో ఢీ : ఇద్దరికి గాయాలు

దత్తిరాజేరు, సెప్టెంబర్ 14 ప్రబాతవార్త

మండలంలో జాతీయ రహదారిపై బుధవారం సాయంత్రం మోటారు సైకిల్ ఆటో ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఒకరు పరిస్థితి విషమంగా ఉంది కొమరాడ మండలం మార్కొండ పొట్టి గ్రామానికి చెందిన ఎస్.శేఖర్ తన ఆటోలో విశాఖపట్నం నుంచి కొమరాడ వెళుతుండగా ఎదురుగా మోటారు సైకిల్‌పై వస్తున్న కొమరాడ మండలానికి చెందిన శ్రీనివాస్ బలంగా ఢీ కొన్నారు. వీరిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మోటారు సైకిల్ పై వస్తున్న శ్రీనివాసులు విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. ఎస్.ఐ రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చరేస్తున్నారు.

# జీవితాలతో చెలగాటం.. రెవిన్యూ నిర్వాకం.. వేలల్లో పెండింగ్

## అక్కరకు రాని సచివాలయాలు

విజయనగరం (ప్రభాత వార్త)

రెవెన్యూ పనితీరే వేరు. వారి రూటే సెపరేటు. అందరూ ప్రజలకోసం పనిచేస్తే వారు మాత్రం తమకోసం పనిచేసుకుంటారు. ఇది జగమెరిగిన సత్యం. బహిరంగ నినాదం. పనితీరులో, అవినీతిలో రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ, పోలీసుశాఖలు పోటీపడుతున్న విషయాన్ని ప్రతీ ఏడాది సర్వేలు స్పష్టం చేస్తున్న సంగతి తెలిసిందే. కంటికి కనిపించకుండా కంకుదెబ్బలు కొట్టడంలో పోలీసులది పైచేయి అయితే.. కనిపించకుండా తీవ్ర మానసిక వేదనకి గురి చేయడంలో రెవిన్యూవారిదే పైచేయి. అందుకే ప్రజలు ఈ రెండు శాఖలపై తీవ్ర సంతృప్తిని, నిరసనను, యావగింపుని ఎప్పటికప్పుడూ ప్రదర్శిస్తూ ఉంటారు. విజయనగరం తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది ఇదే విషయాన్ని మరోసారి రుజువుచేశారు.

### ఎవరైతే మాకేంటి..!

విజయనగరం తమశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది పనితీరు ఎవరైతే మాకేంటి అన్న చందంగానే ఉంటోంది. ఆ కార్యాలయం పరిసరాల్లోకి ఉదయం 9 గంటలకు వెళితే ఆవిషయం స్పష్టమవుతుంది. ఉదయం 9 గంటలకే ఎక్కడెక్కడి నుంచో అవ్వలు, తాతలు, అక్కలు తమ్ముళ్లు ఆశగా వచ్చి చేరతారు. వారందరిదీ ఒకటే సమస్య. వారికి అత్యవసరంగా ధృవీకరణపత్రం కావాలి. ఒకరికి ఆదాయం, మరొకరికి కుల ధృవీకరణ, ఇంకొకరికి ఇంకొకటి.. ఇలా ధృవీకరణపత్రాల కోసం ఉదయానేన్న వచ్చేస్తారు. కార్యాలయంలో సిబ్బంది కనిపించరు. వచ్చిన వారి పరిస్థితి అయోమయం గందరగోళం. ఎవరిని కలవాలో తెలియదు. ఎక్కడికి వెళ్లాలో బోధపడదు. మరోవైపు సమయం మించిపోతుంటుంది. అయినా సరే అలా నిరీక్షించాల్సిందే. మధ్యాహ్నానికి ఒకరో ఇద్దరో సిబ్బంది వస్తారు. సీట్‌లో కూర్చొంటారు. సెలఫోన్‌లో కబుర్లు చెప్పుకుంటుంటారు. అప్పటిదాకా ఎదురుచూసిన అవ్వ, తాత, అక్క వెళ్లి సార్ అని పిలిస్తే ఎర్రెక్కిపోతారు. ఫోన్ మాట్లాడుతున్నానుగా అని ఛీత్కారంగా చూస్తారు. ఆ తరువాత కోపంతో అలా ఫోన్‌లో మాట్లాడుతూ వెళ్లిపోతారు. ఇహ రారు. ఎదురుగా అంతమంది ఉన్నా ఎవరినీ పట్టించుకోరు. ఎందుకొచ్చారని అడగరు. అదొక ప్రభుత్వ కార్యాలయమని, తాను ప్రభుత్వ ప్రతినిధి నని, ప్రజాసేవ నిమిత్తమే జీతం తీసుకుంటున్నానన్న విషయాన్ని వారు గ్రహించరు. సాయంత్రం దాకా చూసీ చూసీ, సిబ్బంది ఛీత్కారాలు భరించి వెనుతిరగడమే మిగులుతుంది. మళ్లీ మర్నాడు అదే సీన్ రిపీట్ అవుతుంది.

### 60 వేల దరఖాస్తులు!

నిజమే. తహశీల్దార్ కార్యాలయంలో మోక్షం కోసం 60 వేల దరఖాస్తులు ఎదురుచూస్తున్నాయి. నగరం పరిధిలో 60 వార్డు సచివాలయాలు ఉన్నాయి. సచివాలయంలోనే ధృవీకరణపత్రాలకు దరఖాస్తు చేసుకోవాలి. ఒక్కొక్క సచివాలయం నుంచి రోజుకు 10 చొప్పున దరఖాస్తులు లెక్కవేసుకున్నా కనిష్టంగా రోజుకు 600 దరఖాస్తులు వస్తాయి. కళాశాలలు, పాఠశాలలకు సంబంధించిన దరఖాస్తులే ఎక్కువ. ఎందుకంటే విద్యార్థినీ, విద్యార్థులకు అమ్మఒడి, విద్యాదీవెన వంటి వాటికి కుల, ఆదాయ తదితర ధృవీకరణపత్రాలు కావాలి. వీటితో పాటే జనన, మరణ ధృవీకరణపత్రాలు సరే సరి. ఈ దరఖాస్తులన్నీ పరిశీలించి తమశీల్దార్ డిజిటల్ సంతకం అయితేనేగానీ సచివాలయంలో ధృవీకరణపత్రం ఇవ్వరు. ఇలా సుమారు 60వేల దరఖాస్తులు అపరిష్కృతంగా పడిఉన్నాయి. ఇందులో అత్యవసరమైనవి ఎన్నో ఉంటాయి. కానీ పట్టించుకునే నాథుడేడి. సచివాలయానికి వెళితే తహశీల్దార్ కార్యాలయానిక వెళ్లాలంటారు. ఇక్కడ పరిస్థితి ఇలా. కొందరు సిబ్బంది అయితే వంచిన తల ఎత్తకుండా సచివాలయానికి వెళ్లిపోవాలంటూ చేయి విదిలించి మరీ చెప్పేస్తారు.

### అక్కరకు రాని సచివాలయాలు!

వార్డు సచివాలయాలు ఎందుకు ఏర్పాటు చేసారో అందరికీ తెలిసిందే. ప్రజల ముంగిటకే పాలన అన్నారు. చిటికేస్తే ధృవీకరణపత్రాలు గుమ్మంముందు ఉంటాయన్నారు. అందుకే కార్యదర్శులు, వాలంటీర్లు అని చెప్పుకొచ్చారు. వాలంటీర్‌కి చెబితే చాలు వారే ఇంటికి తీసుకువస్తారని నమ్మబలికారు. తీరా చూస్తే సీన్ రివర్స్ అయ్యింది. కార్యదర్శులు కసురుకుంటున్నారు. వాలంటీర్లు పత్తా లేరు. దరఖాస్తు మాత్రం తీసుకుంటున్నారు. సంబంధిత కార్యాలయాలకు వెళ్లాలంటూ ఉచిత సలహాలిస్తున్నారు. కొండనాలుక్కి మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్న చందంగా సచివాలయ వ్యవస్థను తెస్తే మొదటికే మోసం వచ్చింది. గతంలో కన్నా ఇప్పుడే తమశీల్దార్ కార్యాలయంలో వేలకు వేలు దరఖాస్తులు అపరిష్కృతంగా పడి ఉన్నాయి. సమాధానం చెప్పేవారు లేరు.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో కోహ్లీ ర్యాంక్ పైపైకి!

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి విడుదల చేసిన టి20 ర్యాంకింగ్స్‌లో విరాట్‌కోహ్లీ పైపైకి ఎగబాకాడు. 10290 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత ఎట్టకేలకు ఆసియాకప్ 2022లో సెంచరీచేసిన కోహ్లీ ఆటోర్నీలో ఐదు మ్యాచ్‌లు ఆడి 276 పరుగులుచేసాడు. ఇందులో రెండు అర్ధశతకాలుకూడా ఉన్నాయి. దాంతో టి20 ర్యాంకింగ్స్‌లో ఏకంగా 14 స్థానాలు పైకి ఎగబాకిన విరాట్‌కోహ్లీ 15వ స్థానంలో నిలిచాడు. టి20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్‌ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ 810 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. భారత్‌నుంచి సూర్యకుమార్‌యాదవ్‌కి మాత్రమేటాప్10లో చోటు దక్కింది. ఆతడు 755 పాయింట్లతో నాలుగోస్థానంలో నిలిచాడు. భారత కెప్టెన్ రోహిత్‌శర్మ 606 పాయింట్లతో 14వ స్థానంలో ఉండగా విరాట్‌కోహ్లీ ఖాతా లో 599 పాయింట్లు వచ్చాయి. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత ఫాస్ట్‌బౌలర్ భువనేశ్వర్‌కుమార్ 682 పాయింట్లతో ఏడోస్థానంలో ఉన్నాడు. గతవారంవరకూ ఆరోస్థానంలో ఉన్న భువీ ఒకస్థానం దిగజారాడు. శ్రీలంక స్పిన్నర్ వనిందు హసరంగ 692 పాయింట్లతో ఏడునుంచి ఆరోస్థానానికి వచ్చాడు. ఇక ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో హార్థిక్ పాండ్య ఒక్కటే టాప్‌పదిలో భారత్‌తరపున చోటు దక్కించుకున్నాడు.

# బిసిసిఐ అధ్యక్షకార్యదర్శుల పదవీకాలం పెంపు

## బిసిసిఐ రాజ్యాంగ సవరణలకు సుప్రీం ఆమోదం




**న్యూఢిల్లీ:** బిసిసిఐ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ, సెక్రటరీ జైషాల పదవీకాలం పొడిగించేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఈమేరకు కూలింగ్ ఆఫ్ పీరియడ్‌ను తొలగిస్తూ బిసిసిఐచేసిన రాజ్యాంగసవరణలకు సర్వోన్నత న్యాయస్థానం ఆమోదముద్రవేసింది. రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్ల పాలక మండలిలో పనిచేసినప్పటికీ బిసిసిఐలో వరుసగా రెండుసార్లు పదవుల్లో కొనసాగవచ్చని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. బిసిసిఐ రాజ్యాంగం ప్రకారం ఏ ఆఫీస్ బేరర్ అయినా రెండు వరుసపర్యాయాల తర్వాత తప్పనిసరి విరామం తీసుకో వాలి. రాష్ట్రసంఘం అయినా బిసిసిఐలో అయినా లేదా రెండింటిలో కలిపి అయి నా వరుసగా రెండుసార్లు మూడేళ్లచొప్పున పదవుల్లో ఉన్నవాళ్లు అదేక్రమంలో మూడోసారి పదవుల్లో ఉండేందుకు వీలులేదు. మూడేళ్ల విరామం తీసుకుని మళ్లీపోటీచేయవచ్చు. రాష్ట్రంలో ఒక పర్యాయం ఆ వెంటనే బిసిసిఐలో ఓ పర్యాయం ఆఫీస్ బేరర్‌గా ఉంటే వరుసగా రెండుపర్యాయాలు పదవిలో ఉన్నట్లే లెక్క. ఈ నిబంధనలను అమలుచేస్తే అధ్యక్షుడు గంగూలీ కార్యదర్శి జైషా పదవుల్లో కొనసాగలేరు. ఈ క్రమంలోనే ఈ కూలింగ్ పీరియడ్‌ను తొలగిస్తూ 2019 డిసెంబరులోజరిగిన బిసిసిఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదనలుచేసారు.

దీంతో 70 ఏళ్ల వయోపరిమితినికూడా బిసిసిఐ వ్యతిరేకించింది. ఈ మేరకు కొత్తప్రతిపాదనలకు సుప్రీంకోర్టుఅనుమతికోరుతూ 2020 ఏప్రిల్‌లో బిసిసిఐ పిటిషన్‌దాఖలుచేసింది. కరోనాకారణంగా రెండేళ్లపాటు ఆలశ్యం అయిన ఈ పిటిషన్‌పై సుప్రీం విచారణ చేపట్టి బుధవారం తీర్పుచెప్పింది. ప్రస్తుతం బిసిసిఐ అధ్యక్షుడుగా ఉన్న సౌరభ్ గంగూలీ, 2019 అక్టోబరులో ఈ బాధ్యతలుచేపట్టారు.

ఇద్దరికీ వచ్చే అక్టోబరు నాటికి పదవీకాలం ముగియనుంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా రావడం గమనార్హం. ఈ పదవిచేపట్టేందుకుముందు గంగూలీ బెంగాల్‌క్రికెట్‌అసోసియేషన్‌లోపనిచేసారు. అటు సెక్రటరీజైషా కూడా గుజరాత్‌క్రికెట్ అసోసియేషన్‌లో పనిచేసారు. బిసిసిఐ రాజ్యాంగంలోప్రస్తుతం అమలులో ఉన్న లోథా కమిటీ సిఫారసులమేరకు రాష్ట్ర అసోసియేషన్, బిసిసిఐలో పదవుల్లో ఉన్నవారు వెంటనే పోటీచేయడానికి వీలులేదన్న నిబంధన ఉంది. సవరించేందుకు బిసిసిఐ సుప్రీంను ఆశ్రయించింది. విచారణచేపట్టిన న్యాయస్థానం బుధవారం కీలక తీర్పుచెప్పింది. ఆఫీస్‌బేరర్లు వరుసగా 12 ఏళ్లపాటు రాష్ట్ర అసోసియేషన్‌లో ఆరేళ్లు, బిసిసిఐలో ఆరేళ్లు పదవుల్లో కొనసాగవచ్చని ఉత్తర్వులు జారీచేసింది.



## పెళ్లిపీటలెక్కుతున్న క్రికెటర్ వేదా

**ముంబై:** భారత మహిళా క్రికెటర్ వేదా కృష్ణమూర్తి త్వరలో పెళ్లిపీటలు ఎక్కుతోంది. కర్ణాటక రంజీ ప్లేయర్ అర్జున్ హోయసలను ఆమె వివాహమాడుతోంది. సోషల్‌మీడియాలో ఆ జంట స్వయంగా పంచుకుంది. ఇద్దరు కలిసి ఉన్న ఫోటోలను కూడా షేర్‌చేసారు. కర్ణాటకలోని ప్రకృతి అందాలమధ్య వేదా అర్జున్ దిగిన ఫోటోలు అభిమానులను ఆకర్షిస్తున్నాయి. 18వ తేదీ బెంగళూరులో వీరి వివాహనిశ్చితార్థం జరుగుతుంది. ఈ వేడుకకు ముందు అర్జున్, వేద తీసుకున్న ఫోటోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. వేదకృష్ణమూర్తి ముందు మోకరిల్లి ఆమెకు అర్జున్‌ప్రపోజ్‌చేస్తున్న ఫోటోను ఫ్యాన్స్ ఎక్కువ లైక్‌చేస్తున్నారు. ఆఫోటోకు ఆమె ఎస్‌చెప్పింది అని అర్జున్ క్యాప్షన్‌పెట్టాడు. ఎడమచేతి బ్యాటర్ అయిన అర్జున్ రంజీలో కర్ణాటక తరపున ఆడాడు. రంజీలో చివరిసారిగా 2016లో మహారాష్ట్ర, కర్ణాటకమధ్య మొహాలిలోని పంజాబ్‌క్రికెట్ అసోసియేషన్, బింద్రా స్టేడియంలో జరిగినమ్యాచ్‌లో ఆడాడు. చివరిసారిగా శివమొగ్గ లయన్స్ తరపున కర్ణాటక ప్రీమియర్‌లీగ్‌లోకనిపించాడు. వేదా కృష్ణమూర్తి ప్రస్తుతం మహిళా జట్టులోలేదు. ఇప్పటివరకూ మొత్తం 48 వన్డేలు, 76 టి20లు ఆడింది. ఇంగ్లండ్‌మహిళల ప్రపంచకప్, 2020 మహిళల టి20 కప్‌లో ఫైనల్‌కు చేరిన భారత్ టీమ్‌లో ఆమెసభ్యురాలు.

## మాజీ కెప్టెన్ ధోనీపై క్రికెటర్ పాండే ఆరోపణలు

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీకెప్టెన్, సిఎస్కేకెప్టెన్ ఎంఎస్‌ధోనీవల్లనే తన కెరీర్ నాశనం అయిందని ధోనీ తనకు ఛాన్స్‌లు ఇచ్చి ఉంటే ఇపుడు తన కెరీర్ మరోలా ఉండేదని క్రికెటర్ ఈశ్వర్‌పాండే ఆరోపణలుచేసాడు. టీమిండియా ఆటగాడు ఈశ్వర్‌పాండే అంతర్జాతీయ క్రికెట్‌కు ఫాస్ట్‌బౌలర్‌గా గుడ్‌బై చెప్పాడు. ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే రిటైర్మెంట్ ప్రకటించాడు. 2013లతో భారత జట్టులోకి వచ్చిన ఈమధ్యప్రదేశ్‌క్రికెటర్ పాండే అన్ని పార్మాట్లనుంచి రిటైర్ అయ్యాడు. భారతజట్టులోకి ఎంపికయినా ఒక్క అంతర్జాతీయ మ్యాచ్‌కూడా ఆడలేకపోవడానికి ధోనీయే కారణమన్నాడు. ధోనీ నాకు అవకాశాలు ఇచ్చి ఉంటే తన కెరీర్ మరోలా ఉండేదని, అప్పుడు నా వయసు 24 ఏళ్లని, ఫిట్‌నెస్ గొప్పగా ఉందని, అప్పుడు ధోనీబాయ్‌నాకు టీమ్ ఇండియాలో ఛాన్స్ ఇస్తే నేను నాదేశంకోసం రాణించేవాడినని కానీ సరైన అవకాశాలు రాలేదన్నాడు. ఒక్క అంతర్జాతీయ మ్యాచ్‌కూడా ఆడని పాండే దేశవాళీ మ్యాచ్‌ల్లోమాత్రం పర్లేదనిపించాడు. ఐపిఎల్‌లో 25 మ్యాచుల్లో 18వికెట్లు తీసి, 75ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌ల్లో 263 వికెట్లు తీసాడు. 2013లో న్యూజిలాండ్‌పర్యటనలో ఈశ్వర్‌పాండే టెస్టుజట్టులోచోటు సాధించాడు. అప్పుడు ధోనీ కెప్టెన్‌గా ఉన్నాడని, కానీ తుదిజట్టులో తనకు ఛాన్స్‌ఇవ్వలేదన్నాడు. తర్వాత మళ్లీజట్టులోకి రానేలేదు. ఐపిఎల్‌లో2014లో సిఎస్కే, 2016లో రైజింగ్‌పూణె సూపర్‌జెయింట్స్ జట్లతరపున ఆడాడు. అక్కడకూడా రాణించలేకపోవడంతో అవకాశాలు రాలేదు.

## అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు రాబిన్ ఉతప్ప గుడ్‌బై

**ముంబై:** భారత వెటరన్‌క్రికెటర్ రాబిన్ ఉతప్ప బుధవారం తాను క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్‌ప్రకటిస్తున్నట్లుప్రకటించాడు. 2006లో భారత జట్టులోకి ప్రవేశించిన రాబిన్ 2015లో చివరిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. కానీ ఐపిఎల్‌లోమ ఆత్రం ఈ ఏడాదివరకూ రాబిన్ ఊతప్ప కొనసాగాడు. సుదీర్ఘ క్రికెట్‌కెరీర్‌లో రాబిన్ ఊతప్ప 46 వన్డేలు, 13 టి20 మ్యాచ్‌లు ఆడాడు. అలాగే ఐపిఎల్‌లో 205 మ్యాచ్‌లు ఆడాడు. ఓపెనర్‌గా కెరీర్‌ని ప్రారంభించిన రాబిన్ ఊతప్ప ఆ తర్వాత ఫస్ట్‌డౌన్ మిడిలార్డర్‌కి మారాడు. జట్టు అవసరాలమేరకు ఏస్థానంలో బ్యాటింగ్‌చేయగల ప్లేయర్‌గా గుర్తింపుపొందాడు. కానీ గాయాలు పేలవ ఫామ్ ఆతని కెరీర్‌ని దెబ్బతీసింది.



## మిడిలార్డర్ వైఫల్యంపై బిసిసిఐ సీరియస్

### కోచ్ రాహుల్‌ద్రవిడ్‌పైనా గుస్సా

**న్యూఢిల్లీ:** ఆసియాకప్‌లో దారుణంగా విఫలం అయిన టీమిండియా ఆటతీరును బిసిసిఐ సమగ్ర సమీక్షచేసింది. బోర్డు అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ, సెక్రటరీజైషాలు కప్ వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తంచేసినట్లు తేలింది. మిడిల్ ఓవర్లలో స్లోబ్యాటింగే భారత జట్టును దెబ్బతీసిందని తమ సమీక్షలో గుర్తించారని కోచ్ రాహుల్‌ద్రవిడ్‌ను కూడా మందలించినట్లు సమాచారం. టి20 ప్రపంచకప్‌సమీపిస్తున్న నేపథ్యంలో ఈసమస్యను తక్షణమే పరిష్కరించాలని బోర్డు పెద్దలు టీమ్ మేనేజ్‌మెంట్‌కు సూచించారు. ప్రపంచకప్‌ముందు ఈపరాజయం టీమిండియా లోపాలను ఎత్తిచూపించింది. ఓటమిని సీరియస్‌గా తీసుకున్న బిసిసిఐ పెద్దలు సెలక్టర్లు, టీమ్‌మేనేజ్‌మెంట్‌తోకలిసి సమీక్షచేసారు. ఆసియాకప్ వైఫల్యంపై సమీక్షించిన బోర్డు సమస్యలకంటే పరిష్కారాలకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది. ట20 ప్రపంచకప్‌లో మరింత మెరుగ్గారాణించడానికి కావాల్సిన విషయాలేచర్చించింది. మిడిల్ ఓవర్లలో స్లోబ్యాటింగ్‌పై దృష్టిపెట్టింది. ఏడునుంచి 15 ఓవర్లమధ్య స్పిన్నర్లను ఎదుర్కొనడంలో బ్యాటర్లు ఇబ్బందులుపడుతున్నట్లు గుర్తించింది. ఈసమస్య తక్షణమే పరిష్కారం కావాలని బిసిసిఐ ఆదేశించింది. ఆసియాకప్ 2022 టోర్నీలో భారత్ మిడిల్ ఓవర్లలో నెమ్మదిగా ఆడింది. పాకిస్థాన్‌తోజరిగిన తొలిమ్యాచ్‌లో ఏడునుంఇచ 15 మిడిల్‌ఓవర్లలో 59 పరుగులుచేసి మూడు వికెట్లునష్టపోయింది. హాంకాంగ్‌పై 62 పరుగులుచేసిన రోహిత్‌సేన సూపర్‌ఫోర్‌లో పాక్‌తో వికెట్‌నష్టానికి 62 పరుగులేచేసింది. శ్రీలంకతో 78 పరుగులుచేసింది. మిడిల్‌ఓవర్లలో ఇదే మంచి బ్యాటింగ్ అని చెప్పాలి. అయితే కోహ్లీక్రీజులో ఉండటంవల్లనే ఈపరుగులువచ్చాయి. అయితే మిడిలార్డర్‌లో పంత్, హార్థిక్ వైఫల్యాలు జట్టును ముంచేసాయి.

## వాణిజ్యం

## హార్ష ఇంజినీర్స్ ఐపిఒ

**ముంబై, సెప్టెంబరు 14:** తాజాగా మర్కెట్లోకి ఐపిఒగా వస్తున్న కంపెనీ హార్ష ఇంజినీర్స్ ఇంటర్నే షనల్. ఐపిఒ బుధవారం పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. సెప్టెంబరు 17 వరకు ఈ ఇష్యూలో ఇన్వెస్టర్లు షేర్ల కోసం అప్లై చేయవచ్చు. హార్ష ఇంజినీర్స్ ఇంటర్నేషనల్ ఐపిఒ ధర ఒక్క షేరుకు రూ.341-330గా నిర్ణయించబడింది. కంపెనీ ఐపిఒలో రూ.455 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను తాజాగా జారీచేయనుంది. ఐపిఒలో ఇప్పటికే ఉన్న వాటాదారుల ద్వారా రూ.300 కోట్ల వరకు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది. మార్కెట్ పరిశీలకుల అభిప్రాయం ప్రకారం హార్ష ఇంజినీర్స్ షేర్లు బుధవారం గ్రే మార్కెట్లో రూ.210 ప్రీమియంతో అందుబాటులోకి వచ్చింది. కంపెనీ షేర్లను సెప్టెంబరు 26, 2022 బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయవచ్చు. ఆఫర్ ఫర్ సేల్‌లో భాగంగా రాజేంద్ర షా




రూ.66.75 కోట్లు, హరీష్ రంగ్‌వాలా రూ.75 కోట్లు, పిలక్ షా 16.50 కోట్ల రూపాయల చారుశీల రంగ్‌వాలా రూ.75 కోట్లు, నిర్మలా షా 66.75 కోట్ల రూపాయల షేర్లను విక్రయించనున్నారు. కంపెనీ ఐపిఒ ద్వారా వచ్చే ఆదాయన్ని అప్పుల చెల్లింపులు, కొత్త యంత్రాల కొనుగోలు, మౌలిక సదుపాయాల మరమ్మతులు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, ఇప్పటికే ఉన్న ఉత్పత్తి సౌకర్యాల పునరుద్ధరణ వంటి అవసరాల కోసం వినియోగించనుంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 130 |
| డ్రెస్డ్ | (Dressed) | 152 |
| విత్ స్కిన్ | (with skin) | 220 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 251 |

# 11 నెలల కనిష్టానికి టోకు ధరల సూచి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది. ఆగస్టులో పదకొండు నెలల కనిష్టస్థాయి 12.41 శాతానికి దిగొచ్చింది. ఆహార పదార్థాలు, తయారీ ఉత్ప త్తుల ధర లు దిగిరావడంతో టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం తగ్గిందని ప్రభుత్వ గణాంకాలు పేర్కొన్నాయి. అయిన ప్పటికీ వరుసగా 17వ నెల కూడా రెండంకె లపైనే ఉండడం విశేషం. అంతకు ముందు జులైలో డబ్ల్యూపిఐ ద్రవ్యోల్బణం 13.93 శాతంగా, గతేడాది ఆగస్టులో 11.64 శాతంగా నమోదైంది. ఈ యేడాది మేలో టోకు ద్రవ్యోల్బణం రికార్డుస్థాయిలో 15.88 శాతానికి చేరుకున్న తర్వాత క్రమంగా తగ్గు ముఖం పడుతోం ది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ బుధవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, మినరల్ ఆయిల్స్, ఫుడ్ ఆర్టికల్స్, ముడి పెట్రోలియం, సహజవాయువు, బేసిక్ మెటల్స్, కెమికల్స్ అండ్ కెమికల్ ప్రోడక్ట్స్, విద్యుత్, ఆహారపదార్థాల ధరలు గత నెలలో పెరిగాయి. ఆహార పదార్థాలకు సంబంధించి టోకు ధరల ద్రవ్యోల్బణం 12.37 శాతానికి పెరిగింది. ఆగస్టులో కూరగాయల ధరలు 22.29 శాతం పెరిగాయని గణాంకాలు పేర్కొన్నాయి. తయారీ వస్తువుల విభాగం 7.51శాతంగా ఉంది. ఇక సమీక్షించిన నెలలో ఇంధన, విద్యు త్ ద్రవ్యోల్బణం జులై 43.75 శాతం నుంచి 43.75శాతం నుంచి 33.67శాతానికి తగ్గింది. కాగా ఇటీవల విడుదలైన ప్రభుత్వ గణాం కాల్లో ఆగస్టు నెల రిటైల్ ద్రవ్యోల్బణం వరుసగా ఎనిమిదో నెలా ఆర్‌బిఐ లక్ష్యం కంటే ఎక్కువగా 7శాతానికి పెరిగిన సంగతి విదితమే.

## ఐఫోన్ యూజర్లకు అలర్ట్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** ఐఫోన్ వాడే వాళ్ల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అప్పు చేసైనా ఐఫోన్ కొనాలనుకునే వారు కూడా పెరుగుతున్నారు. అయితే తాజాగా ఐఫోన్ యూజర్లకు భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించింది. కొన్ని ఆపిల్ ప్రొడక్ట్స్‌లో బలహీనతల కారణంగా సైబర్ దాడులకు దారి తీస్తాయని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్-ఇన్) ఆపిల్ యూజర్లకు ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రతి ఆపిల్ వినియోగదారుడు తమ తమ ప్రొడక్ట్స్‌ను వెంటనే అప్‌డేట్ చేయాలని కోరింది. ఆపిల్ ప్రొడక్ట్స్‌లో అనేక బలహీనతలు కనిపించాయి. వాటి కారణంగా సైబర్ దాడులు పెరిగే అవకాశాలు ఉన్నాయి. వాటి కారణంగా దాడి చేసిన వ్యక్తి మీ డాటాను దొంగలించడమే కాకుండా మీ వస్తువుపై పూర్తి అధికారం సాధించగలుగుతాడు. ఆర్బిటరీ కోడ్‌ను క్రియేట్ చేయగలుగుతాడు. వాటితో పాటుగా టార్గెట్ చేసిన వస్తువు సెక్యూరిటీ నిబంధనలను బైపాస్ చేయగలుగు తాడు' అని ఏజెన్సీ తన అడ్వైసరీలో పేర్కొంది. అంతే కాకుండా ఐఫోన్ 8 మోడల్‌తో వచ్చిన ఐఒఎస్ 16 కన్నా ముందు ఐఒఎస్ వెర్షన్ ఫోన్‌లలో ఈ బలహీనతలు ఉన్నాయని, ఈ పరికరాల జాబితలో ఐఒఎస్, ఐపాడ్‌ఓఎస్ వెర్షన్ 15.7 కన్నా తక్కువ డివైస్‌లు ఉన్నాయని ఏజెన్సీ తెలిపింది.

## దిగివస్తున్న వంటనూనె ధరలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** దేశంలో పండగల సీజన్ మొదలైంది. దీపావళికి వంటనూనెల విషయంలో సామాన్యులకు ఊరట కలిగే అవకాశం ఉంది. దేశంలో ఎడిబుల్ ఆయిల్ ధరలు భారీగా తగ్గనున్నాయి. భారత్‌లో ఆగస్టు నెల నాటికి పామాయిల్ దిగుమతి 87 శాతం పెరిగింది. సెప్టెంబర్ నెలలో 10 లక్షల టన్నుల వంటనూనెల దిగుమతి అయ్యే అవకాశం ఉంది. అందువల్ల దేశంలో పెద్ద సంఖ్యలో ఎడిబుల్ ఆయిల్ అందుబాటులో ఉంటుంది. ఇది నూనెల ధరపై ప్రభావం చూపుతుంది. ఆగస్టులో జరిపిన నూనె దిగుమతులు గత 11 నెలలోనే అత్యధికం. పండగల డిమాండ్‌కు అనుగు ణంగా వ్యాపారులు ముందుగానే తగిన ఏర్పాటు చేసు కుంటున్నారు. ఇండస్ట్రియల్ వినియోగదారుల నుంచి మాత్రమే కాకుండా రిటైల్ వినియోగం కూడా భారీగానే పెరుగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.